నమస్తే తెలంగాణ

కరీంనగర్

వాతావరణం
గరిష్ఠం 33.2°
కనిష్ఠం 13.6°

మంగళవారం 2, జనవరి 2018 | ntnews.com | ntkarimnagar.com | పేజీలు : 20



కరీంనగర్: క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్

నూతన వేడుక అదిరే..

- అంబరాన్నంటిన న్యూ ఇయర్ సంబురాలు
- సరదాగా గడిపిన జిల్లావాసులు
- డ్యాంతోపాటు పార్కులకు తాకిడి
- ప్రముఖులకు శుభాకాంక్షల వెల్లువ
- కేక్ కట్ చేసిన కలెక్టర్, ప్రజాప్రతినిధులు

3,20

- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా
- అధికారికంగా విజయవంతం
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న ఉమ్మడి జిల్లా రైతులు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు



మానకొండూర్ రూరల్: సీఎం, మంత్రులు, ఎంపీ, ఎమ్మెల్యే చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తున్న రైతు సమన్వయ సమితి నాయకులు

‘24గంటలు’ సక్సెస్



వ్యవసాయానికి ‘నిరంతర విద్యుత్ సరఫరా’ ఉమ్మడి జిల్లాలో సక్సెస్ అయింది. రాష్ట్ర సర్కారు ఆదేశాల మేరకు గత శుక్రవారం తెల్లవారుజామున 4గంటల నుంచే విద్యుత్ సంస్థ ట్రయల్ రన్ చేయగా, సోమవారం నుంచి అధికారికంగా కరెంట్ ఇస్తున్నది. ఎక్కడా ఎలాంటి సమస్యలూ తలెత్తకుండా 24గంటలూ విద్యుత్ అందిస్తుండడంతో రైతులు హర్షం వ్యక్తం చేశారు. ఉమ్మడి జిల్లావ్యాప్తంగా ముఖ్యమంత్రి కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు చేస్తున్నారు. కేసీఆర్ సార్ తమ బతుకుల్లో వెలుగులు నింపిన దేవుడని కొనియాడుతున్నారు. – కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ

11

ఎరువుకు ‘ఆధార్’ షురూ



ఎరువు కొనేందుకు పీఓఎస్ మిషన్‌పై వేలి ముద్ర వేస్తున్న రైతు

- మొదటిరోజు జిల్లాలో 1,742 బస్తాల విక్రయాలు
- సెలవు రోజైనా పర్యవేక్షించిన అధికారులు
- అక్కడక్కడా సాంకేతిక సమస్యలు
- అయినా సమర్థవంతంగా నిర్వహణ
- రెండు నెలల శ్రమకు ఫలితం

→ 17

తాగి నడిపారు.. చిక్కారు

- డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో 280 మంది పట్టివేత
- 311 బైక్‌లు, 7 కార్లు స్వాధీనం

19



హుజూరాబాద్: పట్టణంలో కొనసాగుతున్న కరెంట్ పనులు (ఫైల్)

ఆగమాగం.. అడ్డదిడ్డం


- ఇష్టారాజ్యంగా ‘కరెంట్’ పనులు
- వృథా అవుతున్న ‘కేంద్రం’ నిధులు
- అధికారుల పర్యవేక్షణ కరువు

→ 2

కిక్కే.. కిక్కు!

- ఒక్కరోజే తాగింది ₹15కోట్లు
- నెల మొత్తంగా ₹110కోట్ల మద్యం వ్యాపారం
- మిగతా నెలలతో పోలిస్తే ₹20కోట్లు అ‘ధనం’

డిసెంబర్ 31న జోరు తగ్గని మందుబాబులు



వేడుకేదైనా ఇంత చుక్క, ఇంత ముక్క పడితేనే జోష్! అదే న్యూ ఇయర్ వేడుక అయితే! చెప్పేదేముంది! మందుబాబులకు పండుగే పండుగ! ఎప్పట్లాగే ఈ సారి 31న రాత్రి పీకల దాకా పోసేశారు! పాత సంవత్సరానికి వీడ్కోలు పలుకుతూ, 2018ను స్వాగతిస్తూ ఈ ఒక్క రోజే ₹15కోట్లకుపైనే తాగేశారు! - కరీంనగర్ క్రైం

→ 5



బండ అంకూస్ వాడలో ఉన్న విద్యుత్ స్తంభాలు



విద్యానగర్‌లోని జాగృతి కాలేజీ వద్ద వేసిన స్తంభాలు

ఆగమాగం.. అడ్డదిడ్డం..

- ఇష్టారాజ్యంగా 'కరెంటు' పనులు
- వృథా అవుతున్న కేంద్ర నిధులు
- అధికారుల పర్యవేక్షణ కరువు

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ : పట్టణంలో చేపడుతున్న 'కరెంటు' పనులు అస్తవ్యస్థంగా సాగుతున్నాయి. పట్టణంలో విద్యుత్ వ్యవస్థ ఇప్పటికైనా గాడిలో పడబోతుందనుకుంటున్న పట్టణ వాసుల ఆశలు.. అడియాశలే అవుతున్నాయి. విద్యుత్ అభివృద్ధి పనులు ఇష్టారీతిన సాగుతున్నా.. సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనే విమర్శలు వెల్లువెత్తున్నాయి. ఎలాంటి ప్రణాళికలు లేకుండా హుజూరాబాద్‌లో గతంలో వేసిన విద్యుత్ స్తంభాలు, తీగలు స్థానికులకు ఇబ్బందుల కలిగిస్తున్నాయి. రోడ్ల వెడల్పు, నూతన భవనాల నిర్మాణం వల్ల సమస్యలు మరింత ఎక్కువవుతున్నాయి. ఈ సమస్యలన్నంటికీ చెక్ పెట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. నగర పంచాయతీలో మున్ముందు ఎలాంటి విద్యుత్ సమస్యలు తలెత్తకుండా తగు చర్యలు చేపట్టింది. ప్రణాళికబద్ధంగా విద్యుత్ స్తంభాలు, ట్రాన్స్‌ఫార్మర్లను ఏర్పాటు చేసేలా హుజూరాబాద్ నగర పంచాయతీకి రూ.2కోట్లు మంజూరు చేసింది. ఈమేరకు పనులు ప్రారంభం కాగా, ఇప్పటికే డిపో క్రాస్, బుడిగజంగాల కాలనీ, విద్యానగర్ తదితర ప్రాంతాల్లో దాదాపు పూర్తయ్యాయి. అయితే అనేక చోట్ల కరెంటు పనులను అస్తవ్యస్తంగా చేపడుతున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి.

పాతకథే పునరావృతం..

హుజూరాబాద్‌లో విద్యుత్ వ్యవస్థ గాడిలో పడబోతున్నదని ఆశ పడుతున్న తమకు పాతకథే పునరావృతం కాబోతున్నదని పట్టణవాసులు చెబుతున్నారు. చిన్నచిన్న వీధుల వద్ద రెండు వైపులా ఉన్న స్తంభాలను ఒకేవైపు విద్యుత్ మార్చే పనులు చేపట్టడం లేదని చెబుతున్నారు. అవసరం లేకున్నా ఒక్కో చోట ఐదారు కంటే ఎక్కువగా స్తంభాలు వేస్తున్నారనీ, ఫలితంగా రోడ్ల వెంట ఎక్కడ చూసినా విద్యుత్ స్తంభాలే కనిపిస్తున్నాయని విమర్శిస్తున్నారు. కొత్త స్తంభాల ఏర్పాటు తర్వాత పాత వాటిని తొలగించడం లేదనీ, అవసరం లేనిచోట కూడా స్తంభాలు వేస్తున్నారని చెబుతున్నారు. అయినప్పటికీ సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదనీ, ఫలితంగా రూ.2 కోట్ల నిధులు వృథా అవుతున్నాయని ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ట్రాన్స్‌కో అధికారులు స్పందించి, పనులు సక్రమంగా చేపట్టేలా చూడాలని కోరుతున్నారు.

మద్యం మత్తులో మైనర్ల వీరంగం

- బీహార్ కార్మికుడిపై దాడి
- ఫిర్యాదుతో పోలీసుల అదుపులోకి నలుగురు..

హుజూరాబాద్ రూరల్ : నూతన సంవత్సర వే డుకల సందర్భంగా నలుగురు మైనర్లు మద్యం మత్తులో వీరంగం సృష్టించారు. కైసర్ అహ్మద్ అ నే బీహార్ కార్మికుడిపై దాడి చేసి, తీవ్రంగా గాయపర్చారు. అడ్డుకున్న తోటి కార్మికుడితోపాటు బ్లూ కోట్స్ సిబ్బందిపైనా దాడి చేసినట్లు బాధితులు తెలిపారు. బాధితుల కథనం ప్రకారం.. పట్టణంలోని తెనుగువాడకు చెందిన నలుగురు బాలురు అతిగా మద్యం తాగారు. సోమవారం తెల్లవారుజామున బతుకమ్మ సొడ్ల వద్దకు చేరుకొని, అక్కడే చెక్ డ్యాం పనుల్లో జేసీపీ డ్రైవర్‌గా పని చేస్తున్న కైసర్ అహ్మద్ అనే బీహార్ కార్మికుడిని అగ్గిపెట్టె ఇవ్వమని అడిగారు. తన వద్ద లేదని కైసర్ చెప్పడంతో మద్యం మత్తులో ఉన్న బాలురు విచక్షణ కోల్పోయి కైసర్‌పై దాడికి దిగారు. దీంతో కైసర్ కుడి చేయి విరగడంతో, గట్టిగా కేకలు వేశాడు. కైస ర్ అరుపులు విన్న మరో కార్మికుడు అహ్మద్ అక్కడికి చేరుకొని, యువకులను అడ్డుకోబోగా అతడిపైనా దాడికి దిగారు. దీంతో కైసర్ 100కు కాల్ చేయగా బ్లూ కోట్స్ సిబ్బంది అక్కడికి చేరుకుని, మైనర్లను అడ్డుకునే ప్రయత్నం చేయగా, వారిపైనా దాడి చేశారు. కైసర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, నలుగురు మైనర్ బాలురను అదుపులోకి తీసుకున్నారు. మైనర్లకు మద్యం అమ్మిన వైన్స్‌షాపు గురించి పోలీసులు ఆరా తీస్తున్నారు.



గాయపడ్డ కైసర్‌అహ్మద్

నృసింహుడు దయచూపాలి

ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్

ధర్మపురి టౌన్ : నూతన సంవత్సరంలో తెలంగాణ అభివృద్ధికి ధర్మపురి నృసింహుడు దయ చూపాలని ప్రభుత్వ చీఫ్‌విప్ కొప్పుల ఈశ్వర్ కోరారు. ఆంగ్లనూతన సంవత్సరం ప్రారంభం సందర్భంగా సోమవారం ధర్మపురి లక్ష్మీనృసింహ స్వామి వారిని ఆయన దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. పూజల అనంతరం ఆశీర్వచన మండపంలో దేవస్థాన వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనాలు ఇవ్వగా, ధర్మకర్తలు ఆయనకు స్వామి వారి శేష వస్త్రం కప్పి ప్రసాదాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ సంవత్సరం రాష్ట్ర ప్రజలు ఎలాటి ఇబ్బందులు చెందకుండా స్వామి వారు వారికి సిరి, సంపదలు ఇవ్వాలని ప్రజలంత ఆనందంగా ఉండాలని స్వామి వారిని కోరినట్లు తెలిపారు. ఆయన ప్రజలకు, అధికారులకు, నాయకులకు ఈ సందర్భంగా ఆంగ్ల నూతన సంవత్సర శభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మకర్తలు ఇనుగంటి వెంకటేశ్వర్ రావు, అక్కనపెల్లి శ్రీనివాస్, మురికి బాగ్యలక్ష్మీ, జెట్టి రాజన్న, మామిడి లింగన్న, నాయకులు బల్యాపెల్లి లింగన్న, సౌళ్ల భీమయ్య, ఒడ్నాల మల్లేశం, ఎం శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



చీఫ్‌విప్‌ను సన్మానిస్తున్న ధర్మకర్తలు

కలెక్టర్ ప్రత్యేక పూజలు..

ధర్మపురి టౌన్ : ఆంగ్ల నూతన సంవత్సరం పురష్కరించుకొని ధర్మపురి లక్ష్మీనృసింహ స్వామిని సోమవారం కలెక్టర్ శరత్ దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ సిబ్బంది ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం పండితుడు బొజ్జ రమేశ్ శర్మ ఆశీర్వచనాలు అందించగా, ధర్మకర్త ఇనుగంటి వెంకటేశ్వర్ రావు ఆయనకు స్వామి వారి శేషవస్త్రాన్ని కప్పి ప్రసాదాన్ని అందజేశారు.

'నీ ప్రేమకై నేను' లఘుచిత్రం సీడీ ఆవిష్కరణ



సీడీని ఆవిష్కరిస్తున్న ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి

జగిత్యాల కలెక్టరేట్ : సింగం ప్రజంట్స్ వారి ఆధ్వర్యంలో రూపొందించిన నీ ప్రేమకై నేను అనే లఘు చిత్రం సీడీని సోమవారం జిల్లా కేంద్రంలోని అరుణ ఆసుపత్రిలో ప్రముఖ పిల్లల వైద్య నిపుణుడు, సామాజిక సేవకుడు డాక్టర్ ఎల్లాల శ్రీనివాస్ రెడ్డి సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైద్యుడు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యువత సందేశాత్మకమైన లఘు చిత్రాలను చిత్రీకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కథ, రచయిత సింగం రమేశ్, సంగీత దర్శకుడు ఎస్‌వి మల్లిక్ తేజ, నజీర్, సృజన్, సుమన్, హరీష్, పటేల్, నటీనటులు ప్రశాంత్, రవళి పాల్గొన్నారు.



జెండాను ఎగరేస్తున్న ఎమ్మెల్యే విద్యాసాగర్‌రావు



తెలుగు లిమ్కా బుక్ రికార్డు ప్రదానం చేస్తున్న ప్రతినిధులు

వెల్లివిరిసిన దేశభక్తి

కోరుట్లటౌన్/కోరుట్ల: కోరుట్లలో సోమవారం నిర్వహించిన నిత్యజనగణమన కార్యక్రమాన్ని అట్టహాసంగా ప్రారంభమైంది. స్థానిక కిరాణ వర్తక సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జనగణమన 101 జాతీయ జెండాల ఆవిష్కరణ మహోత్సవానికి ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్‌రావు ముఖ్యతిథిగా హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పాత బస్టాండు వద్ద జాతీయ రహదారిని ఆనుకొని ఏర్పాటు చేసిన భారత త్రివర్ణ పతాకాన్ని ఆయన ఆవిష్కరించారు. అలాగే జాతీయ రహదారికి ఇరువైపులా ఏర్పాటు చేసిన జాతీయ జెండాలను ప్రజాప్రతినిధులు, పుర ప్రముఖులు ఎగరవేశారు. దేశం కోసం అమరులైన త్యాగదనుల ఆత్మశాంతి కోసం రెండు నిమిషాలు మౌనం పాటించారు. దేశంలో మొదటిసారిగా 101 జెండాల ఆవిష్కరణను జాతీయ రికార్డుగా పరిగణిస్తూ తెలుగు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డులో చోటు కల్పించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడారు. ప్రజల్లో దేశభక్తిని ఇనుమడింపజేసేలా మంచి కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం అభినందనీయమన్నారు. దేశ భవిత యువత చేతుల్లో వుందని జాతి గౌరవాన్ని ప్రపంచం గర్వించేలా తమ లక్ష్యాలను ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని పిలుపునిచ్చారు. అంతకుముందు తెలుగు లిమ్కా బుక్ ఆఫ్ రికార్డు పురస్కారాన్ని వ్యవస్థాపకుడు చింతబట్ల వెంకటచారి వర్తక సంఘం ప్రతినిధులకు అందజేశారు. జాతీయ పతాకాల ఆవిష్కరణలో భాగంగా ఏర్పాటు చేసిన సంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఆకట్టుకున్నాయి. కాగా, నిత్య జనగణమన పట్టణంలో నిత్యం ఉదయం 9 గంటలకు లౌడ్ స్పీకర్ల ద్వారా గీతాన్ని ప్రసారం చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఇక్కడ మున్సిపల్ అధ్యక్షుడు శీలం వేణుగోపాల్, టీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు అన్నం అనిల్, రాష్ట్ర సమరాసతావేదిక కన్వీనర్ అప్పాల ప్రసాద్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు భాస్కర్, మున్సిపల్ ఉపాధ్యక్షుడు రఫీయోద్దీన్, మెట్‌పల్లి డీఎస్పీ మల్లారెడ్డి, మండల విద్యాధికారి నరేశం, కిరాణ వర్తక సంఘం అధ్యక్షుడు చిద్రాల అశోక్, కార్యదర్శి నీలి సంతోశ్, కోశాధికారి శ్రీపతి సోమశేఖర్, పుల్లూరి గోపాల్, మంచాల జగన్, మంత్రి శ్రీమన్నారాయణ, గూడూరి అశోక్, వంగ ప్రభాకర్, గిరి, మక్సూద్ అలీ, కోటగిరి ప్రసాద్, గ్యాదె జగన్, మానుక రాజేంద్రప్రసాద్, జిల్లా శ్రీనివాస్, ఎలిమిల్ల రాంరాయణ, రాజలింగం, ప్రతాప్, శ్రీనివాస్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.



హాజరైన ప్రజలు

కరీంనగర్

ntnews.com ntkarimnagar.com

ఘనంగా న్యూ ఇయర్ వేడుకలు

మంత్రి ఈటలకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు, టీఆర్ఎస్ నాయకులు



- మంత్రి ఈటల, ఎమ్మెల్సీ నారదాసుకు టీఆర్ఎస్ నాయకుల శుభాకాంక్షలు
- క్యాంపు కార్యాలయంలో కేక్ కట్‌చేసిన కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్
- పాల్గొన్న జేసీ శ్రీనివాస్, సీపీ కమలాసన్‌రెడ్డి



క్యాంపు కార్యాలయంలో కలెక్టర్‌కు పుష్పగుచ్ఛమిస్తున్న జేసీ శ్రీనివాస్

కలెక్టరేట్/కరీంనగర్ కల్చరల్: జిల్లాలో కొత్త సంవత్సరం వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. క్యాంపు కార్యాలయంలో కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ కేక్ కట్ చేశారు. కమిషనర్ శశాంక, క్యాంపు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ వివిధ శాఖలకు చెందిన క్యాలెండర్లను ఆవిష్కరించారు. కలెక్టర్‌కు సీపీ కమలాసన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకంక్షలు తెలిపారు. ఆర్డీవో బీ రాజాగౌడ్, కలెక్టరేట్ ఏఓ డీ రవీందర్, తహసీల్దార్ల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు శ్రీనివాస్, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వీ నరేందర్‌రెడ్డి, తదితరులు పుష్పగుచ్ఛాలు అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ జిల్లా సహకారశాఖకు చెందిన క్యాలెండర్‌ను ఆవిష్కరించగా, జిల్లా సహకార అధికారి జీ ఇంద్రసేనారెడ్డితోపాటు సహకారశాఖ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు బీ రాజు, కే జమునారాణి, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు జలాలొద్దిన్ అక్బర్, ఎం.కనకదుర్గ, అహ్మద్అలీ, రాంచంద్రం, తదితరులు పాల్గొన్నారు. వ్యవసాయశాఖ అధికారుల అసోసియేషన్ క్యాలెండర్‌ను కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో కరీంనగర్ యూనిట్ అధ్యక్షుడు పేరం కొమురయ్య, అసోసియేట్ అధ్యక్షుడు జక్కుల కాంతారావు, అధ్యక్ష, కార్యదర్శులు చింత శ్రీనివాస్, మామడి కృష్ణ, రణధీర్‌రెడ్డి, రాజు, వంశీ తదితరులు పాల్గొన్నారు.

'హమ్ స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో స్థానిక బాలసదనంలో అనాథ పిల్లల మధ్య కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. చిన్నారులతో కేక్ కట్ చేయించి, స్వీట్లు పంచిపెట్టారు. సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సాగర్, సభ్యులు కుంటల శ్రీనివాస్, ఏ అనిల్, మాధవి, శ్రీముఖి పటేల్, శిశుసంక్షేమ శాఖ డీసీపీఓ పర్వీన్, శ్రీనివాస్ పాల్గొన్నారు. స్థానిక తిరుమల థియేటర్‌లో సోమవారం ఆల్ ఫ్యాన్స్ జిల్లా అధ్యక్షుడు, ఏసియన్ సంస్థ సిబ్బంది ఆధ్వర్యంలో కొత్త సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి, ప్రేక్షకులకు పంచిపెట్టారు. కిమ్ ఫహాద్, అంజియాదవ్, కొత్తపల్లి రాజు, రాజిరెడ్డి, తేజ, శ్రీనివాస్, తగ్బీర్, సిద్దు, కల్యాణ్, సంజీవ్, వెంకటేశ్, సాగర్ పాల్గొన్నారు. రవితేజ ఫ్యాన్ కుమ్మరి ఆనంద్ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించి కొత్త సంవత్సర శుభాకంక్షలు తెలిపారు. జిల్లా రవితేజ ఫ్యాన్స్ ప్రశాంత్, వినయ్, రామ్‌హర్ష ప్రణీతన్, రామ్‌హర్ష ప్రణయ్, కుమ్మరి ధర్మేందర్, మాట్ల సాయి, చిరంజీవి, తదితరులు పాల్గొన్నారు. కొత్త సంవత్సరాన్ని పురస్కరించుకొని, కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్, సీపీ కమలాసన్ రెడ్డిని తెలంగాణ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు జక్కోజు వెంటటేశ్వర్లు, ఫయాజ్అలీ కలిసి, పుష్పగుచ్ఛాలు అందజేశారు. అలాగే, వీణవంక తహసీల్దార్ తూం రవీందర్ కూడా కలెక్టర్‌ను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. జాగృతి దివ్యాంగుల విభాగం రాష్ట్ర కన్వీనర్ అంజనారెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌ను దివ్యాంగులు కలిసి శుభాకంక్షలు తెలిపారు. అలాగే, బద్దం ఎల్లారెడ్డి భవన్ (సీపీఐ కార్యాలయం)లో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. జిల్లా కార్యదర్శి రామ్‌గోపాల్‌రెడ్డి, కూన శోభరాణి, కాల్వన ర్సయ్యయాదవ్, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు

మంత్రి ఈటలకు శుభాకాంక్షలు

నగరంలోని బైపాస్ చౌరస్తాలో ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావును గిద్దె పెరుమాండ్ల దేవాలయ చైర్మన్ కలర్ సత్తన్న కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రసాదం అందించారు. టీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి ఎల్. రూప్ సింగ్, 26వ డివిజన్ అధ్యక్షుడు రఘురాం, రాఘవులు, జహీరుద్దీన్, తిరుపతి, తదితరులున్నారు.

ఎమ్మెల్సీ నారదాసు నివాసంలో..

నగరంలోని కోతిరాంపూర్‌లోని ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు నివాసంలో తెలంగాణ ఎరుకల విద్యార్థి, యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కే తిరుపతి ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సరం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్సీ నారదాసు కేక్ కట్ చేశారు. టీఆర్ఎస్ నాయకుడు కట్ల సతీశ్, మల్లికార్జున్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తిరుపతిప్రసాద్, జిల్లా అధ్యక్షుడు మొగిలి శేఖర్, వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి తిరుపతి సంపత్, రేవెల్లి సంతోష్, ఉండాడి దేవరాజ్, వెంకటేశ్, బిజిలి రమేశ్, మొగిలి వెంకటేశ్, శ్రీను, సతీశ్ పాల్గొన్నారు.



కలెక్టర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న అల్ఫోర్స్ చైర్మన్ నరేందర్‌రెడ్డి



బాలసదనంలో చిన్నారులకు కేక్ తినిపిస్తున్న స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు



కలెక్టర్‌కు మొక్క అందజేస్తున్న మేయర్ రవీందర్‌సింగ్

అనారోగ్యంతో కెప్టెన్ సోదరుడు మృతి



విశ్వనాథరావు(ఫైల్)

హుజూరాబాద్ రూరల్: మండలలోని సింగాపూర్ గ్రామానికి చెందిన రాజ్య సభ సభ్యుడు కెప్టెన్ లక్ష్మీకాంతరావు సోదరుడు, ప్రముఖ వైద్యుడు వొడితెల విశ్వనాథరావు (60) అనారోగ్యంతో సోమవారం కన్నుమూశారు. కొంత కాలంగా ఆయన క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్నారు. అమెరికాలో వైద్యం కోసం వెళ్లి అక్కడే చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. విశ్వానాథరావు కొన్నేళ్లుగా ఖాజీపేటలోని పేదలకు వైద్యం అందిస్తూ అందరి మన్ననలు పొందారు, ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. విశ్వనాథరావు మృతితో తుమ్మనపల్లి, సింగాపూర్ గ్రామాల్లో విషాధ చాయలు నెలకొన్నాయి.

అలరించిన రంగవల్లుల పోటీలు

- బహుమతులు ప్రదానం చేసిన ఏసీపీ ఉషారాణి

కరీంనగర్ కల్చరల్: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని 'అమ్మ స్వచ్ఛంద సంస్థ' ఆధ్వర్యంలో బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పీ సుజాతారెడ్డి సోమవారం కళాభారతిలో ఏర్పాటు చేసిన ముగ్గుల పోటీలు అలరించాయి. మహిళలు తమ చేతి వేలి కొనల నుంచి ఆవిష్కరించిన రంగవల్లికలు ఆకట్టుకున్నాయి. లత ప్రథమ(బంగారు రింగు), పద్మ ద్వితీయ (వెండి కుంకుమ భరణి), తార మూడో బహుమతి(వెండి ఆభరణం) గెలుచుకున్నారు. 100 మందికి కన్సోలేషన్ బహుమతి అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఏసీపీ ఉషారాణి బహుమతి ప్రదానం చేశారు. తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాలను కాపాడాలని ఆమె మహిళలకు సూచించారు. న్యాయ నిర్ణేతలుగా వాణినికేతన్ సరోజన, రజని, మాధవి, అడ్వొకేట్ రేణుక వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో తాళ్లపల్లి హరికుమార్‌గౌడ్, అనిల్‌కుమార్, నవీన్, రాజేశ్, కిశోర్, తదితరులు పాల్గొన్నారు.



ముగ్గులను తిలకిస్తున్న ఏసీపీ ఉషారాణి

వైభవంగా మహాలింగార్చన


మహాలింగార్చన చేస్తున్న అర్చకులు, వేదపండితులు

- వేద మంత్రోచ్ఛరణలు, అయ్యప్ప శరణుఘోషతో మార్మోగిన హరిహర క్షేత్రం
- అన్నదానం
- పెద్ద సంఖ్యలో పాల్గొన్న భక్తులు

కరీంనగర్ కల్చరల్: పవిత్ర ధనుర్మాసం పూర్ణిమ సోమవారాన్ని పురస్కరించుకొని నగరంలోని శ్రీ హరహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంంలో గడ్డం ఉదయ్‌కిరణ్‌-జ్యోతి ఆధ్వర్యంలో సాయంత్రం పార్థివ మహా లింగార్చన వైభవంగా నిర్వహించారు. నగర ప్రధాన పురోహితుడు మంగళంపల్లి శ్రీనివాసశర్మ, ఆలయ ప్రధాన అర్చకుడు రాజేశ్వర్‌శర్మ ఆధ్వర్యంలో వేములవాడ రాజ రాజేశ్వరస్వామి క్షేత్ర ప్రధాన అర్చకులతో మహా లింగార్చన, అయ్యప్ప స్వామి పడిపూజ, సహస్ర దీపాలంకరణ నిర్వహించారు. అనంతరం లక్షపుష్పార్చన చేశారు. అఖండ భజన సంకీర్తనలు, విశేష పుష్పాలంకరణ, నీరాజన పూర్వకంగా మహాపూజ అత్యంత వైభవంగా జరిపారు. ఇందులో ఆలయ అర్చకులు డింగిరి చాణక్య, పంజాల శ్రీనివాస్, డీ సంపత్, నాగరాజు గురుస్వామి, సత్యానారాయణ, దీక్షాపరులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

స్థానిక కమాన్‌చౌరస్తాలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి దేవాలయంలో విశ్వబ్రాహ్మణ అయ్యప్ప సేవా సమితి, వీరబ్రహ్మేంద్రస్వామి పాలక మండలి చైర్మన్ ఆలయ, పాలకమండలి, దాతల ఆధ్వర్యంలో సోమవారం నాగభూషణం, ధర్మారం వెంకటస్వామి, శ్రీనివాస్, గొల్లపల్లి శ్రీనివాస్ గురుస్వామితో పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీరబ్రహేంద్రస్వామి, అయ్యప్ప స్వామికి అభిషేకాలు, విశేష అలంకరణ చేశారు. అనంతరం తీర్థ ప్రసాదాలు అందజేశారు. అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భక్తులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


శ్రీ వీరబ్రహేంద్రస్వామి దేవాలయం పడిపూజలో పాల్గొన్న భక్తులు

చిరుధాన్యాల్లో అధిక పోషక విలువలు


కరపత్రం ఆవిష్కరిస్తున్న లక్ష్మణ్‌రావు

- మానేరు పర్యావరణ సమితి అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు

కరీంనగర్ కల్చరల్: చిరుధాన్యాల్లో అధికంగా పోషక విలువలుంటాయని మానేరు పర్యావరణ సమితి అధ్యక్షుడు లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. చామనపల్లి ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పని చేస్తున్న వైరాగ్యం ప్రభాకర్ 'చిరుధాన్యాలు-పోషక విలువలు' అనే అంశంపై రూపొందించిన కరపత్రాన్ని సోమవారం స్థానిక సిద్ధార్థ పాఠశాలలో ఆయన ఆవిష్కరించారు. అత్యధిక పోషక విలువలు కలిగిని రాగులు. జొన్నలు, తైదలు, కొర్రలు తదితర చిరుధాన్యాలు శిశువులు, వృద్ధులు, మధుమేహంతో బాధపడుతున్నవారికి అత్యవసరమని లక్ష్మణ్‌రావు పేర్కొన్నారు. పాఠశాల నిర్వాహకులు గంజి సుజాత, స్వరాజ్యబాబు, పాత వెంకటనర్సయ్య, పెద్ది లక్ష్మీనారాయణ, సామ నారాయణ, పవన్, డాక్టర్ రవీందర్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వైద్యుడి మృతిపట్ల సంతాపం

కరీంనగర్ కల్చరల్: హుజూరాబాద్ మండలం సింగాపురం గ్రామానికి చెందిన ప్రముఖ వైద్యుడు, రాజ్యసభ సభ్యుడు లక్ష్మీకాంతరావు సోదరుడు డాక్టర్ విశ్వనాథరావు అకస్మికంగా మృతి చెందడంపట్ల ఓసీ సంఘాల సమాఖ్య రాష్ట్ర ఇన్‌చార్జి పోలాడి రామారావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు జయపాల్‌రెడ్డి, సలహాదారుడు పెండ్యాల కేశవరెడ్డి, జిల్లా అధ్యక్షుడు వూట్కూరి రాధాకృష్ణారెడ్డి సంతాపం వ్యక్తం చేశారు. హన్మకొండలో నిర్వహించిన ఓసీ జేఏసీ సంఘాల కదనభేరి, మహాగర్జన సభ విజయవంతంలో విశ్వనాథరావు కీలక పాత్ర పోషించినట్లు గుర్తు చేసుకున్నారు. అనేక స్వచ్ఛంద కార్యక్రమాల్లో పాల్గొని, సేవలందించారనీ, ఆయనలేని లోటు పూడ్చలేనిదన్నారు. వారి కుటుంబ సభ్యులకు ఓసీ సంఘాల జేఏసీ సమాఖ్య పక్షాన ప్రగాఢ సానుభూతి తెలిపారు.

హక్కుల కోసం పోరాడాలి..

ముకరంపుర: తెలంగాణ రజక సంఘం పున:నిర్మాణంలో భాగంగా రజకులు పోరాటానికి సిద్ధం కావాలని తెలంగాణ రజక సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్ పేర్కొన్నారు. సోమవారం నగరంలో జరిగిన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. చాకలి ఐలమ్మ చరిత్రను ప్రభుత్వం గుర్తించాలని కోరారు. జిల్లా


పైడి కొమురయ్య

అధ్యక్షుడిగా పైడి కొమురయ్య

తెలంగాణ రజక సంఘం జిల్లా అధ్యక్షుడిగా పైడి కొమురయ్యను నియమిస్తున్నట్లు వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షుడు పూసాల సంపత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనప్తి శంకర్ ప్రకటించారు. సట్టు కరుణాకర్, ఎల్లయ్య, బిజిగిరి నవీన్, కంచర్ల శ్రీనివాస్, నిమ్మల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

'బీసీ ఏ జాబితాలో చేర్చాలి'

కరీంనగర్ కల్చరల్: అన్ని రంగాల్లో వెనుకబడిన కుమ్మరులను ఆదుకోవాలనీ, బీసీ 'ఏ' జాబితాలోకి చేర్చాలని తెలంగాణ కుమ్మర సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి రాజమల్లయ్య కోరారు. సోమవారం సంఘ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఉప్పునూటి ఇస్తారి అధ్యక్షతన జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. 50 ఏళ్లు నిండిన కుమ్మర వృత్తిదారులకు వృద్ధాప్య పింఛన్ కింద రూ. 5వేలు ఇవ్వాలనీ, రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో కుమ్మరులకు శిక్షణ కేంద్రం ఏర్పాటుకు పదెకరాల భూమి కేటాయించి, సంఘ భవనం నిర్మాణం చేపట్టాలని కోరారు. సమావేశంలో నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజమల్లును ఘనంగా సన్మానించారు. కార్యదర్శి నార్ల పురం చంద్రమౌళి, పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు టీకే శ్రీనివాస్, కరీంనగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఛత్రపతి శ్రీనివాస్, అయోధ్యం రాజేశం, తదితరులున్నారు.


రాష్ట్ర ప్రధానకార్యదర్శి రాజమల్లయ్యను సన్మానిస్తున్న సంఘం సభ్యులు

వృద్ధాశ్రమంలో జన్మదిన వేడుకలు


కేక్ కట్‌చేస్తున్న ఆరిఫ్

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ: బల్దియా టీఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ ఎండీ ఆరిఫ్ జన్మదిన వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. ప్రజాప్రయోజనాల పరిరక్షణ సమితి నాయకుడు శివ ఆధ్వర్యంలో స్థానిక వృద్ధులు, వికలాంగుల ఆశ్రమంలో కేక్ కట్ చేసి, పండ్లు, స్వీట్లు పంచిపెట్టారు. టీఆర్ఎస్ నాయకులు యూసుఫ్, అశోక్, అమీర్, రాజుయాదవ్, అనిల్, తదితరులు పాల్గొన్నారు. గంగుల కమలాకర్ యూత్ ఆధ్వర్యంలో స్థానిక సర్కస్‌గ్రౌండ్, తెలంగాణ చౌక్‌లో మైనార్టీ నాయకులు ఖలీద్, జుబేర్, నాఖా చౌరస్తాలో వాజీబ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. నాయకులు షేర, పాషా, యాకూబ్, నజీబ్, ముస్తాక్, శంకర్, సంతో, విమల్, తదితరులు పాల్గొన్నారు.

8న వోపా ఎన్నికలు

కరీంనగర్ కల్చరల్: ఈ నెల 8న విశ్వబ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (వోపా) కరీంనగర్ నియోజకవర్గ ఎన్నికలు జిల్లా స్వర్ణకార సంఘ భవనంలో నిర్వహించనున్నట్లు అధ్యక్ష, కార్యదర్శులు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. మధ్యాహ్నం 2 గంటలకు ఎన్నికలుంటాయనీ, వోపా సాధారణ సభ్యులు, ఇదివరకు ఓటర్లుగా ఉన్నవారందరూ ఎన్నికల్లో పాల్గొని, తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని వారు సూచించారు.

క్రాంతి విజయోత్సవదిన కార్యక్రమాలు

టవర్‌సర్కిల్: క్రాంతి విజయోత్సవ దినోత్సవాన్ని పురస్కరించుకొని మాల సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పలు కార్యక్రమాలు నిర్వహించారు. తెలంగాణ మాల మహానాడు ఆధ్వర్యంలో కోర్టు చౌరస్తాలోని అంబేద్కర్ విగ్రహం వద్ద యుద్ధంలో ప్రాణత్యాగం చేసిన 22 మంది మహర్ సైనికులకు నివాళులుల ర్పించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మేడి అంజయ్య మాట్లాడుతూ, మహర్ సైనికుల ఆత్మ త్యాగాలతోనే దళితులకు విముక్తి కలిగిందన్నారు. వీరి త్యాగాలను పురస్కరించుకొని ప్రతి ఏటా జనవరి 1న నివాళులరిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చంద్రశేఖర్, శ్రీనివాస్, రాజవీరు, స్వామి, మహేశ్, కనుకరాజు తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ మాల సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ భవన్‌లో క్రాంతి విజయోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. మహర్ సైన్యం విజయస్తూపం చిత్రపటానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎం. శ్రీనివాస్, సత్యం, రవీందర్, ఎం. రాజేందర్, మధు, కృష్ణయ్య పాల్గొన్నారు.

'ప్రమాదాల నివారణకు చర్యలు'


మాట్లాడుతున్న ఎస్ఐ

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండలంలోని రాజీవ్ రహదారిపై రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని ఎస్ఐ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. సోమవారం మండలంలోని ఎల్ఎండీ పోలీస్‌స్టేషన్‌లో ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. స్టేషన్‌కు వచ్చిన ప్రతి దరఖాస్తుదారుడికి న్యాయం జరిగేలా చూస్తామని పేర్కొన్నారు. ఫిర్యాదుదారులు సమస్యలుంటే నేరుగా పోలీస్‌స్టేషన్‌కు రావాలనీ, మధ్యవర్తులను ఆశ్రయించవద్దని సూచించారు. ప్రజల సహకారంతోనే నేరాలను అదుపు చేయవచ్చనీ, అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని కోరారు. రాజీవ్ రహదారిపై విద్యార్థులు, యువత మద్యం తాగి వాహనాలు నడపవద్దనీ, అతి వేగంతో వెళ్లవద్దన్నారు. అతివేగం, మద్యం తాగడం వల్లే రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయనీ, వీటి నివారణకు నిరంతరం డ్రంక్ అండ్ డ్రైవ్‌లు నిర్వహిస్తామని చెప్పారు. గ్రామాల్లో అనుమానాస్పద వ్యక్తులు కన్పిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.

డీజీపీ వీడియో కాన్ఫరెన్స్

కరీంనగర్ క్రైం : తెలంగాణ పోలీస్ యాప్ ప్రారంభోత్సవం సందర్భంగా రాష్ట్ర డీజీపీ ఎం మహేందర్‌రెడ్డి సోమవారం పోలీస్ కమిషనర్లు, వివిధ జిల్లాల ఎస్పీ లు, పలువురు పోలీసు అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్ని స్థాయిలకు చెందిన పోలీసు అధికారులకు నూతన సంవత్సర శు భాకాంక్షలు తెలిపారు. 31న చేపట్టిన చర్యలపై అడిగి తెలుసుకున్నారు. విధులు నిర్వర్తించిన సిబ్బందిని అభినందించారు. మున్ముందు ఇదే పద్ధతిలో ముందుకుసాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ రేంజ్ డీఐజీ ప్రమో ద్‌కుమార్, సీపీ కమలాసన్‌రెడ్డి, అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, ఏసీపీలు వెంకటరమణ, ఉషారాణి, శ్రీనివాస్, ఇన్స్‌పెక్టర్లు విజయ్‌కుమార్, సంతోశ్‌కుమార్, అర్‌ఐలు జానిమియా, చంద్రశేఖర్, ఐటీ కోర్ టీం ఇన్‌చార్జి ఖురేషి, పీడీ సెల్ ఇన్‌చార్జి ఫండరీ తదితరులున్నారు.



కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న సీపీ, పోలీసు అధికారులు

కిక్కే.. కిక్కు!

- డిసెంబర్ 31న జోరు తగ్గని మందుబాబులు
- ఒక్కరోజే తాగింది ₹15కోట్లు
- నెల మొత్తంగా ₹110కోట్ల మద్యం వ్యాపారం
- మిగతా నెలలతో పోలిస్తే ₹20కోట్లు అ'ధనం'



కరీంనగర్ క్రైం : ఎప్పటిలాగే రోజూ మారింది. తేదీ మారింది. అయితే దానితోపాటు ఏడాది కూడా మారింది. మారిన విలువ రూ.కోట్లు దాటింది. అవును ఇది నిజం. గత ఏడాదికి వీడ్కోలు పలుకుతూ కొత్త ఏడాదికి స్వాగతం పలుకుతూ జిల్లా వాసులు పెట్టిన ఖర్చు. కేవలం ఒక్క రోజులోనే మద్యం కోసమే రూ.15 కోట్లు వెచ్చించారు. ఇది కాకుండా విలాసాలు విందులకు ఖర్చు చేసింది మరో రెండింతల పైమాటే. మొత్తంగా కరీంనగర్ ఐఎంఎల్ డిపో నుంచి డిసెంబర్‌లో రవాణా అయిన మద్యం విలువ ₹110 కోట్లు దాటింది.

తగ్గని అమ్మకాలు..

డిసెంబర్ 31 వేడుకల్లో మందుబాబుల ఆగడాలు అరికట్టేందుకు, బహిరంగంగా మద్యం సేవించే వారిపై, తాగి వాహనాలు నడిపే వారిపై జిల్లాపోలీస్‌శాఖ ప్రత్యేక నిఘా పెట్టింది. ఎక్కడికక్కడ ముందస్తుగానే హెచ్చరికలు జారీ చేసింది. తాగి రోడ్డెక్కితే కటకటాల్లోకి నెట్టుతామని స్పష్టం చేసింది. అయినా పోలీసు శాఖ జారీ చేసిన నిబంధనలు అతిక్రమించకుండా మద్యం ప్రియులు తెగ తాగేశారు. ఆదివారం ఐఎంఎల్ డిపోకు సెలవు కావడంతో 29, 30వ తేదీల్లోనే వ్యాపారులు మద్యం దిగుమతి చేసుకున్నారు. ప్రతి నెలా రూ.89 కోట్ల మద్యం సుమారుగా విక్రయించే వ్యాపారులు డిసెంబర్ నెలలో రూ.110 కోట్ల విక్రయాలు జరిపారు. మిగితా నెలలతో పోలిస్తే సుమారు రూ.21 కోట్ల విక్రయాలు పెరిగాయి.

నిబంధనలకు లోబడే..

పోలీస్‌శాఖ నిబంధనలకు లోబడే నూతన వేడుకలు నిఘా నీడలో కొనసాగాయి. మద్యం సేవించి రోడ్ల పైకి వెళితే కేసులు పెడుతారని భావించిన యువత రెండు రోజుల ముందుగానే అంతా సిద్ధం చేసుకుంది. ప్రైవేట్ సంస్థలకు కూడా వేడుకలు జరుపుకునేందుకు అనుమతులు లేకపోవడంతో ఎవరి ఇంట్లో వారే పరిమితమయ్యారు. చిన్నా, పెద్దా తేడా లేకుండా వీధి వీధినా వేడుకలు నిబంధనలకు లోబడే జరుపుకోవడం విశేషం.

సొంతింటి కలను సాకారం చేస్తాం

- ఎమ్మెల్యే బొడిగ శోభ
- గోపాల్‌రావుపేటలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి శంకుస్థాపన

రామడుగు: నిరుపేదల సొంతింటి కలలను సాకారం చేసేందుకు సర్కారు డబుల్ బెడ్‌రూం పథకానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే బొడిగ శోభ ఉద్ఘాటించారు. అర్హులందరికీ సంక్షేమ ఫలాలు అందించేందుకు అన్ని చర్యలు తీసుకుంటామని ప్రకటించారు. మండలంలోని గోపాల్‌రావుపేటలో 1.26 కోట్లతో నిర్మించనున్న డబుల్‌బెడ్‌రూం ఇండ్ల నిర్మాణానికి సోమవారం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో రూ. 2.28 కోట్లతో చేపట్టనున్న సెంట్రల్ లైటింగ్, డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడారు. సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి 1500 డబుల్ బెడ్‌రూం ఇండ్లు మంజూరు చేశారని చెప్పారు. ఇందులో రామడుగు మండలానికి 236 మంజూరు కాగా ఇప్పటికే వెంకటగిరిలో ఇళ్ల నిర్మాణానికి భూమిపూజ చేశామని గుర్తుచేశారు. అంతే కాకుండా చొప్పదండి నియోజకవర్గంలోని కొడిమ్యాల మండలంలోని చెప్యాల, దొంగలమర్రి, మల్యాల మండలం నూకపల్లి వద్ద డబుల్‌బెడ్‌రూం ఇండ్లను నిర్మిస్తున్నామన్నారు. మిగిలిన గ్రామాల్లో ఇండ్ల నిర్మాణానికి కాంట్రాక్టర్లు ముందుకు వస్తే పనులు అప్పగి స్తా మన్నారు. అదేవిధంగా సొంత వాహనాలు ఉపయోగించుకుం టూ బోయినిపల్లి నుంచి ఇసుకను ఎలాంటి వేబి ల్ లేకుండానే ఉచితంగా తీసుకువచ్చుకునే విధంగా చూస్తామన్నారు. డబుల్‌బెడ్‌రూం కాలనీలో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణ పనులను సదరు కాంట్రాక్టర్లకు అప్పగిస్తామని తెలిపారు. ఐఎస్‌ఎల్ కింద వ్యక్తిగత మరుగుదొడ్ల నిర్మాణం, ఇంకుడు గుంతల నిర్మాణం వీటికి అదనమని తెలిపారు. స్థానికంగా ఉన్న ప్రజాప్రతినిధులు ముందుకు రావాలని సూచించారు. కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గాలన్న, ఎంపీపీ మా ర్కొండ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ పూ డూరి మణమ్మ, వైస్‌చైర్మన్ కట్ల శంకర్, టీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు జూపాక కరుణాకర్, సర్పంచ్ దాసరి సత్తెమ్మ, ఎంపీటీసీ దాసరి లక్ష్మి, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, మ్యాన మురళి, మల్లేశం, అధికారులు, ఆయా గ్రా మాల సర్పంచులు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



డబుల్ ఇండ్లకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే శోభ

అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకెళ్లాలి

- సీపీ కమలాసన్‌రెడ్డి
- పోలీస్ క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ క్రైం : సమాజంలో అన్ని వర్గాల ప్రజలు సోదర భావంతో ఉంటూ అభివృద్ధి కోసం ఐక్యంగా ముందుకు సాగాలని సీపీ కమలాసన్‌రెడ్డి పిలుపు నిచ్చారు. నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం కమిషనరేట్ కేంద్రం లోని దివంగత ఉమేశ్‌చంద్ర కాన్ఫరెన్స్ హాల్‌లో శాంతి, సంక్షేమ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ నగరంలో శాంతి భద్రతలను పర్యవేక్షించే ఉద్దేశ్యంతో శాంతి కమిటీని ఏర్పాటు చేశామన్నారు. శాంతి కమిటీ సభ్యులు నూతనోత్సాహంతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. పర్వదినాలు, శుభ కార్యాలను సైతం వదులుకొని కుటుంబాలకు దూరంగా ఉంటూ రేయింబవళ్లు సేవలందిస్తున్న పోలీసులకు తమవంతు సహకారం అందించాలని కోరారు. ఈ సమావేశంలో అడిషనల్ డీసీపీలు ఎన్ శ్రీనివా స్, పీ సంజీవ్‌కుమార్, ఏసీపీలు వెంకటరమణ, ఉషారాణి, కృపాకర్, శ్రీనివాస్, శాంతి కమిటీ సభ్యులు మహామూద్, ఘన్ శ్యాంఓజా, జనార్ధన్‌రెడ్డి, రమేశ్‌రెడ్డి, మధుసూధన్‌రెడ్డి, తదితరులు ఉన్నారు.

పోలీస్ క్యాలెండర్ ఆవిష్కరణ..

కరీంనగర్ పోలీస్ అసోసియేషన్ రూపొందించిన 2018 క్యాలెండర్‌ను సోమవారం సీపీ కమలాసన్‌రెడ్డి ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా పోలీస్ అసోసియేషన్ ప్రతినిధులు, సీపీ కమలాసన్‌రెడ్డి, కరీంనగర్ రేం జ్ డీఐజీ ప్రమోద్ కుమార్‌లను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అడిషనల్ డీసీపీలు ఎన్ శ్రీనివాస్, పీ సంజీవ్ కుమార్, ఎసీపీలు వెంకటరమణ, ఉషారాణి, కృపాకర్, శ్రీనివాస్, అసోసియేషన్ అధ్యక్షుడు ఎం సురేందర్ ఉన్నారు.



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న సీపీ కమలాసన్‌రెడ్డి, పోలీసు అధికారులు

కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై సమావేశం

జ్యోతినగర్: ఎన్టీపీసీ కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలపై ఎన్టీపీసీలోని ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో కాంట్రాక్ట్ కార్మిక సంఘాల జేఏసీ సమావేశం సోమవారం నిర్వహించారు. కార్మికుల సమస్యలపై ఎన్టీపీసీ యాజమాన్యంతో 2014లో జేఏసీ సంఘాలు చేసుకున్న ఒప్పందం 2018 ఆగస్టుతో ముగియనుండడంతో మళ్లీ చాప్టర్ ఆఫ్ డిమాండ్లను ఎన్టీపీసీ యాజమాన్యానికి సమర్పించేందుకు చర్చించినట్లు జేఏసీ నాయకులు వివరించారు. సమావేశంలో సీఐటీయూ, ఏఐటీయూసీ, ఐఎఫ్‌టీయూ, బీఎంఎస్, ఐఎన్టీయూ సీ, హెచ్ఎంఎస్, టీఆర్ఎస్ అనుబంధ సంఘాల నాయకులు నాంసాని శంకర్, ఆర్ లక్ష్మణ్, చిలుక శంకర్, శ్రీనివాస్, తిరుపతి, సత్యం, స్వామి, జయసింహా తదితరులున్నారు.

ఆర్టీసీ పాయింట్లలో కానరాని ట్రాఫిక్ గైడ్లు

- అధికారులతో కాంట్రాక్టర్ల కుమ్మక్కు
- నిధులు దండుకుంటున్న వైనం

కమాన్‌చౌరస్తా: ప్రైవేట్ వాహనాల బెడదను తట్టుకొని ఆర్టీసీని నష్టాల నుంచి గట్టెక్కించే లక్ష్యంతో ఉమ్మడి జిల్లాలోని ట్రాఫిక్ రద్దీ గల ప్రాంతాల్లో నియమిం చిన ట్రాఫిక్‌గైడ్లు ఎక్కడా కానరావడం లేదు. ప్రయాణికులను ఆర్టీసీ బస్సులు ఎక్కించేందుకు కాంట్రాక్టు పద్ధతిలో వీరిని నియమించారు. పాత జిల్లా (రీజియన్) పరిధిలో 11 డిపోల పరిధిలోని 70 ముఖ్య కూడళ్లలో ప్ర యాణికులను ఆకర్షించేందుకు పాయింట్లు ఏర్పాటు చేశారు. ఆయా ప్రాం తాల్లో 70 మందిని నియమించాల్సి ఉంది. కానీ అధికారులు కేవలం 48 మందిని ని యమిస్తూ ముందుకు వచ్చిన కాంట్రాక్టర్లకు గత మార్చినెలలో బాధ్యతలను అప్పగించారు. ఈ 9 నెలల కాలంలో కేటాయించిన ప్రాంతాల్లో 'గైడ్' లు పనిచే స్తున్నారా... లేదా అసలు అక్కడ ఉంటున్నారా... అనే విషయం ఇప్పటికీ అధికా రులకు తెలియని పరిస్థితి . అధికారులు, కాంట్రాక్టర్ల తీరుతో ప్రజాధనం దుర్వినియోగమవుతుందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.. కరీంనగర్ 1వ డిపో పరిధిలో 5 మందికి ఐదుగురిని, 2వ డిపో పరిధిలో 8 మందికి 7 గురిని, గోదావరిఖని డి పో పరిధిలో 7 మందికి ముగ్గురిని, మంథని డిపో పరిధిలో8 మందికి 6 గురిని, హుజూరాబాద్ డిపో పరిధిలో 6 గురికి ముగ్గురిని, జగిత్యాల డిపో పరిధిలో 6 గురికి నలుగురిని, కోరుట్ల డిపో పరిధిలో 6 గురికి నలుగురిని, మెట్‌పల్లి డిపో పరిధిలో 7 గురికి 5 గురిని, సిరిసిల్ల డిపో పరిధిలో 6 గురికి 5 గురిని, వేములవాడ డిపో పరిధిలో 5 గురికి ఇద్దరిని నియమంచినట్లు తెలుస్తుంది. ప్రయత్నం బాగానే ఉన్నా పనితీరులో ప్రయోజనాలు కనిపించక పోవడం మూలంగా ఆర్టీసీ లో 'ట్రాఫిక్ గైడ్' పథకం ఆశించిన ఫలితాలను ఇవ్వడంలేదన్నది స్పష్టమ వుతుంది. అధికారులు స్పందించి ఈ వ్యవస్థను గాడిలో పెట్టాలనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



కాన్‌చీట్ బస్టాప్ వద్ద వేచి ఉన్న ప్రయాణికులు

Mean deviation of 6,7,10,12,13,4,12,16 ?

For Feedback...
vijetha.nt@gmail.com
విజేత
SENIOR INTER

MEASURES OF DISPERSION

Range, mean deviation, variance and standard deviation are some measures of dispersion for ungrouped and grouped data.

Mean of ungrouped data $(\bar{x}) = \frac{\text{sum of the observations}}{\text{number of observations}}$

Mean of grouped (Discrete) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ where $N = \Sigma f_i$

Mean of grouped (Continuous) data $(\bar{x}) = \frac{\Sigma f_i x_i}{N}$ **where**

$N = \Sigma f_i x_i$ = Midpoints class intervals

Median of the ungrouped data(M) $= (\frac{n+1}{2})$th item, for n is odd

Average of $\frac{n}{2}, \frac{n+1}{2}$th items for n is even

Median for grouped data (M) $= l + (\frac{n}{2} - m)\frac{c}{f}$ Median class = class of $\frac{n}{2}$th item, l = lower limit of the median class, C = width of the class interval, f = frequency of the median class, m = cumulative frequency of the class just preceding the median class.

Mean from the deviation method (Short cut method) $\bar{x} = A + C(\frac{\Sigma f_i d_i}{N})$ where A = Assumed mean, C = width of the class, $d_i = \frac{x_i - A}{C}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about median $= \frac{\Sigma|x_i - M|}{n}$

Mean Deviation (M.D) of ungrouped data about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{n}$

Mean Deviation (M.D) of grouped data(discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where M= the xi whose c.f. is equal or just greater than $\frac{N}{2} = N = \Sigma f_i$

Mean Deviation (M.D) grouped data (continuous data) about mean $= \frac{\Sigma f_i|x_i - \bar{x}|}{N}$ where $\bar{x}$ is calculated mean using step deviation.

Mean Deviation (M.D) of grouped data (discrete data) about median $= \frac{\Sigma f_i|x_i - M|}{n}$ where $M = l + \frac{c}{f}(\frac{N}{2} - m)$

variation of grouped (discrete)data $= \sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n}$

Standard deviation $\sigma = \sqrt{\frac{\Sigma(x_i - \bar{x})^2}{n}}$

coefficient of variance = C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

or C.V = $\frac{\text{Standard Deviation}}{\text{Mean}}$

SHORT ANSWER QUESTIONS

1.Find the mean deviation for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

Sol: Given the observations 6, 7, 10, 12, 13, 4, 12, 16 are 8 in number i.e., n = 8

Mean $(\bar{x}) = \frac{6+7+10+12+13+4+12+16}{8} = \frac{80}{8}$ = 10, the deviations from the mean $(x_i - \bar{x})$ are 6-10 = -4, 7-10, = -3, 10-10 =0, 12-10 =2, 13-10 =3, 4 -12 = -8, 12-10 =2, 16-10 =6.

The absolute values of the deviations are 4, 3, 0, 2, 3, 6, 2, 6 The mean deviation about the mean(M.D.) $= \frac{\Sigma|x_i - \bar{x}|}{n}$

$= \frac{4+3+0+2+3+6+2+6}{8} = \frac{26}{8} = 3.25$

2. Find the mean deviation about median for the data 13, 17, 16, 11, 13, 10, 16, 11, 18, 12, 17.

Ans: The ascending order of the observations is 10, 11, 11, 12, 13, 16, 16, 17, 17, 18, the number of observations 11 (odd). Median of the given data is $M = (\frac{11+1}{2})^{th}$ observation i.e., 6th term = 13.

The deviations of observations from the median are 13 – 13 =0, 17 -13 = 4, 16-13 =3, 11-13 = -2, 13-13 =0, 10-13 = -3, 16-13 = 3, 11-13 = -2, 18 -13 = 5, 12- 13 = -1, 17-13 =4, the absolute values of the deviations are 0, 4, 3, 2, 0, 3, 3, 2, 5, 1, 4.

The men deviation from the median is $M.D = \frac{\Sigma|x_i - M|}{n}$

$= \frac{0+4+3+2+0+3+3+2+5+1+4}{11} = \frac{27}{11} = 2.45$

3. Find the variance and standard deviation for the data 5, 12, 3, 18, 6, 8, 2, 10.

Sol: Mean of the given data $\bar{x} = \frac{\Sigma x_i}{N} = \frac{5+12+3+18+6+8+2+10}{8} = \frac{64}{8} = 8$

the deviation of observations from the mean are 5-8 =-3, 12-8 = 4, 3-8 = -5, 18- 8 = 10, 6-8 = -2, 2-8 = -4, 10-8 =2 the absolute values of the deviations are 3, 4, 5, 10, 2, 0, 6, 2

variance $\sigma^2 = \frac{\Sigma(x_i - \bar{x})^2}{n} = \frac{3^2+4^2+5^2+10^2+2^2+0^2+6^2+2^2}{8} = \frac{9+16+25+100+4+0+36+4}{8} = \frac{194}{8} = 24.25$

standard deviation $\sigma = \sqrt{24.25} = 4.95$

4. The coefficients of variation of two distributions are 60 and 70 and their standard deviations are 21 and 16 respectively. Find their arithmetic mean.

Sol: Given coefficient of variance of first distribution is C.V = 60

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{21}{60} \times 100 = 35$

coefficient of variance of second distribution is C.V = 70

we know that C.V = $\frac{\sigma}{\bar{x}} \times 100$

$\Rightarrow \bar{x} = \frac{\sigma}{CV} \times 100 = \frac{16}{70} \times 100 = 22.85$

LONG ANSWER QUESTIONS

5. Find the mean deviation about the mean for the given data using step deviation method.

Marks obtained	0-10	10-20	20 - 30	30 - 40	40-50
Num—stu-	5	8	15	16	6

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - A}{10}$	fidi	$|x_i - \bar{x}|$	fi $|x_i - \bar{x}|$
0-10	5	5	-2	-10	22	110
10-20	8	15	-1	-8	12	96
20-30	15	25 A	0	0	2	30
30-40	16	35	1	16	8	128
40-50	6	45	2	12	18	108
	50			10		472

N = 50, mean $\bar{x} = A + C\left[\frac{\Sigma f_i d_i}{N}\right] = 25 + 10\left[\frac{10}{50}\right]$ = 25 +2 = 27, mean deviation about the mean

$M.D. = \frac{1}{N}\sum_{i=1}^{5} f_i\,|x_i - \bar{x}|$

$= \frac{1}{50}(472) = 9.44$

INTER SPECIAL MATHS - II A

6. Calculate the variance and standard deviation of the following continuous frequency distribution.

Marks	30-40	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-of stu-	3	7	12	15	8	3	2

Sol:

Class	fi	xi	di = $\frac{x_i - 65}{10}$	d_i^2	fidi	$f_i d_i^2$
30-40	3	35	-3	9	-9	27
40-50	7	45	-2	4	-14	28
50-60	12	55	-1	1	-12	12
60-70	15	65	0	0	0	0
70-80	8	75	1	1	8	8
80-90	3	85	2	4	6	12
90-100	2	95	3	9	6	18
	50				-15	105

$N = 50, \Sigma f_i d_i = -15, \Sigma f_i d_i^2 = 105$

variance $= \sigma^2 = c^2\left[\frac{\Sigma f_i d_i^2}{N} - \left(\frac{\Sigma f_i d_i}{N}\right)^2\right]$ =

$= 10^2\left[\frac{105}{50} - \left(\frac{-15}{50}\right)^2\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105}{50} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{105(50)}{50(50)} - \frac{225}{2500}\right]$

$= 100\left[\frac{5250-225}{2500}\right] = \frac{5025}{50} = 201$

standard deviation $\sigma = \sqrt{201} = 14.18$

7. Find the variance and standard deviation of the following distribution

xi	4	8	11	17	20	24	32
fi	3	5	9	5	4	3	1

Sol: $N = \Sigma f_i$ = 3+5+9+5+4+3+1 =30 and $\Sigma f_i x_i$ = 4(3)+8(5)+11(9)+17(5)+20(4)+24(3)+32(1) = 420, $\bar{x} = \frac{\Sigma f_i x_i}{N} = \frac{420}{30} = 14$

B. LAXMINARAYANA
M.Sc., B.Ed.,
Senior Maths Faculty
9849386253



xi	fi	fixi	$x_i - \bar{x}$	$(x_i - \bar{x})^2$	$f_i(x_i - \bar{x})^2$
4	3	12	-10	100	300
8	5	40	-6	36	180
11	9	99	-3	9	81
17	5	85	3	9	45
20	4	80	6	36	144
24	3	72	10	100	300
32	1	32	15	225	324

Variance $\sigma^2 = \frac{\Sigma f_i(x_i - \bar{x})^2}{n} = \frac{1374}{30} = 45.8$

Standard deviation $\sigma = \sqrt{45.8} = 6.77$

PRACTICE QUESTIONS

1.Find the mean deviation about the mean for the 38, 70, 48, 40, 42, 55, 63, 46, 64, 45.

2. Find the mean deviation about the mean for the 3, 6, 10, 4, 9, 10.

3. Find the mean deviation about median for the data 4, 6, 9, 3, 10, 13, 2.

4. Find the mean deviation about median for the data 6, 7, 10, 12, 13, 4, 12, 16.

5. Find the variance and standard deviation for the data 6, 7, 10, 12, 13, 4, 8, 12.

6. Find the mean deviation about the mean for the following continuous distribution.

Marks	0-10	10-20	20-30	30-40	40-50	50-60	60-70
Num-suts.	6	5	8	15	7	6	3

7. Find the mean deviation about the mean for the following continuous distribution.

Sales	40-50	50-60	60-70	70-80	80-90	90-100
Num-compa ines	5	15	25	30	20	5

8. The mean of 5 observations is 4.4, their variance is 8.24. If three observations are 1, 2 and 6, then find the other two observations.

9. The arithmetic mean and standard deviation of a set of 9 items are 43 and 5 respectively. If an item of value 63 is added to that set, find the new mean and standard deviation of 10 items.

12. రిఫ్రిజిరేటర్లలో నిలువ ఉంచిన పండ్లు, కూరగాయలు, గుడ్లు ఎక్కువ కాలం పాడవకుండా ఉంటాయి. ఎందుకు? (ఏఎస్–2)
13. నిర్మాణక్రియ, విచ్ఛిన్నక్రియకు సరైన ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
14. పీల్చేగాలిలో ఆమ్లజని, నత్రజని ఎంత శాతం ఉంటాయి? వదిలే గాలిలో ఆ వాయువులు తక్కువగా ఉండటానికి కారణం? (ఏఎస్–1)
15. కేంద్రకపూర్వ జీవుల్లో మైటోకాండ్రియా లేనప్పటికీ శక్తి ఉత్పత్తి అవుతుంది? ఎలా? (ఏఎస్–2)

శ్వాసాంగం	శ్వాసక్రియ విధానం	జరుపుకునే జీవి
చర్మం	చర్మీయ శ్వాసక్రియ	అమీబా, కప్ప, వానపాము, జలగ
మొప్పలు	జల శ్వాసక్రియ	కప్ప, చేప, టాడ్‌పోల్, రొయ్య, పీత
ఊపిరితిత్తులు	పుపుస శ్వాసక్రియ	కప్ప, పక్షులు, సరీసృపాలు, క్షీరదాలు
వాయునాళం	వాయునాళ శ్వాసక్రియ	కీటకాలు

పై పట్టికలో ఉన్న సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)

ఎ) పుపుస శ్వాసక్రియ విధానంలో సహాయపడే శ్వాసాంగం ఏది?
బి) ఒకటి కన్నా ఎక్కువ శ్వాసాంగాలు కలిగిన జీవి ఏది?
సి) బొద్దింకలో శ్వాసక్రియకు సహకరించు నిర్మాణం ఏది?
డి) జలచర జీవులలో ఏ భాగాలు శ్వాసక్రియకు తోడ్పడతాయి?



ఏ జీవిలో ఆస్యకుహారం అదనపు శ్వాసావయవం?

మహమ్మద్ సలీం షరీఫ్
మండల విద్యాధికారి, నడిగూడెం.
సూర్యాపేట జిల్లా -
9948506786.



పదో తరగతి ప్రత్యేకం జీవశాస్త్రం

పోషణ - ఆహార సరఫరా వ్యవస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. ఆకులలో పిండి పదార్థం ఏర్పడుతుందని రుజువుచేసే ప్రయోగంలో వాడే రసాయనాలను తెలిపి, ప్రయోగ ఫలితాలను వివరించండి? (ఏఎస్–3)
2. కిరణజన్య సంయోగక్రియలో కాంతి, నిష్కాంతి చర్యలు జరిగే క్రమాన్ని నీకు తెలిసిన విధానంలో రాయండి? (ఏఎస్–1)
3. మానవుని జీర్ణవ్యవస్థ ఫ్లో చార్టు సహకారంతో మార్గాన్ని తెలుపుతూ ఆహారం పొందే మార్పులను ఊహించి వివరించండి? (ఏఎస్–3)
4. పట్టికలో ఇచ్చిన సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలివ్వండి? (ఏఎస్–4)


విటమిన్	లోపంతో వచ్చే వ్యాధి	లభించే పదార్థాలు
విటమిన్–సి	స్కర్వీ	పుల్లని పండ్లు, ఉసిరి, జామ, ఆకుకూరలు
విటమిన్ – $బి_{12}$	హానికర రక్తహీనం	జీర్ణవ్యవస్థలో ఉండే బ్యాక్టీరియా
విటమిన్ – డి	రికెట్స్	కాలేయం, గుడ్లు, సూర్యకాంతి
విటమిన్ – $బి_2$	గ్లాసైటిస్	పాలు, గుడ్లు, మూత్రపిండం, ఆకుకూరలు

ఎ) పుల్లని పండ్లలో అధికంగా లభించే విటమిన్ ఏది?
బి) సూర్యకాంతి ఏ విటమిన్‌కు ప్రధాన ఆధారం?
సి) సయనోకొబాలమిన్‌ను ఏవి తయారు చేస్తాయి?
డి) నాలుక పెచ్చడం, నోటి మూలలు పగలడం ఏ వ్యాధి లక్షణాలు?

5. పోషకాహారలోప వ్యాధులు చిన్నపిల్లల్లో అధికంగా ఎందుకు కలుగుతాయో వివరించి క్వాషియార్కర్, మెరాస్మస్ వ్యాధుల లక్షణాలు, నివారణ చర్యలు తెలపండి? (ఏఎస్–1)
6. పిండి పదార్థంపై లాలాజల ప్రభావాన్ని తెలిపే ప్రయోగాన్ని పెరిస్టాలిక్ చలనాన్ని వివరిస్తూ పేర్కొనండి? (ఏఎస్–3)

2 మార్కుల ప్రశ్నలు

1. స్థూలకాయత్వంతో బాధపడుతున్నాడు. ఊబకాయం ఎందుకు సంభవిస్తుంది? నివారణ చర్యలు తెలుపండి? (ఏఎస్–1)
2. నోటిలో ఆహారం సరళీకృతం కావడానికి ఉన్న అనుకూలనాలు ఏవి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియకు అవసరాన్ని, బాహ్య అంతర కారకాలను సమీకరణం సహకారంతో వివరించండి? (ఏఎస్–1)
4. క్లోమగ్రంథిని మిశ్రమ గ్రంథి అని నీవు ఏ విధంగా సమర్థిస్తావు?
5. **కింది పటంలోని ఎ, బి, సి లను గుర్తించండి?**




6. మొక్కల ప్రాముఖ్యత ఈ ఆవరణ వ్యవస్థలో అత్యధికంగా ఉంది. దీనిని సమర్థించడానికి మొక్కల పెంపకానికి సంబంధించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–6)
7. నీకు సంబంధించిన, నీవు గమనించిన జీర్ణవ్యవస్థ, కాలేయ సంబంధ వ్యాధుల గురించి గ్యాస్ట్రో ఎంటరాలజి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు?(ఏఎస్–2)
8. కస్క్యూటా మొక్కలో నీవు గుర్తించిన ప్రత్యేక లక్షణాలు, పరాన్న జీవపోషణకు ఏ విధంగా అనుకూలిస్తాయో రాయండి?(ఏఎస్–4)

1 మార్కు ప్రశ్నలు

1. కైమ్ అంటే ఏమిటి? మానవ జీర్ణవ్యవస్థలో ఇది ఎక్కడ ఏర్పడుతుంది? (ఏఎస్–1)
2. స్వయం పోషకాలు అంటే ఏమిటి? ఉదాహరణలివ్వండి. (ఏఎస్–1)
3. పరపోషకాలు అంటే ఏమిటి? ఏ మొక్కలు ఈ లక్షణాన్ని ప్రదర్శిస్తాయి? (ఏఎస్–1)
4. ఫొటోఫాస్ఫారిలేషన్ ఏ క్రియలో జరుగుతుంది? (ఏఎస్–1)
5. కింది పటం చిన్నపేగులోని ఒక భాగం. దీని పేరేమిటి? (ఎఎస్–5)



6. కిరణజన్య సంయోగక్రియలో ఆమ్లజని వెలువడటాన్ని నిరూపించే ప్రయోగంలో హైడ్రిల్లా మొక్కలను ఉపయోగించడానికి కారణాలు ఏవి? (ఏఎస్–3)
7. జీర్ణ గ్రంథుల్లో అతిపెద్ద గ్రంథి ఏది? దాన్నుంచి ఏ ఎంజైమ్‌లు విడుదలవుతాయో రాయండి? (ఏఎస్–1)
8. కింది పటంలోని భాగాలను గుర్తించండి?



9. రోగికి తక్షణశక్తిని ఇవ్వడం గురించి వైద్యున్ని ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)

శ్వాసక్రియ - శక్తి ఉత్పాదన సంస్థ

4 మార్కుల ప్రశ్నలు

1. వాయు ప్రసార మార్గం దాని ప్రాముఖ్యత	
నాసికాకుహరం	వాయువును వడపోస్తుంది, దుమ్ము, ధూళి వేరవుతాయి.
స్వరపేటిక	స్వర తంత్రులుంటాయి, మాట్లాడటం, పాటలు పాడటం చేస్తాయి.
వాయునాళం	ఊపిరితిత్తుల వరకు గాలిని తీసుకెళ్లే మార్గం
వాయుకోశ గోణులు	వాయు మార్పిడి జరుగుతుంది, చాలా చిన్న ప్రమాణాలు.


పై పట్టికలోని సమాచారం ఆధారంగా కింది ప్రశ్నలకు సమాధానాలు రాయండి. (ఏఎస్- 4)

ఎ) పీల్చేగాలిలో దుమ్ము, ధూళి ఎక్కడ వడపోయబడతాయి?
బి) చక్కగా పాటలు పాడటానికి, మాట్లాడటానికి సహకరించే నిర్మాణం ఏది?
సి) వాయునాళానికి మరో పేరు?
డి) ఊపిరితిత్తులకు ప్రమాణాలు అని వేనినంటారు?


2. మానవునిలో శ్వాసక్రియ జరుగడానికి ఉపజిహ్వాక, పక్కటెముకలు, డయాఫ్రమ్ ఏవిధంగా సహకరిస్తాయో ఊహించి రాయండి? (ఏఎస్–2)
3. కిరణజన్య సంయోగక్రియ, శ్వాసక్రియకు మధ్య భేదాలు రాయండి? (ఏఎస్–1)
4. శ్వాసక్రియ ప్రాముఖ్యతను వివరిస్తూ మొక్కల్లో ఉన్న శ్వాసక్రియ యంత్రాంగాన్ని వివరించండి? (ఏఎస్–1)
5. వాయుగోణుల్లో శ్వాస వాయువుల మార్పిడికి వ్యాపన పద్ధతి ఎలా సహకరిస్తుం దో పట సహాయంతో వివరించండి? వాయుగోణు లు సక్రమంగా పనిచేయడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఏవి? (ఏఎస్–5)
6. కణశ్వాసక్రియ అంటే ఏమిటి? అది జరగడంలో కణంలోని ఏ భాగం ప్రముఖపాత్ర వహిస్తుంది? దానికి సంబంధించి నీకు తెలిసిన అంశాలు తెలపండి?
7. మానవుని వాయుప్రసార మార్గంలోని భాగాలు, వాటి విధులను వివరించండి? (ఏఎస్–1)

2 మార్కుల ప్రశ్నలు


1. కింది పటంలో బాణాలు సూచిస్తున్న భాగాలు గుర్తించండి? (ఏఎస్–5)



2. వాయుగోణులలో వాయువుల మార్పిడి విషయమై నీవు తెలుసుకున్న విషయాలు ఏవి? (ఏఎస్–2)
3. వాయుగత వేర్ల ఆవశ్యకతను తెలుపుతూ ఈ రకమైన వేళ్లు ఏ మొక్కలో గమనించారో తెల్పండి? (ఏఎస్–1)
4. మైటోకాండ్రియాను కణశక్త్యాగారం అని ఎందుకంటారు? మైటోకాండ్రియా నిర్మాణంలో ముడుతలుపడిన భాగం పేరు, దాని విధి తెల్పండి? (ఏఎస్1)
5. గుట్కా వాడకం, పొగాకు ఉత్పత్తుల వినియోగం ఆరోగ్యానికి ప్రమాదమని నీ బాధ్యతగా భావించి కొన్ని నినాదాలు రాయండి? (ఏఎస్–3)
6. ఊపిరితిత్తులకు సంబంధించిన వ్యాధులు, నివారణ చర్యల గురించి డాక్టర్‌ను ఎలాంటి ప్రశ్నలు అడుగుతావు? (ఏఎస్–2)
7. కింది పటంలో ఎ, బి స్థానంలో ఉండాల్సిన భాగాలేవి? (ఏఎస్–5)



8. ఏ వాయువు సున్నపునీరు రంగును పాలవలే తెల్లగా మారుస్తుంది? ఈ పరీక్షను ఏ సందర్భంలో ఉపయోగిస్తారు? (ఏఎస్–3)
9. కిణ్వనం లేదా పులియడం అనేది ఏ రకమైన శ్వాసక్రియగా నీవు భావిస్తావు? ఏవైనా రెండు ఉదాహరణలివ్వండి? (ఏఎస్–1)
10. క్లోరోఫిల్, హిమోగ్లోబిన్ మధ్య ఉండే అణువులు ఏవి? అవి ఏ విధంగా ఉపయోగపడతాయి? (ఏఎస్–1)
11. శ్వాసక్రియ విధానంలో డయాఫ్రమ్, పక్కటెముకల పాత్రను నీవు ఏ విధంగా అభినందిస్తావు? (ఏఎస్–6)
12. ఉపజిహ్వాక విధిని నీవు అతి ప్రధానమైనదిగా ఊహిస్తే అది సమంజసమేనని ఎలా సమర్థిస్తావు? (ఏఎస్–2)
13. పక్క పటంలోని రెండు పరీక్ష నాళికలలో ఏవి నింపబడి ఉన్నాయి?



1 మార్కు ప్రశ్నలు

1. లెవోయిజర్ తన ప్రయోగం ద్వారా విడిచే గాలిలో ఏ వాయువు ఉంటుందని తెలియజేశాడు? (ఏఎస్–1)
2. ఊపిరితిత్తుల క్రియాత్మక, నిర్మాణాత్మక ప్రమాణంగా దేనిని భావిస్తావు? (ఏఎస్–1)
3. స్వరపేటికను శబ్దపేటిక అనడాన్ని సమర్థిస్తూ వ్యాఖ్య రాయండి? (ఏఎస్–1)
4. రాత్రిపూట చెట్ల కింద పడుకోవద్దని పెద్దలు అంటుంటారు దానికి గల శాస్త్రీయ కారణం ఊహించి రాయండి? (ఏఎస్–2)
5. మానవ కండరాలలో ఏ ఆమ్లం చేరడం వల్ల అది కండర నొప్పికి దారి తీస్తుంది? (ఏఎస్–1)
6. అవాయు శ్వాసక్రియ ప్రయోగంలో వేడిచేసి చల్లార్చిన గ్లూకోజ్‌ను ఎందుకు ఉపయోగిస్తారు. ఊహించి తెల్పండి? (ఏఎస్–2)
7. శ్వాసక్రియ అనేది ఒక విధమైన దహనక్రియ అని ఏ శాస్త్రవేత్త పేర్కొన్నారు? (ఏఎస్–1)
8. శీతాకాలంలో చలికోటు వేసుకున్నప్పుడు వెచ్చగా ఉంటుంది? కారణం? (ఏఎస్–1)
9. మొక్కల్లో ఉండే పత్రాల్లో ముక్కు ఉంటుందని కౌశిక్ చెప్పాడు. మరి పత్రంలో ఉండే ఆ ముక్కు ఏమై ఉండవచ్చు? దాని గురించి రాయండి? (ఏఎస్–2)
10. ఆస్యకుహారం ఏ జీవిలో అదనపు శ్వాసావయవం? ఎందుకు? (ఏఎస్–1)
11. మాంగ్రూవ్ మొక్కలు దేని ద్వారా శ్వాసిస్తాయి? ఎందుకు? (ఏఎస్–1)

చొప్పదండి

ntnews.com ntkarimnagar.com

గోపాల్‌రావుపేట పీహెచ్‌సీలో ఉత్తమ సేవలు

■ వైద్యులను వేధించడం సరికాదు ■ ఎమ్మెల్యే బొడిగ శోభ


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బొడిగ శోభ

రామడుగు: మండలంలోని గుండిగోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్యులు ఉత్తమ సేవలందిస్తున్నారని ఎమ్మెల్యే బొడిగ శోభ పేర్కొన్నారు. రెండు రోజుల్లోగా వైద్యులు విధుల్లో చేరతారని ప్రకటించారు. సోమవారం గోపాల్‌రావుపేటలో ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడారు. ఇక్కడి వైద్యుల పని తీరుతో చికిత్స చేయించుకొనేందుకు చుట్టు పక్కల గ్రామాల ప్రజలు పెద్ద సంఖ్యలో వస్తున్నారని పేర్కొన్నారు. అంతేకాకుండా ప్రభుత్వం అమలు చేసిన కేసీఆర్ కిట్, ఇతర పథకాలతో ఆరోగ్య కేంద్రంలో ప్రసవాల సంఖ్య పెరిగిందన్నారు. ఇందుకు తగ్గట్లుగా కేంద్రానికి వచ్చే వారికి ఇబ్బందులు కలుగకుండా రూ.25 లక్షలతో అన్ని హంగులతో సౌకర్యాలు కల్పించామన్నారు. కొందరు ప్రజాప్రతినిధులు పనిగట్టుకొని వైద్యులను వేధిస్తున్నారని విమర్శించారు. ఈ పరిస్థితుల్లో ఇక్కడ పని చేయడానికి వైద్యులు ఇబ్బందులు పడుతున్నారనీ, కొంత మంది దీర్ఘకాలిక సెలవులపై వెళ్లిపోయారని తెలిపారు. ఆరోగ్య కేంద్రంలోని పరిస్థితిని జిల్లా వైద్యాధికారి దృష్టికి తీసుకెళ్లామనీ, వైద్యులు లేకపోతే రోగులు ఇబ్బంది పడుతారని వైద్యులను నియమించాలని కోరామన్నారు. రెండు రోజుల్లో గుండి గోపాల్‌రావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఇద్దరు మహిళా వైద్యులు విధుల్లో చేరనున్నారని పేర్కొన్నారు. వీరికి స్థానిక అధికారులు, నాయకులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు గాలన్న, ఎంపీపీ మార్కొండ కిష్టారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పూడూరి మణేమ్మ, వైస్‌చైర్మన్ కట్ల శంకర్, పార్టీ మండలాధ్యక్షుడు జూపాక కరుణాకర్, సర్పంచ్ దాసరి సత్తమ్మ, ఎంపీటీసీ దాసరి లక్ష్మి, నాయకులు శ్రీపాల్‌రెడ్డి, రాజేందర్‌రెడ్డి, అరుణ్‌కుమార్, మ్యాన మురళి, మల్లేశం, కార్యకర్తలు, పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలుపుతున్న ఎంపీపీ బాలాగౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి

ఉల్లాసంగా నూతన సంవత్సర వేడుకలు

గంగాధర: మండల కేంద్రంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఆనందోత్సాహాలతో జరుపుకున్నారు. ఎంపీపీ దూలం బాలాగౌడ్, టీఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్ ఎమ్మెల్యే శోభకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ఎస్ఐ స్వరూప్‌రాజ్ ఆధ్వర్యంలో పెట్రోలింగ్ నిర్వహించారు.

గంగాధర రూరల్: మండలంలోని గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. వివిధ గ్రామాల ప్రజాప్రతినిధుల, నాయకులు, టీఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే బొడిగ శోభను కలిసి శుభాకాంక్షలు తెలిపారు. టిఆర్ఎస్వీ జిల్లా కోఆర్డినేటర్ ద్యావ మధుసూదన్‌రెడ్డి, గంగాధర మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ రేండ్ల పద్మ, వైస్ చైర్మన్ నజీర్, పార్టీ మండలాధ్యక్షుడు గుజ్జుల బాపురెడ్డి, నాయకులు రేండ్ల రాజిరెడ్డి, గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, నాయకులు పాల్గొన్నారు. మల్లాపూర్ చర్చిలో కొలెపాక వినోద్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, కొలెపాక స్వామి పాల్గొన్నారు.

ఘనంగా పడిపూజ మహోత్సవం

గంగాధర: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో సోమవారం పడిపూజ మహోత్సవం ఘనంగా నిర్వహించారు. 18మెట్లకు వివిధ రకాల పూలు, పండ్లతో అలంకరించి అభిషేకాలు నిర్వహించారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ వైద రామానుజం, ఉప సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడ్లు రమేశ్, దీక్షాపరులు పాల్గొన్నారు.

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండల కేంద్రంలో మరిమడ్ల రాజిరెడ్డి నివాసగృహంలో గొల్లపల్లి శ్రావణ్ గురుస్వామి ఆధ్వర్యంలో ఘనంగా పడిపూజ మహోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో అయ్యప్ప స్వాములు, మహిళలు పాల్గొన్నారు.


గంగాధర: పడిపూజ చేస్తున్న గురుస్వాములు

ముగ్గుల పోటీలు

రామడుగు: నూతన సంవత్సరం సందర్భంగా రాంచంద్రాపూర్‌లో సర్పంచ్ ఏడవెల్లి మల్లేశం ఆధ్వర్యంలో సోమవారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. అనంతరం అందంగా ముగ్గులు వేసిన యువతులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ చాడ ప్రభాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్డీవో ప్రత్యేక పూజలు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: మండల కేంద్రంలోని అయ్యప్ప ఆలయంలో మంథని ఆర్డీవో, పెద్దపల్లి జిల్లా ఇన్‌చార్జి డీఆర్‌వో బైరం పద్మయ్య ప్రత్యేక పూజలు చేశారు. గొల్లపల్లి శ్రావణ్ గురుస్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పడిపూజలో కన్నెస్వాములు పడిముట్టించారు. అనంతరం ఆర్డీవో స్వాములకు భిక్ష నిర్వహించారు. కార్యక్రమంలో జడ్పీసభ్యుడు ఇప్పనపల్లి సాంబయ్య, దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.


ప్రత్యేక పూజలు చేస్తున్న ఆర్డీవో

అంధుల పాఠశాలలో దుప్పట్ల పంపిణీ


దుప్పట్లు పంపిణీ చేస్తున్న వీర్ల నర్సింగరావు

కొత్తపల్లి: రామడుగు మండలం వెలిచాల గ్రామానికి చెందిన సరస్వతీ హైస్కూల్ విద్యార్థులు కొత్తపల్లి మండలం రేకుర్తి గ్రామంలోని అంధుల పాఠశాలలో 60 మంది అంధ విద్యార్థులకు దుప్పట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ వీర్ల నర్సింగరావు, ఎంపీటీసీ బండపెల్లి యాదగిరి మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ సమాజ శ్రేయస్సు కోసం పాటుపడాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు గ్రామంలో విరాళాలు సేకరించి దుప్పట్లు కొనుగోలు చేసి పంపిణీ చేయడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు ఉప్పుల శ్రీనివాస్, కోకరస్పాండెంట్ ఉప్పుల సత్యం, రేకుర్తి సర్పంచ్ నందెల్లి పద్మప్రకాశ్, ఎల్ఐసీడీవో వీర్ల హన్మంతరావు, సామాజిక సేవకులు కల్లెపల్లి పర్శరాం, మల్లేశం, వంగ ప్రభాకర్, గాదె నర్సయ్య, యూత్ సభ్యులు పాల్గొన్నారు.

వన భోజనాలు

కొత్తపల్లి: మండలంలోని రేకుర్తి శివారులో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో శ్రీనిధి చిట్‌ఫండ్స్ వెంకటరమణారెడ్డి సహకారంతో వనభోజనాలు నిర్వహించారు. ఆర్‌బీవీఆర్‌ఆర్ ప్రతినిధులు, అధ్యక్షుడు ముద్దసాని లక్ష్మారెడ్డి, పింగిలి రవీందర్ రెడ్డి, నరహరి జగ్గారెడ్డి, చాడ రవీందర్ రెడ్డి, రాధాకృష్ణరెడ్డి, కేశవరెడ్డి, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, రాజిరెడ్డి, మంజూల రెడ్డి, పద్మరెడ్డి, రాణి రెడ్డి, రమారెడ్డి, వనజారెడ్డితో పాటు 41 మంది సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలు సంతోషంగా గడపాలి

- ఎమ్మెల్యే బొడిగ శోభ
- ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

గంగాధర రూరల్: కొత్త సంవత్సరంలో నియోజకవర్గంలోని ప్రజలు సంతోషంగా గడపాలని ఎమ్మెల్యే బొడిగ శోభ ఆకాంక్షించారు. మండలంలోని బూరుగుపల్లిలో సోమవారం నిర్వహించిన నూతన సంవత్సర వేడుకలకు ఆమె హాజరై కేక్ కట్ చేశారు. అనంతరం ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు సాగి మహిపాల్‌రావు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గడ్డం స్వామి, రైతు సెల్ మండల ఉపాధ్యక్షుడు బొమ్మకంటి మోహన్‌రెడ్డి, టీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు తడగొండ అజయ్, నాయకులు పాల్గొన్నారు.

కొత్తపల్లి: రేకుర్తి గ్రామంలో కాంగ్రెస్ నాయకుడు బాలబద్రి శంకర్ ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ గౌడ్ హాజరై కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో జక్కుల మల్లేశం, చాంద్, అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.


గంగాధరరూరల్: కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే బొడిగ శోభ

గంగాధర: మండల కేంద్రంలో మండల మున్నూరు కాపు యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో మున్నూరుకాపు యూత్ నియోజకవర్గ అధ్యక్షుడు బేతి గంగాధర్, జేఏసీ నియోజకవర్గ అధ్యక్షుడు కోల లింగారెడ్డి, విద్యార్థి విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు వైద భరత్, మండల యూత్ అధ్యక్షుడు జంగిలి మహేందర్, ,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.


కొత్తపల్లి: కేక్ కట్ చేస్తున్న మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్


గంగాధర: కేకట్ కట్ చేస్తున్న నాయకులు

పోలీసుల విస్తృత తనిఖీలు

మానకొండూర్ రూరల్: నూతన సంవత్సర వేడుకలు పురస్కరించుకొని మండల కేంద్రంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ఉండేందుకు కరీంనగర్ సీపీ కమాలాసన్‌రెడ్డి ఆదేశాల మేరకు ఆదివారం రాత్రి పోలీసులు డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించారు. అన్నారం, శ్రీనివాస్‌నగర్, కరీంనగర్, మానకొండూర్ పల్లెమీద మీదుగా వెళ్లే వాహనదారులను తనిఖీ చేశారు. వాహనదారులకు బ్రీత్ అనలైజర్‌తో పరీక్షించి ఐదుగురిపై కేసు నమోదు చేసినట్లు మానకొండూర్ సీఐ బిల్లా కోటేశ్వర్ తెలిపారు.

13మందిపై కేసులు

చొప్పదండి,నమస్తేతెలంగాణ: 2017 సంవత్సర వీడ్కోలు వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడిపే వారిపై పోలీసులు కన్నెర్ర జేశారు. వేడుకల్లో మద్యం తాగి వాహనాలు నడిపిన 13మందిపై కేసు నమోదు చేసినట్లు సీఐ రమేష్, ఎస్ఐ చంద్రశేఖర్ తెలిపారు. చొప్పదండి, రామడుగు, గంగాధర మండలాల్లో పలు గ్రామాల్లో సీఐ ఐదుగురిపై, చొప్పదండిలోని తెలంగాణ చౌరస్తావద్ద ఎస్ఐ చంద్రశేఖర్ ఎనిమిది మందిపై డ్రంక్అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేశారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

కొడిమ్యాల: మండలంలోని చెప్యాలకు చెందిన వడ్లకొండ లచ్చయ్య ఇల్లు షార్ట్ సర్క్యూట్‌తో ఆదివారం తెల్లవారు జామున దగ్ధం కాగా సోమవారం టీఆర్ఎస్ రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షుడు సుంకె రవిశంకర్ ఆధ్వర్యంలో రవిశంకర్ సోదర సేన సభ్యులు రూ. 5 వేల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా రవిశంకర్ మాట్లాడుతూ కరీంనగర్ ఎంపీ బోయినపల్లి వినోద్‌కుమార్ దృష్టికి తీసుకెళ్లి లచ్చయ్య కుటుంబాన్ని ఆదుకుంటామన్నారు. కొడిమ్యాల ఉపసర్పంచ్ నసిరొద్దీన్, మాజీ సర్పంచ్ లింగాగౌడ్, అంజయ్య, పులి వెంకటేశం, షకూర్, మొగిలిపాలెం శ్రీనివాస్ తదితరులున్నారు. అనంతరం మండలంలోని నల్లగొండ శ్రీ లక్ష్మీ నృసింహస్వామిని రవిశంకర్ దర్శించుకోగా అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి శాలువతో సన్మానించారు.


దేవవ్వకు నగదు అందజేస్తున్న రవిశంకర్

భవన నిర్మాణ కార్మిక సంఘం బోర్డు ఆవిష్కరణ


సంఘం బోర్డును ఆవిష్కరిస్తున్న కార్మికులు

గన్నేరువరం రూరల్: మండలంలోని జంగపెల్లి గ్రామంలోని బస్‌స్టాండ్ కూడలిలో మండల భవన నిర్మాణ కార్మిక సంఘం అధ్యక్షుడు బోయిని సమ్మయ్య ఆధ్వర్యంలో సంఘం నూతన బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం గ్రామ అధ్యక్షుడు మల్లేశం, లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులు చొక్కల రవి, బండి తిరుపతి, ప్రభాకర్, రాజు, మల్లేశం, వెంకటి, రాజయ్య, కొమురయ్య, మల్లేశం, వెంకటేశ్, మల్లయ్య, శ్రీను, రవి, కార్మికులు పాల్గొన్నారు.





తిమ్మాపూర్: ఎస్ఐకి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ప్రజాప్రతినిధులు గన్నేరువరం: ఎస్ఐ వంశీకృష్ణకు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

ఎస్ఐని కలిసిన ప్రజాప్రతినిధులు, నాయకులు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మండలంలోని పలు గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు, ప్రజా ప్రతినిధులు సోమవారం పోలీస్ స్టేషన్‌లో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎస్ఐ వెంకటేశ్వర్లును కలిసి పుష్పగుచ్చం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐని కలిసిన వారిలో పలు పార్టీల నాయకులు, ప్రజాప్రతినిధులు ఉన్నారు.

గన్నేరువరం: మండలంలోని కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, బీజేపీ కిసాన్ మోర్చా కార్యవర్గ సభ్యుడు నగునూరి శంకర్, యువజన సంఘాల అధ్యక్షుడు గూడూరి సురేశ్, తెలంగాణ ఆటో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బుర్ర కోటేశ్వర్ గౌడ్, నక్క దామోదర్ సోమవారం పోలీస్ స్టేషన్‌లో నూతన బాధ్యతలు చేపట్టిన ఎస్ఐ వంశీకృష్ణను కలిసి పుష్పగుచ్ఛాలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్ఐ వంశీకృష్ణ మాట్లాడుతూ మండలంలో శాంతి భద్రత పరిరక్షణకే ప్రాధాన్యతమిస్తామన్నారు. అన్ని గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు చేసేందుకు ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రజలు, నాయకులతో కలిసి మాట్లాడుతామన్నారు. ఎస్ఐని కలిసిన వారిలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు కటుకం తిరుపతి, అనంతరెడ్డి, దేవయ్య, పురంశెట్టి బాలయ్య, బీజేపీ గ్రామ శాఖ అధ్యక్షుడు జాలి శ్రీనివాస్‌రెడ్డి, గడ్డం సుమిత్‌రెడ్డి, యువజన సంఘాల నాయకులు, తదితరులు ఉన్నారు.

ఉప ఎన్నికల్లో రెండు నామినేషన్లు

గంగాధర: మండలంలో జరగనున్న ఎంపీటీసీ ఉప ఎన్నికలకు సోమవారం రెండు నామినేషన్లు వేశారు. గంగాధర ఎంపీటీసీ స్థానానికి ఎంపీటీసీ సభ్యుడు దివంగత పెరుక మల్లారెడ్డి కుమారుడు పెరుక శ్రావణ్, ఆచంపల్లి ఎంపీటీసీకి టీడీపీ నుంచి సత్యం నామినేషన్లను ఎన్నికల రిటర్నింగ్ అధికారి శ్రీనివాస్‌రెడ్డికి సమర్పించారు. బీజేపీ రాష్ట్ర నాయకుడు గుజ్జుల రామకృష్ణారెడ్డి, జిల్లా అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు కొరివి వేణుగోపాల్, మీస అర్జున్‌రావు, తూం నారాయణ, పొన్నం పర్శరాములుగౌడ్, కోల అశోక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు ప్రవీణ్‌రావు, ఎట్టపు కనకయ్య, మునీందర్, గడ్డం ఎల్లయ్య, టీడీపీ నాయకులు వైద భూపతి, ఎండీ తాజోద్దీన్, శివరామకృష్ణ, సుధాకర్, మల్కాపురం రాజేశం, కిషన్‌రెడ్డి, వేణు గోపాల్ పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత

మల్యాల : మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘంలో ఖాతాదారుడు మ్యాకల భూమయ్య ట్రాక్టర్ ప్రమాదంలో మృతి చెందగా, బాధిత కుటుంబ సభ్యులకు పరిహారం అందజేశారు. వివరాలకు వెళ్తే.. మల్యాల గ్రామానికి చెందిన మ్యాకల భూమయ్య మండల కేంద్రంలోని ప్రాథమిక సహకార సంఘం పరిధిలో వ్యవసాయ రుణం పొందాడు. ఈ క్రమంలో ట్రాక్టర్ ప్రమాదంలో భూమయ్య మృతి చెందగా, ఖాతాదారుడి కుటుంబ సభ్యులకు బీమా పరిహారం కింద రూ.లక్ష చెక్కును బాధితుడి భార్య రాజవ్వకు సోమవారం అందజేశారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం చైర్మన్ అడువాల సురేశ్, కేడీసీసీ బ్యాంకు మేనేజర్ ఎం శ్రీలక్ష్మి, ఫీల్డ్ ఆఫీసర్ రాజిరెడ్డి, సీఈవో గోవర్దన్, రామేశ్వర్, సత్యనారాయణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీరు విడుదల చేయాలని రాస్తారోకో

చొప్పదండి,నమస్తేతెలంగాణ: ఎస్సారెస్పీ డీ-87 కెనాల్‌కు నీటిని విడుదల చేయాలని కోరుతూ మండల కేంద్రంలోని ఋూస్నీ విద్యాలయం సమీపంలో రాష్ట్ర రహదారిపై చొప్పదండి, కొలిమికుంట గ్రామాలకు చెందిన రైతులు రాస్తారోకో చేశారు. ఈ విషయం తెలుసుకున్న ఎస్ఐ చంద్రశేఖర్ రైతుల సమస్యలను తెలుసుకొని సంబంధిత ఎస్సారెస్పీ అధికారులతో మాట్లాడారు. రెండు రోజుల్లో చివరి ఆయకట్టు వరకు నీరు అందేవిధంగా విడుదల చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. అనంతరం నీటి విడుదల సమస్యపై రైతులు ఎంపీపీ గుర్రం భూమారెడ్డి దృష్టికి తీసుకుపోగా రెండు రోజుల్లో నీటిని విడుదల చేపించేలా చూస్తానని రైతులకు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో రైతులు, వివిధ పార్టీల నాయకులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న ఎస్ఐ

నూతన కార్యవర్గాల ఏర్పాటు

మల్యాల : మండలంలోని రామన్నపేట, రాంపూర్, ముత్యంపేట గ్రామాల్లో పలు కుల సంఘాల సభ్యులు నూతన కార్యవర్గాలను ఏర్పాటు చేశారు. చైతన్య సంఘం రామన్నపేటలో కాటిపెల్లి నర్సింహ రెడ్డి, సామ భగవంతం, పన్నాల ధశరథం, నల్ల నర్సింహ రెడ్డి, రాంపూర్‌లోని ఆదర్శ కాపు సంఘంలో క్యాతం విష్ణువర్దన్ రెడ్డి, రిక్కల తిరుపతి రెడ్డి, వాటిక పర్శురాం, జోగినపెల్లి రాంరెడ్డి, గడ్డం బాపురెడ్డి, క్యాతం హన్మంతు, ముత్యంపేటలోని రెడ్డి సంఘంలో సంత శ్రీధర్ రెడ్డి, సందిరెడ్డి రవి, నేళ్ల లింగారెడ్డి, కాటిపెల్లి స్వామి నూతన కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయ్యారు. నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను సంఘ సభ్యులు అభినందించి స్వీట్లు పంపిణీ చేశారు.






సీఎం కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న డిప్యూటీ సీఎంలు మహమూద్ అలీ, కడియం శ్రీహరి, డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి, మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

సీఎంకు శుభాకాంక్షల వెల్లువ

నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ప్రగతి భవన్‌లో సోమవారం పలువురు ప్రముఖులు, ప్రజాప్రతినిధులు, అధికారులు ముఖ్యమంత్రి చంద్రశేఖర్‌రావును కలిశారు. పూల బొకేలు అందించి శుభాకాంక్షలు తెలిపారు.




మంత్రులు పోచారం శ్రీనివాస్‌రెడ్డి, మహేందర్‌రెడ్డి ..



సీఎంను కలిసిన హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి, ఎమ్మెల్సీ శ్రీనివాస్‌రెడ్డి, ఖనిజ వనరుల అభివృద్ధి సంస్థ చైర్మన్ శేరి సుభాష్‌రెడ్డి, మిషన్ భగీరథ వైస్ చైర్మన్ వేముల ప్రశాంత్‌రెడ్డి తదితరులు



మంత్రి లక్ష్మారెడ్డి



ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు నిరంజన్‌రెడ్డి



చీఫ్ సెక్రెటరీ ఎస్పీ సింగ్



ప్రగతి భవన్‌లో అభివాదం చేస్తున్న సీఎం కేసీఆర్



'24గంటలు' సక్సెస్

- వ్యవసాయానికి 24గంటల విద్యుత్ సరఫరా
- అధికారికంగా విజయవంతం
- పర్యవేక్షిస్తున్న అధికారులు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు
- సీఎం కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకాలు

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

కరీంనగర్ ఉమ్మడి జిల్లాలో డిసెంబర్ 29 నుంచే వ్యవసాయానికి నిరంతర విద్యుత్తు సరఫరా విజయవంతంగా కొనసాగుతున్నది. ఆ రోజు తెల్లవారు జాము 4.00 గంటల నుంచి రైతులకు అందుబాటులోకి వచ్చింది. సరఫరాలో ఏవైనా ఇబ్బందులు ఎదురైతే పరిష్కరించుకునేందుకు వీలుగా మూడు రోజుల ముందు నుంచే సరఫరా చేయాలని ప్రభుత్వం అధికారులను ఆదేశించింది. ఈ మూడు రోజులు ఎలాంటి ఇబ్బందులూ ఎదురు కాకపోవడంతో సోమవారం నుంచి అధికారికంగా సరఫరా చేస్తున్నారు. గత వానాకాలం సీజన్‌లో జూలై 18 నుంచి నవంబర్ నెలాఖరు వరకు నిరంతర సరఫరా చేసిన అనుభవం ఉమ్మడి జిల్లా అధికారులకు ఎంతో ఉపయోగ పడిందని ఎన్పీడీసీఎస్ కరీంనగర్ సర్కిల్ ఎస్ఈ మాధవ రావు అభిప్రాయపడ్డారు.

హర్షం వ్యక్తం చేస్తున్న అన్నదాతలు

రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలులోకి తెచ్చింది. అందులో భాగంగా వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరా చేస్తోంది. గత ప్రభుత్వ హయాంలో ఎన్నో విద్యుత్ సంక్షోభాలను ఎదుర్కొన్న రైతులకు ప్రస్తుతం ఎప్పుడు అవసరం ఉంటే అప్పుడే విద్యుత్‌ను వాడుకునే అవకాశం రావడంతో ఎంతో సంతోషిస్తున్నారు. విద్యుత్ కోతలు అమలులో ఉన్న సమయంలో రాత్రనకా పగలనకా పొలాల వద్దనే పడిగాపులు పడిన రైతులు ఎందరో విద్యుత్ షాక్‌లు, పాము కాట్లకు బలైపోయారు. అప్పటి చీకటి రోజులు ప్రస్తుతం గుర్తు చేసుకుంటున్నారు. ఇందుకు భిన్నంగా ఇప్పుడు శాశ్వత నిరంతర విద్యుత్ పొందుతుండడంతో రైతుల సంతోషానికి అవధులు లేకుండా పోతున్నాయి. ఈ నేపథ్యంలో రైతులు, రైతు సమన్వయ సమితులు, మార్కెట్ కమిటీల ప్రతినిధులు సంబరాలు చేసుకుంటున్నారు. సీఎం కేసీఆర్ తమకు ఇచ్చిన హామీని కూడా నెరవేర్చుతున్నారని ఆయన చిత్రపటాలకు గ్రామ గ్రామాన క్షీరాభిషేకాలు చేస్తున్నారు. అందులో భాగంగా సోమవారం కరీంనగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సంబరాలు చేసుకున్నారు.



శంకరపట్నం: కేశవపట్నంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న రైతులు, నాయకులు

పర్యవేక్షిస్తున్న విద్యుత్ అధికారులు

నిరంతర విద్యుత్ సరఫరాలో ఎలాంటి సమస్యలు ఉత్పన్నమైనా వెంటనే పరిష్కరించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. గతేడాది వానా కాలం సీజన్‌లో ప్రయోగాత్మకంగా నిరంతర విద్యుత్‌ను సరఫరా చేసిన అనుభవం ఇపుడు శాశ్వత నిరంతర విద్యుత్తు సరఫరాలో ఉపయోగపడుతోందని అధికారులు చెబుతున్నారు. గత వానా కాలం సీజన్‌లో రోజుకు 16 మిలియన్ యూనిట్లు విద్యుత్ వినియోగం జరిగినా ఎక్కడా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా సరఫరా చేయగలిగారు. ప్రస్తుతం మూడు రోజులుగా జరుగుతున్న నిరంతర విద్యుత్తు సరఫరాలో 15.8 మిలియన్ యూనిట్ల వినియోగం దాటడం లేదని అధికారులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఉమ్మడి జిల్లా పరిధిలో ప్రస్తుతం ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిరంతర విద్యుత్ సరఫరా చేయగలుగుతున్నామని ఎస్ఈ మాధవరావు స్పష్టం చేశారు. ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే స్థానికంగా ఉండే తమ అధికారుల దృష్టికి తీసుకువెళ్లాలని ఆయన రైతులను కోరుతున్నారు.



మల్లాపూర్‌లో..

రైతుల బాధలు తెలిసిన సీఎం



రైతుల బాధలు తెలిసిన వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్. అందువల్లనే రైతుల పక్షాన నిలిచి ఎక్కువ ప్రాధాన్యత ఇస్తున్నారు. రైతుల కోసం మన రాష్ట్రంలో ఉన్న పథకాలు మరెక్కడా ఏ ప్రభుత్వమూ చేపట్టడం లేదు. మాలాంటి రైతులందరూ ముఖ్యమంత్రికి రుణపడి ఉంటారు.

- చిలుక నర్సింహారెడ్డి, రైతు

ఉచిత విద్యుత్ సాహస నిర్ణయం



రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ సరఫరా చేసేందుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చాలా సాహసమైంది. ఈ విషయమై ఇతర రాష్ట్ర ప్రభుత్వాలు కూడా తెలంగాణ వైపు చూస్తున్నాయి. గత 57 ఏళ్ల కాలంలో ఏనాడూ ఏ ప్రభుత్వాలు ఇలాంటి పథకాలు రైతుల కోసం పెట్టలేదు.

- అంచె మల్లారెడ్డి, రైతు

సీఎంకు రుణపడి ఉంటాం



రైతులకు 24 గంటలపాటు ఉచిత విద్యుత్ సరఫరా చేయడం వల్ల ఎంతో పయోగంగా ఉంటుంది. ఇంత మంచి నిర్ణయం తీసుకున్నందుకు మేమంతా ముఖ్యమంత్రికి రుణపడి ఉంటాం. కరెంటును అందుబాటులోకి తెచ్చినట్లుగా నీటిని పూర్తి స్థాయిలో అందిస్తే ఏడాదికి మూడు పంటలు తీసే అవకాశం ఉంటుంది.

- శేఖర్ రెడ్డి, రైతు

కరెంటు కష్టాలు తొలిగినట్లే..



ఇన్నేళ్లుగా కరెంటు కోసం కష్టపడ్డం. తెలంగాణ వచ్చినంక మా బతుకులు మారుతున్నయి. రోజంతా కరెంటు ఇస్తానన్న కేసీఆర్ మాటలు రైతుల్లో సంతోషాన్ని నింపుతున్నయి. రైతు బిడ్డ కేసీఆర్‌కు కృతజ్ఞతలు.

-గోపాల్‌రావు, గంభీరావుపేట

చాలా సంతోషంగా ఉంది



రెండు పంటలకు పెట్టుబడి అందించనున్న సర్కారు మళ్లీ 24 గంటలు కరెంటు ఇస్తామనడంతో సంతోషంగా ఉంది. కేసీఆర్ తీసుకుంటున్న నిర్ణయాలు అన్ని బాగున్నాయి. తెలంగాణలో మాకు మంచి రోజులు వస్తున్నాయ్.

-ఉప్పల పెద్దనర్సయ్య, వీర్నపల్లి

రైతులకు ఎంతో మేలు



వ్యవసాయానికి 24 గంటల కరెంటియ్యడంతో మాలాంటి రైతులకు ఎంతో మేలు జరుగుతది. రైతులు ఏ టైంకన్నా బావి కాడికెళ్లి, కరెంట్ మోటర్ పెట్టుకోవచ్చు. రోజంతా కరెంట్ ఉండడంతో బావిలో నీళ్లున్నప్పుడే మోటార్ ఆన్ చేసి పొలానికి నీళ్లు పారించవచ్చు.

-ఒరుగల పెద్ద ఎల్లయ్య రైతు, బొమ్మారెడ్డిపల్లి- ధర్మారం

24 గంటల విద్యుత్ హర్షనీయం



ప్రభుత్వం వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ ఇవ్వడం హర్షణీయం. దేశంలో ఎక్కడా లేని విధంగా ప్రభుత్వం రైతుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు అమలు చేస్తోంది. ముఖ్యమంత్రి కే. చంద్రశేఖర్‌రావు స్వయనా రైతు కావడం వల్లే, రైతులకు కష్టాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నారు. రైతులు విద్యుత్‌ను పొదుపుగా వాడుకోవాలి.

- ఇనుకొండ మోహన్‌రెడ్డి, మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షుడు, పెగడపల్లి

ఇన్నాళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నాం



తెలంగాణ ప్రభుత్వం నిరంతరంగా కరెంట్ ఇస్తుండడం అభినందనీయం. ముఖ్యమంత్రి రైతుల కష్టాలను తెలుసుకుని దానికనుగుణంగా చర్యలు చేపడుతున్నారు. 24 గంటలు కరెంట్‌తో పొలం వద్దకు ఎప్పుడైనా వెళ్లి కరెంట్ పెట్టుకోవచ్చు. రాత్రిళ్లు పొలం వద్దకు ఇన్నాళ్లు ఎన్నో కష్టాలు ఎదుర్కొన్నం.

బర్ల గంగాధర్ రైతు, లక్ష్మీదేవిపల్లి, సారంగాపూర్

రాత్రి బాధలు తప్పుతయ్



మన తెలంగాణ ప్రభుత్వం 24 గంటల కరెంట్ ఇచ్చి మంచి పని చేసింది. ఇక నుంచి రాత్రి సమయంలో వ్యవసాయ బావుల వద్దకు వెళ్లే బాధలు తప్పుతయ్. రాత్రి పూట కరెంట్ మోటార్ల వద్దకు రైతులు వెళ్లినప్పుడు ఎన్నో బాధలు ఉండేవి. అప్పుడు వ్యవసాయ బావుల కింద పంటలు పండించుకునుడు ఎంతో ఇబ్బంది ఉండేది. కానీ ఇప్పుడు మన ప్రభుత్వ ఆ బాధలను తీర్చడం ఎంతో ఆనందం.

- భూక్యా రాజేశం నాయక్ రైతు, కొత్తపల్లి, ధర్మారం

విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోవాలి

- నిన్నటి నుంచే సాగుకు 24 గంటల కరెంట్
- అన్నదాతలు వృథా చేయద్దు
- ట్రాన్స్ కో డీఈ దాసరి తిరుపతి

హుజూరాబాద్ రూరల్: అన్నదాతకు ఆర్థిక పరిపుష్టిని చేకూర్చే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మ కంగా అమలు చేస్తున్న వ్యవసాయానికి 24 గంటల కరెంట్ సరఫరాను రైతులు సద్వినియోగం చేసుకోవా లని ట్రాన్స్‌కో డీఈ దాసరి తిరుపతి సూ చించారు. వ్యవసాయానికి 24 గంటల విద్యుత్ సో మవారం నుంచి డివిజన్‌లో పూర్తి స్థాయిలో అధికారికంగా ప్రారం భమైందని తెలిపారు. సోమవారం కేసీ క్యాంపులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. వ్యవసాయనికి ఉచితంగా 24 గంటలు సరఫరా ఇవ్వడానికి ప్రభుత్వం అదనంగా నిధులు కేటా యించిందన్నారు. దీనిలో భాగంగా డివిజన్ పరిధిలోని వీణవంక మండలం పోతిరెడ్డిపల్లిలో, భీమదేవరపల్లి మండలంలోని వంగరలో 33/ 11కేవీ సబ్‌స్టేషన్లు నిర్మించామని చెప్పారు. కేసీ క్యాంపులోని 220కేవీ సబ్ స్టేషన్ నిర్మాణ పనులు పూర్తికాగా, డిసెంబర్ 28న ప్రా రంభించామన్నారు. 24గంటల విద్యుత్ సరఫరాకు ఎలాంటి సమస్యలు రాకుండా ముందస్తుగానే అన్ని ప నులు పూర్తి చేసినట్లు ఆయన తెలిపారు. రైతులు విద్యు త్‌ను పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఆటోస్టార్టర్లను తొలగించాలని సూచించారు. ఆయన వెంట ట్రాన్స్‌కో సిబ్బంది ఉన్నారు.


మాట్లాడుతున్న డీఈ తిరుపతి

‘ఆదర్శ’లో కామన్ మెనూపై హర్షం

వీణవంక: రాష్ట్రంలోని తెలంగాణ ఆదర్శ పాఠశాలలో చదువుచున్న బాలికలకు వైవిధ్యంగా పోషక విలువలతో కూడిన నూతన కామన్ మెనూను ప్రకటించడం పై తెలంగాణ ఆదర్శ పాఠశాలల ప్రిన్సిపాల్స్ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు డా.వేణు గోపాల్‌రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. అదే విధంగా పాఠశాలల్లోని బాలికలకు వ్యక్తి గత ఆరోగ్య కిట్లను అందించడం అభినందనీయమన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలతో విద్యార్థులు సంతోషంగా ఉన్నారని చెప్పారు. మున్ముందు మరిన్ని పథకాలు ప్రవేశపెట్టి పాఠశాలల పటిష్టానికి చర్యలు తీసుకోవాలని ఆకాంక్షించారు. కాగా నూతన పథకాలను ప్రవేశపెట్టిన సీఎం కేసీఆర్‌కు, ఉపముఖ్యమంత్రి, విద్యాశాఖ మంత్రి కడియం శ్రీహరి ,ఆర్థికశాఖ మంత్రి ఈటల రాజేందర్ తదితరులకు వేణుగోపాల్ కృతజ్ఞతలు తెలిపారు.

కాంగ్రెస్ ఎస్సీ సెల్ నూతన కమిటీ

జమ్మికుంట: జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షు డు ఉప్పరి రవి హుజూరాబాద్ నియోజకవర్గా నికి చెందిన కాగిత శ్రీనివాస్‌ను ఎస్సీ సెల్ జిల్లా కన్వీనర్‌గా, బిట్ల తిరుపతిని ఎస్సీ సెల్ కమిటీ జిల్లా కార్యదర్శిగా, మేకల రాంచంద ర్‌ను ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా నియ మిస్తూ సోమవారం ఉత్తర్వులు జారీ చేయగా, నియామక పత్రాలను టీపీసీసీ అధికార ప్రతి నిధి తుమ్మేటి సమ్మిరెడ్డి అందజేశారు. ఈ సం దర్భంగా నూతనంగా నియమితులనై నాయ కులు మాట్లాడుతూ.. తమను నియమించిన, నియామకానికి సహకరించిన నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కాగా, కొత్త గా నియమితులైన నాయకులకు పలువురు అభి నందనలు తెలిపారు.

ఉపాధ్యక్షుడిగా రామచందర్ నియామకం



హుజూరాబాద్ రూరల్: డీసీసీ ఎస్సీసెల్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మేకల రామందచర్‌ను నియ మిస్తూ జిల్లా ఎస్సీసెల్ అధ్యక్షుడు ఉప్పర రవి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరుకు ఉత్తర్వ్యులను టీపీసీసీ ఆధికార ప్రతినిధి తుమ్మేటి సమ్మిరెడ్డి రాంచందర్‌కు అందజేశారు. ఈ సందర్భంగా తన నియామకానికి సహకరించి న ఎస్సీసేల్ రాష్ట్ర అద్యక్షుడు ఆరెపెల్లి మో హన్, డీసీసీ అధ్యక్షుడు కటకం మృత్యుంజ యం, మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్,డీసీసీ ఎస్సీసెల్ జిల్లా అధ్యక్షుడు ఉప్పర రవి, టీపీసీసీ అధికార ప్రతి నిధి తుమ్మేటి సమ్మిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపా ధ్యక్షుడు సొల్లు బాబు, కౌ న్సిలర్ ఇలాసా గరం సుమత-శ్రీనివాస్ కు ఆయన కృతజ్ఞ తలు తెలిపారు. పార్టీ బలోపే తానికి కృషి చేస్తానని చెప్పారు.

అవగాహన ర్యాలీ

రాయికల్ : రాయికల్ మండలం రామాజీపే ట్‌లో ఎన్‌సీసీ వలంటీర్లు పచ్చదనం పరిశు భ్రతపై సోమవారం అవగాహన ర్యాలీ తీశారు . జగిత్యాలకు చెందిన రామకృష్ణ డిగ్రీ కళాశాల విద్యార్థులు రామాజీపేట్‌లో నిర్వహిస్తున్న ఎన్‌సిసి శిభిరం ఐదవ రోజున గ్రామస్తులకు పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించి చెట్ల పెంపకం వాటిని సంరక్షించాల్సిన ఆవశ్య కతను వివరించారు. చెట్లే మానవాళికి జీవనా ధారమని మొక్కలు పెంచడంపై నిర్లక్ష్యం చే యొద్దన్నారు. అనంతరం గ్రామంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఇందులో భాగంగా వీధులను శుభ్రం చేశారు.

నూతన వత్సర క్యాలెండర్ ఆవిష్కరణ


క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న మేనేజర్ సాయికిరణ్

గన్నేరువరం: మండల కేంద్రం లోని ఇండియన్ బ్యాంకులో సోమ వారం మేనేజర్ సాయికిరణ్ నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఆవిష్కరిం చారు. ఈ కార్యక్రమంలో బూర రామకృష్ణ, రవీందర్, నాగార్జునా చారి, ఏబీఎం,తెల్ల సంతోశ్, గంట గౌతమ్, ఖాసింపేట బిజినెస్ కర స్పాండెంట్ బుర్ర సంపత్‌కుమార్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గౌడ సంఘం అల్లునూర్ గ్రామ కమిటీ

తిమ్మాపూర్ రూరల్: తెలంగాణ గౌడ సం ఘం అల్గునూర్ గ్రామ కమిటీని సోమ వారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా బుర్ర సురేందర్‌గౌడ్, ఉపాధ్యక్షులుగా ముంజ శ్రీకాంత్, నేరెళ్ల శ్రీనివాస్, ప్ర ధాన కార్యదర్శిగా ముంజ ప్రశాంత్, బుర్ర అని ల్, గౌరవ అధ్యక్షుడిగా పడాల రమేశ్‌గౌడ్, కార్యదర్శులుగా కోశాధికా రిగా పంతంగి రవి, ముంజ మల్లేశం, గొట్టం అనిల్‌ను ఎన్నుకున్నామని మం డలాధ్యక్షుడు తాళ్లపల్లి శ్రీనివాస్‌గౌడ్, ప్రధాన కా ర్యదర్శి బైరి రాజు గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. తన ఎన్నికకు సహకరించిన జిల్లా, మండల నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.


ఎన్నిక పత్రాలను అందజేస్తున్న నాయకులు

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

యైటింక్లయిన్‌కాలనీ : సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో శిక్షణ పొందిన మహిళలు స్వయం ఉపాధి పొంది, ఆర్థికంగా ఎదగాలని ఆర్జీ-2 సేవా అధ్యక్షురాలు సుచిత్రరాణి విజయబాబు ఆకాం క్షించారు. నూతన సంవత్సరాన్ని పురస్కరించు కుని సోమవారం జీఎం విజయబాబుతో కలిసి స్థానిక సేవా సమితిలో కేక్ కట్ చేసి మాట్లాడారు. సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో ఉచిత శిక్షణ కోర్సులైన టైలరింగ్, బ్యూటిషియన్, కంప్యూటర్, ఫ్యాషన్ డిజైనింగ్, మగ్గం వర్క్‌లపై శిక్షణ ఇస్తు న్నామని వివరించారు. కోర్సులు మహిళల ఆర్థికా భివృద్ధికి దోహదపడుతున్నాయని చెప్పారు. కొందరు మహిళలు దుకాణాలు పెట్టుకొని జీవనో పాధి పొందుతున్నారని పేర్కొన్నారు. కార్మిక కుటుంబాల విజ్ఞాపణ మేరకు స్పోకెన్ ఇంగ్లిష్ తదితర కోర్సులు ఏర్పాటు చేసేందుకు యాజ మాన్యం సిద్ధంగా ఉందని తెలిపారు. కార్యక్ర మంలో ఎస్ఓటూ జీఎం కె.రవీందర్, మంజరీ రవీందర్, వాణి రమేశ్, డీవైపీఎం రాజేంద్రప్ర సాద్, జి.సుజాతరాజేంద్రప్రసాద్, ఫ్యాకల్టీలు మెర్సీ, మంద మంజుల, విజయలక్ష్మి, వరలక్ష్మి, సరోజ, శ్రీలత, శిక్షణ మహిళలు పాల్గొన్నారు.


సేవా అధ్యక్షురాలితో ఫ్యాకల్టీ బృందం

సీపీఎం జిల్లా నూతన కమిటీ

జమ్మికుంట: సీపీఎం జిల్లా 8వ మహాసభలు జమ్మి కుంట పట్టణంలోని శ్రీవినాయక గార్డెన్‌లో గత నెల 30,31తేదీల్లో రెండు రోజుల పాటు జరు గగా, చివరి రోజు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వీరయ్య, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు నాగయ్య ఆధ్వర్యంలో నాయకులు జిల్లా నూతన కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకు న్నారు. సీపీఎం జిల్లా కార్య దర్శిగా గీట్ల ముకుందరెడ్డి, కార్యదర్శి వర్గ సభ్యు లుగా వర్ణ వెంకట్‌రెడ్డి, మర్రి వెంకటస్వామి, కమిటీ సభ్యులుగా మిల్కూరి వాసుదేవరెడ్డి, బం డారి శేఖర్, గుడికందుల సత్యం, బీమా సాహేబ్, సుంకరి సంపత్, రాజిరెడ్డి, భాగ్యలక్ష్మి, రవికుమా ర్‌లను నియమించారు. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి ముకుందరెడ్డి మాట్లాడుతూ.. మహాస భలను విజయవంతం చేసిన అన్ని వర్గాలకు కృత జ్ఞతలు తెలిపారు. ప్రజా సమస్యలపై పోరాటాలు చేస్తామని స్పష్టం చేశారు. రైతులు సమస్యలను ప్ర భుత్వం పరిష్కరించాలని, సాగునీరు, గిట్టుబాటు ధరలు అందించాలని కోరారు. కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ హామీలన్నీ నెరవేర్చాలన్నారు. కాగా, నూతన కమిటీ సభ్యులను పలువురు అభినందించారు.

మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌కు శుభాకాంక్షలు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: మాన కొండూర్ మాజీ ఎమ్మెల్యే ఆరెపల్లి మోహన్‌కు పలువురు కాంగ్రెస్ నాయ కులు, కార్యకర్తలు పుష్పగుచ్ఛం అం దజేసి నూతన సంవత్సర శుభాకాం క్షలు తెలిపారు. కార్యక్రమంలో దన్న మనేని నర్సింగరావు, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, నేదునూరి ఎల్లయ్య, పులి కృష్ణ, మాచర్ల అంజయ్యగౌడ్, నేదునూరి గంగరాజం, బుర్ర చంద్ర య్యగౌడ్, బొంగాని శ్రీనివాస్‌గౌడ్, తదితరులు ఉన్నారు.


శుభాకాంక్షలు తెలుపుతున్న కాంగ్రెస్ నాయకులు

అనాథ వృద్ధుడి మృతదేహానికి అంత్యక్రియలు


అంత్యక్రియలు చేస్తున్న దీనబంధు సభ్యులు

గోదావరిఖని, నమస్తే తెలంగాణ: అనారోగ్యం కారణంగా చనిపోయిన ఓ అనాథ వృద్ధుడి శవా నికి దీనబంధు స్వచ్ఛంద సేవా సంస్థ సభ్యులు అంత్యక్రియలు చేశారు. రమేశ్‌నగర్‌కు చెందిన మల్లయ్య (78) అనే వృద్ధుడిని ఆదరించేవారు లేకపోవడంతో స్థానికులు అమ్మ వృద్ధుల ఆశ్ర మంలో చేర్పించారు. కొద్ది రోజులుగా అనారో గ్యంతో బాధపడుతున్న మల్లయ్య సోమవారం చనిపోయాడు. ఈ విషయం తెలుసుకున్న దీన బంధు సంస్థ నిర్వాహకులు మద్దెల దినేశ్, రహ్మత్ పాషా ఆశ్రమానికి వెళ్లి ఆ వృద్ధుడి మృత దేహన్ని లాంఛనప్రాయంగా గోదావరినది వద్ద గల శ్మశాన వాటికకు అంతిమ యాత్రగా తీసుకెళ్లి, ఖననం చేశారు. అంత్యక్రియలు జరిపిన వారిని పలువురు అభినందించారు. కార్యక్రమంలో లింగాల హరికృష్ణ, దుర్గాప్రసాద్, ఆశ్రమ నిర్వా హకురాలు భాగ్య, సందీప్, సంధ్య, వినయ్ తదితరులు ఉన్నారు.

కేశోరాం వర్కర్స్ క్లబ్ ఎన్నికలు

పాలకుర్తి: బసంత్‌నగర్ కేశోరాం సిమెంటు కర్మాగారం వర్కర్స్‌క్లబ్ ఎన్నికలు ఈ నెల 8న నిర్వహించనున్నట్లు కర్మాగారం అధికారులు కర్ణ కంటి సదానందం తెలిపారు. క్లబ్ కార్యదర్శి పద వికి బరిలో ఉండే అభ్యర్థులు సోమవారం ఎన్ని కల అధికారి సదానందానికి నామినేషన్ పత్రాలు అందజేశారు. కర్మాగారం పర్మినెంటు, కాంట్రాక్టు, ట్రెయినింగ్ కలిపి మొత్తం 491 మంది కార్మి కులు క్లబ్ పరిధిలో పనిచేస్తున్నారు. ఈ నెల 8న చేపట్టనున్న ఎన్నికల్లో ఓటుహక్కు వినియోగించు కోనున్నారు. రెండేళ్లపాటు కర్మాగారం ఆధ్వ ర్యంలో వర్కర్స్ క్లబ్‌లో జరిగే సంక్షేమ కార్యక్ర మాలు క్లబ్ కార్యదర్శి సమీక్షిస్తారు. ప్రస్తుత కార్య దర్శి బొడ్డు శ్రీనివాస్, కార్మికులు శ్యామ్‌సుందర్ రెడ్డి, కచ్చపాక తిరుపతి ర్యాలీగా వచ్చి నామినే షన్లు దాఖలు చేశారు.

హుజూరాబాద్

ntnews.com ntkarimnagar.com

అంబరాన్నంటిన 'కొత్త' సంబురం

- వాడవాడలా నూతన సంవత్సర వేడుకలు
- కేరింతలు, నృత్యాలతో సందడి చేసిన యువకులు
- ముంగిళ్లలో రంగవల్లులతో ఆకట్టుకున్న అతివలు

హుజూరాబాద్, నమస్తే తెలంగాణ: డివిజన్‌లో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి..యువతీ, యువకులు వాడవాడలా డీజేలు ఏర్పాటు చేసుకొని నృత్యాలు చేస్తూ సందడి చేశారు. విందు వినోదాల్లో మునిగితేలారు..కేరింతలు కొడుతూ కొత్త సంవత్సరానికి స్వాగతం పలికారు.. తెల్లవారకముందే మహిళలు ముంగిళ్లను రంగు రంగుల ముగ్గులతో నింపేశారు.. ఉదయాన్నుంచే ఆలయాల్లో భక్తుల రద్దీ కనిపించింది..సిర్సపల్లిలో మండల వ్యవసాయ కమిటీ చైర్మన్ ఎడవెల్లి కొండాల్ రెడ్డి, పట్టణంలో నగర పంచాయతీ చైర్మన్ వడ్లూరి విజయ్‌కుమార్ వేడుకల్లో పాల్గొన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేశారు.

హుజూరాబాద్‌టౌన్: కొత్త సంవత్సర వేడుకలను పట్టణవాసులు ఘనంగా జరుపుకున్నారు. పలువురు కేక్‌లను కట్ చేసి పంపిణీ చేశారు. అర్ధరాత్రి 12 తర్వాత స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో రూరల్ సీఐ రవికుమార్ ఎస్ఐలు వెంకట్‌రెడ్డి, లింగారెడ్డిలు, నగర పంచాయతీ చైర్మన్ వీ విజయ్‌కుమార్‌లు వేర్వేరుగా కేకులు కట్ చేశారు. ఒకరికొకరూ ఆలింగనం చేసుకుంటూ శుభాకాంక్షలు చెప్పుకున్నారు.. అలాగే సీఎస్ఐ చర్చిలో రెవరెండ్ ఆకుల స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. వేడుకల్లో జమ్మికుంట మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి, డీసీసీ ఉపాధ్యక్షుడు సొల్లు బాబు కేక్ కట్ చేసి పంచిపెట్టారు. టీపీసీసీ ఉపాధ్యక్షుడు పొన్నం ప్రభాకర్‌గౌడ్‌ను హుజూరాబాద్ నియోజకవర్గ నాయకుడు పాడి కౌశిక్‌రెడ్డి, పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కే శ్రీనివాస్, నేరెళ్ల మహేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి తదితరులు కలిసి శుభాకాంక్షలు తెలిపారు. చర్చిలో గూడెపు రవీందర్, వై రవికుమార్, దుబాసి బాబు, మునిగంటి రత్నం, పుష్ప, సొల్లు దశరథం, ఎర్ర రమేశ్, దిడ్డి రాము, సిలువేరు శ్రీకాంత్, ఒల్లి వెంకటేష్, కొలూరి కుమార్ పాల్గొన్నారు. అలాగే చేనేత సహకార సంఘంలో సంఘం అధ్యక్షుడు ఎలిగేటి ఉపేందర్,ఉపాధ్యక్షుడు వేముల యాదగిరి కేక్ కట్ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా రూరల్ సీఐ ఆధ్వర్యంలో పట్టణ ఎస్సైలు, సిబ్బందితో ముమ్మరంగా గస్తీ తిరిగారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించి సుమారు 14 మందిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసినట్లు ఎస్సైలు వెంకట్‌రెడ్డి, లింగారెడ్డి తెలిపారు.



టౌన్: సీఎస్ఐ చర్చిలో కేక్ కట్ చేస్తున్న మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మేటి సమ్మిరెడ్డి

సీఎంకు వకుళాభరణం శుభాకాంక్షలు..

ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావుకు హుజూరాబాద్‌కు చెందిన సీనియర్ నాయకుడు, బీసీ కమీషన్ సభ్యుడు డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్‌రావు సోమవారం కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని కాకతీయ కాలనీలో ఆదివారం అర్ధరాత్రి ఇద్దరు యువకులు మద్యం మత్తులో అతివేగంగా ద్విచక్ర వాహనాన్ని నడిపి నిలిపి ఉంచిన కారును ఢీకొట్టడంతో బాబీ అనే వ్యక్తి కాలు విరిగిపోగా, మరో యువకుడికి స్వల్పగాయాలయ్యాయి. ఈ మేరకు కారు ఓనర్ తన కారు ధ్వంసం చేశారని పోలీసులకు ఫిర్యాదు చేయగా దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై తెలిపారు.

'స్పందన'లో..

జమ్మికుంట: పట్టణంతో పాటు మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రజలంతా నూతన సంవత్సర వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కేక్‌లు కట్ చేసి తినిపించుకున్నారు. ఉదయం దేవాలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. కాగా, కొత్తపల్లిలోని స్పందన అనాథాశ్రమంలో టీఆర్ఎస్ నేతలు విద్యార్థులతో కొత్త సంవత్సర వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. పిల్లలకు పంపిణీ చేశారు. ఇక్కడ నాయకులు రవీందర్, రజినీకాంత్, శ్రీనివాస్, ఆదిత్య, వెంకన్న, చంద్రమౌళి, నరేందర్, హమీద్, మహేశ్ ఉన్నారు.

సైదాపూర్: మండలకేంద్రంతో పాటు అన్నిగ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఉదయమే మహిళలు ఇళ్లముందు రంగురంగుల ముగ్గులను వేసి ఆకట్టుకున్నారు.

వీణవంక: మండలంలో కొత్త సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి.. మామిడాలపల్లిలో శ్రీ చైతన్య హెచ్ఎం సంపత్‌రెడ్డి,కరస్పాండెంట్ తిరుపతిరెడ్డి కేక్ కట్ చేసి విద్యార్థులకు స్వీట్లు పంపిణీ చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా పోలీసులు తనిఖీలు నిర్వహించారు.



జమ్మికుంట: అనాథాశ్రమంలో నిర్వహించిన వేడుకల్లో నేతలు



వీణవంక: శ్రీచైతన్యలో కేక్ కట్ చేస్తున్న హెచ్ఎం



సీఎం కేసీఆర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న కృష్ణమోహన్



టౌన్: పొన్నంకు శుభాకాంక్షలు చెబుతున్న కాంగ్రెస్ నాయకులు

కాట్రపల్లిలో వాటర్ ట్యాంక్ ప్రారంభం



ప్రారంభిస్తున్న సర్పంచ్ భిక్షపతి

హుజూరాబాద్ రూరల్: మండలంలోని కాట్రపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన మినీ వాటర్ ట్యాంక్‌ను సోమవారం సర్పంచ్ తొగరు భిక్షపతి ప్రారంభించారు. అనంతరం అంబేద్కర్ భవనం వద్ద మొక్కలు నాటారు. చర్చిలో నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా కేక్ కట్‌చేసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చర్చి ఫాస్టర్ ఉదయ్‌కుమార్ సర్పంచ్‌ను సన్మానించారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జంపాల భిక్షపతి, వీడీసీ చైర్మన్ తొగరు శివకృష్ణ, ఉపాధ్యాయుడు రావుల రమేశ్, టీఆర్ఎస్ నాయకులు మైసచౌ క్యయ్య, సబ్బని రమేశ్, ముత్తోజు సాంబమూర్తి, మైస కుమార్, అర్జున్, సమ్మయ్య, పరమేశ్, రాజమౌళి, కొమురయ్య తదితరులు ఉన్నారు.

కలెక్టర్‌కు తహసీల్దార్ కొత్త సంవత్సర శుభాకాంక్షలు



కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న రవీందర్

వీణవంక: నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని వీణవంక తహసీల్దార్ తూము రవీందర్ కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్‌కు సోమవారం శుభాకాంక్షలు తెలిపారు. కలెక్టర్ కార్యాలయంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. గతంలో రవీందర్ కలెక్టర్ కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పని చేశారు.

ప్రతీ క్షణాన్ని ఆస్వాదించాలి

హుజూరాబాద్ రూరల్: ఉపాధ్యాయ వృత్తిలో ఎదురయ్యే సమస్యలకు పరిష్కారాలు కనుగొంటూ జీవితంలోని ప్రతి క్షణాన్ని ఆస్వాదించాలని ప్రముఖ ప్రేరకుడు జీ రాధాకృష్ణ ఉద్బోధించారు. సోమవారం పట్టణంలోని కాకతీయ టెక్నో స్కూల్‌లో నూతన సంవత్సరాన్ని పురస్కరించుకొని ఉపాధ్యాయులకు వ్యక్తిత్వ వికాసంపై ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సానుకూల ఆలోచనల పెంపునకు ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా బోధన విధానాల్లో మార్పులు తీసుకురావాలన్నారు. ప్రతి అంశాన్ని మనో విజ్ఞాన శాస్త్రంతో పోల్చి తల్లిదండ్రులు, విద్యార్థుల వైఖరిలో మార్పులను ఎలా అర్థం చేసుకోవాలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల బోధనేతర సిబ్బంది ఉన్నారు.



సూచనలిస్తున్న రాధాకృష్ణ

డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా శ్రీనివాస్

హుజూరాబాద్‌టౌన్: మండలంలోని జూపాక గ్రామానికి చెందిన ఇల్లందుల శ్రీనివాస్‌ను డీసీసీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శిగా నియమిస్తూ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉప్పరి రవి ఆదేశాలు జారీ చేశారు. సోమవారం నియామక ఉత్తర్వులను నియోజకవర్గ కాంగ్రెస్ అధ్యక్షుడు పాడి కౌశిక్‌రెడ్డి శ్రీనివాస్‌కు పార్టీ పట్టణ కార్యాలయంలో అందజేశారు. ఇందులో పట్టణ, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కాజీపేట శ్రీనివాస్, నేరెళ్ల మహేందర్‌గౌడ్, పీఏసీఎస్ చైర్మన్ గూడూరి స్వామిరెడ్డి, కాంగ్రెస్ నాయకులు సందమల్ల బాబు, కేతిరి రాజిరెడ్డి, కోడ్ర నరేశ్, కే శంకర్, కొలిపాక సమ్మయ్య, కోడం నర్సింగం, వెంకటస్వామి, నిరంజన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, పంజాల రాజయ్య, చేపూరి ప్రభాకర్, కొండాల్‌రెడ్డి, పంజాల బుచ్చయ్య, కాంత్రికుమార్, దాసరి సదయ్య, ఎం రాజేందర్, కే ఎల్లారెడ్డి, కొండపాక రమేశ్ తదితరులు పాల్గొన్నారు.



నియామక ఉత్తర్వులను అందజేస్తున్న కౌశిక్‌రెడ్డి

రైతుల సంక్షేమానికి కృషి

సైదాపూర్: రైతన్నల సంక్షేమానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందని రైతు సమన్వయ సమితి మండల కోఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. అన్నదాతకు ఆర్థిక పరిపుష్టి కలిగించే లక్ష్యంతో సాగుకు 24గంటల పాటు నిరంతర విద్యుత్ సరఫరా చేస్తున్నదన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్, హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితల సతీశ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ముమ్ముందు మరిన్ని కార్యక్రమాలు అమలు చేయనున్నదని చెప్పారు.

బాధిత కుటుంబానికి గెల్లు శ్రీనివాస్ పరామర్శ



హైమద్‌ను పరామర్శిస్తున్న గెల్లు శ్రీనివాస్

వీణవంక: మండలంలోని హిమ్మత్‌నగర్ వార్డు సభ్యుడు హైమద్ తండ్రి సాహెబ్ హుస్సేన్ ఇటీవల మరణించగా ఆయన కుటుంబాన్ని టీఆర్ఎస్వీ రాష్ట్ర అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ సోమవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు కర్ణకంటి భాస్కర్‌రెడ్డి, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ గెల్లు మల్లయ్య, ఈటల జనసేన గ్రామశాఖ అధ్యక్షుడు సంపత్‌రావు, నాయకులు తిరుపతిరెడ్డి, గెల్లు రమేశ్, రఘువరన్ తదితరులు పాల్గొన్నారు.

MASS.. CLASS.. ALL CENTRES BLOCKBUSTER HIT... విజయవంతమైన 2వ వారం



సుదర్శన్ 35 MM A/C - ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్

11.00, 2.15, 5.45, 9.15

Enjoy 4k Digital projection & Dolby atmos sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట్ 11.00, 2.00, 6.00, 9.00 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00, 2.00, 6.00, 9.00

SVC సంగీత - ఆర్.సి.పురం 11.00, 2.00, 6.00, 9.00 | శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00, 3.00, 7.00, 10.00 | విశ్వనాథ్- కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45

SVC ప్రతిమా - కరీంనగర్
SVC దేవి - జనగాం
SVC రామకృష్ణ - షాద్‌నగర్
SVC నటరాజ్ - నల్గొండ

వరంగల్ జిల్లా
రాధిక - వరంగల్
అశోక- హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
భవాని - కాజీపేట్
తిరుమల - పాలకుర్తి
మోహన్ - కేసముద్రం
నారాయణ - హసన్‌పర్తి
లక్ష్మీ శ్రీనివాస - ములుగు ఘన్‌పూర్
జయశ్రీ - నర్సంపేట్
ఊర్వశి - భూపాలపల్లి
లక్ష్మి - మరిపెడ
తిరుమల- ములుగు
బాలాజీ- చేర్యాల్
వెంకటేశ్వర- ఏటూరునాగారం
సూర్యా కళామందిర్- నెక్కొండ
జయ డీలక్స్- పరకాల
రామకృష్ణ - తొర్రూర్
శ్రీలక్ష్మి - డోర్నకల్
సన్‌సినిమా- కమలాపురం (ప్రారంభ చిత్రం)

ఖమ్మం జిల్లా
వినోద - ఖమ్మం
దుర్గ - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
సాయిబాలాజీ - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ
సీతారామ - మణుగూరు
శ్రీ దుర్గ - బోనకల్
జగదాంబ - వెంకటాపురం
కళాంజలి - ఇల్లందు
శాంతి - మధిర
సాయి సుమన్ - అశ్వారావుపేట్
రఘు పిక్చర్ ప్యాలేస్ - చర్ల
వాసవి - వైరా
సాయిబాలాజీ - నేలకొండపల్లి
శివమ్ - సారపాక

కరీంనగర్ జిల్లా
తిరందాజ్ - కరీంనగర్
న్యూ అశోక - గోదావరిఖని
బాలాజీ - జగిత్యాల
విమల్ - సిరిసిల్ల
వెంకటేశ్వర ఎసి - హుస్నాబాద్
శ్రీనివాస - చొప్పదండి
వెంకటేశ్వర - కమాన్‌పూర్
శ్రీనివాస - పెద్దపల్లి
లక్ష్మి - మెట్‌పల్లి
లక్ష్మి - కోరుట్ల
అన్నపూర్ణ - హుజూరాబాద్
మురళి డీలక్స్- జమ్మికుంట
శ్రీ రాజ రాజేశ్వర- వేములవాడ
మహేశ్వరి- రాయికల్
సారథి పిక్చర్‌ప్యాలేస్- కమలాపూర్
అన్నపూర్ణ - ముల్కనూర్

నిజామాబాద్ జిల్లా
విజయ - నిజామాబాద్
ప్రియా 35ఎంఎం - కామారెడ్డి
వెంకటేశ్వర - బోధన్
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - పిట్లం
లక్ష్మి - ఎల్లారెడ్డి
వెంకటేశ్వర - దర్పల్లి
కృష్ణ - నందిపేట్
సుదర్శన్ - భీంగల్
పరమేశ్వర - బిచ్‌కుంద

మహబూబ్‌నగర్ జిల్లా
తిరుమల - మహబూబ్‌నగర్
శ్రీనివాస - వనపర్తి
శ్రీనివాస - గద్వాల్
బాబా 70 - నారాయణపేట్
శ్రీనివాస - జడ్చర్ల
రవి - నాగర్‌కర్నూల్
పరమేశ్వరి - కొత్తకోట
హైటెక్ - ఆత్మకూరు
నేషనల్ - కల్వకుర్తి
వెంకటేశ్వర - కొల్లాపూర్
వెంకట్రమణ - మక్తాల్
లక్ష్మి - కొస్గి
శివసాయి - ఐజా
శ్రీసాయిరాం - అచ్చంపేట్

నల్గొండ జిల్లా
వెంకటేశ్వర- మిర్యాలగూడ 2K ప్రాజెక్షన్‌తో ప్రారంభ చిత్రం
కిశోర్- సూర్యాపేట్
వెంకటేశ్వర - కోదాడ
వెంకటేశ్వర - పెబ్బేరు
తారసినిమా - మోత్కూర్
వెంకటేశ్వర - వలిగొండ
వెంకటేశ్వర - పెబ్బేరు
లక్ష్మి - యాదగిరిగుట్ట
వెంకటరమణ - నేరేడుచర్ల
భద్రాద్రి- భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
వెంకటేశ్వర - నకిరేకల్
శ్రీనివాస - హుజూర్‌నగర్
మనోజ్ - దేవరకొండ
సుజన - చిట్యాల
లక్ష్మి - మాల్
అచ్చిరెడ్డి - హాలియా
మల్లీశ్వరి - తిరుమలగిరి

ఆదిలాబాద్ జిల్లా
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల
నారాయణ - నిర్మల్
బాలాజీ - బెల్లంపల్లి
వెంకటరమణ - కాగజ్‌నగర్
లక్ష్మి - ఖానాపూర్
తిరుమల-సి.సి.నస్పూర్
మహేశ్వరి - బాన్సువాడ
కమల- భైంసా

మెదక్ జిల్లా
సినీమ్యాక్స్ - మెదక్
సీతారామ - సిద్దిపేట
రుక్మిణి - సంగారెడ్డి
జ్యోతి - సదాశివపేట్
మహేశ్వరి - జహీరాబాద్
సంతోష్ - గజ్వేల్
శ్రీనివాస- దుబ్బాక
వెంకటేశ్వర - జోగిపేట్
సాయి డీలక్స్ - నర్సాపూర్
సాయిరాం - రామాయంపేట్
వెంకటేశ్వర - తూప్రాన్
సువర్ణ - నారాయణఖేడ్
లక్ష్మి - శంకరంపేట
పావని - వెల్దుర్తి

రంగారెడ్డి జిల్లా
సినీమ్యాక్స్ - వికారాబాద్
చంద్ర - తాండూరు
శారద - పరిగి
సాయిబాబా- శంకర్‌పల్లి
వెంకటేశ్వర - చేవెళ్ళ

రాయచూరు జిల్లా
పద్మనాభ - రాయచూర్
కనకదుర్గ - గంగావతి
కొడాలి సంగమేశ్వర-సింధనూర్
శివ - కొప్పల్
సవిత- దేసాయి క్యాంప్
అపర్ణ- మాన్వి
ఆనంద్- దేవదుర్గ్

PRASADS ఎన్.టి.ఆర్. గార్డెన్స్ 10.00, 12.45, 3.30, 4.45, 8.30, 11.00
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 10.00, 1.40, 4.15, 7.20, 10.40
INOX ఐనాక్స్ MP MALL - కాచిగూడ 9.30, 12.15, 4.30, 7.30, 10.30
PVR పివిఆర్ - బంజారాహిల్స్ 10.15, 7.45, 11.00PM
PVR పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్-మాదాపూర్ 10.00, 1.05, 4.10, 7.15, 10.20
PVR పివిఆర్ -పంజాగుట్ట 10.05, 1.25, 4.20, 7.55, 10.50
PVR పివిఆర్ Forum Mall - కూకట్‌పల్లి 10.05, 11.05, 1.10, 4.50, 7.55, 10.30, 11.00
BIG CINEMAS బిగ్ సినిమాస్ - అమీర్‌పేట్ 11.30, 1.30, 7.45, 10.45PM
BIG CINEMAS బిగ్ సినిమాస్ - శామీర్‌పేట్ 10.00, 4.15, 7.30, 10.30PM
Cine Planet Multiplex సినీప్లానెట్ - కొంపల్లి 10.30, 1.20, 4.20, 7.20, 10.10
TIVOLI టివోళి - సికింద్రాబాద్ 1.50, 7.50, 10.40 PM
MULTIPLEX విజయలక్ష్మి కాంప్లెక్స్ - ఎల్.బి.నగర్ 11.00, 1.45,4.45, 7.45, 10.45PM
ASIAN జిపిఆర్-కూకట్‌పల్లి 10.30, 4.30, 7.20, 10.20PM
Cinepolis సినీపోలిస్-కూకట్‌పల్లి 10.15, 1.50, 4.30, 7.15, 10.45
Cinepolis సినీపోలిస్-మల్కాజ్‌గిరి 9.45, 1.10, 3.55, 7.55, 10.15
ASIAN SHIVA GANGA శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.00, 6.00PM
Cinepolis మంత్రామాల్ -అత్తాపూర్ 11.20, 1.20, 4.10, 7.50, 10.00
Cinetown సినీటౌన్ - మియాపూర్ 11.00, 6.00, 9.15PM
ASIAN LAXMIKALA CINEPRIDE లక్ష్మీకళ- మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30 PM
ASIAN CINE SQUARE సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.30, 1.40, 4.20, 7.30, 10.20PM
MIRAJ CINEMAS మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 1.30, 4.30, 7.30, 11.00PM
ASIAN RADHIKA రాధిక- కాప్రా 10.45, 1.40, 7.35, 10.15PM
ASIAN M CUBE - అత్తాపూర్ 10.45, 1.40, 4.20, 7.35, 10.10PM
T² తాల్లూరి - ఇసిఐఎల్‌క్రాస్‌రోడ్స్ 11.00, 6.00, 9.15 PM
ASIAN SHAH SHANSHAH షా కాంప్లెక్స్ - హెచ్.ఎమ్.టి చింతల్ 2.15PM, 9.15 PM
ASIAN శ్రీదేవి మాల్ - హన్మకొండ
GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
ఎస్2 సినిమాస్ - వరంగల్

మంజు - సికింద్రాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీరాములు - మూసాపేట్ 11.30, 2.30, 6.30, 9.30
శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.15, 2.15, 6.15, 9.15
SVR'S శివశక్తి - కాప్రా 11.00, 2.00, 6.00, 9.00
భుజంగ - జీడిమెట్ల 11.00, 2.00, 6.00, 9.00
గోకుల్ - ఎర్రగడ్డ 11.15, 2.15, 6.15, 9.15
శ్రీలత - ఆర్.సి.పురం 11.15, 2.15, 6.15, 9.15
శ్రీకృష్ణ - ఉప్పల్ 11.15, 2.15, 6.15, 9.15
లక్ష్మి కళామందిర్ -అల్వాల్ 11.30, 2.30, 6.30, 9.30
సెన్సేషన్ సస్పెన్స్ - ఖైరతాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట్ 11.00, 2.00, 6.00, 9.00
పద్మావతి - కాచిగూడ 11.15, 2.15, 6.15, 9.15
సుష్మ - వనస్థలిపురం 11.15, 2.15, 6.15, 9.15
గెలాక్సీ - టోలిచౌకి 11.00, 2.00, 6.00, 9.00
సాయిరంగ - మియాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
BR హైటెక్ - మాదాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
భ్రమరాంభ - కూకట్‌పల్లి 11.30, 2.30, 6.30, 9.30
ASIAN స్వప్న 70 - కాటేదాన్ 11.15, 2.15, 9.00PM
సంతోష్ - ఇబ్రహీంపట్నం 11.00, 2.00, 6.00, 9.00
SV సినీపార్క్ - పటాన్‌చెరు 11.00, 2.00, 6.00, 9.00
వెంకటేశ్వర - మేడ్చల్ 11.00, 2.00, 6.00, 9.00
జగదాంబ - ఘట్‌కేసర్ 11.00, 2.00, 6.00, 9.00
గణేష్ - శంషాబాద్ 11.00, 2.00, 6.00, 9.00
వైజయంతి - నాచారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - నాగారం 11.00, 2.00, 6.00, 9.00
శివరంజని - ఇస్నాపూర్ 11.00, 2.00, 6.00, 9.00
జ్యోతి - ఐడిఎ బొల్లారం 11.00, 2.00, 6.00, 9.00
కృష్ణ సినిమా - అలియాబాద్ 11.00, 2.00, 6.00, 9.00


క్యూలైన్లో దర్శనంకోసం నిలబడ్డ భక్తులు


గండదీపంలో నూనెపోస్తున్న భక్తులు


ధర్మగుండంలో స్నానాలు ఆచరిస్తున్న భక్తులు

రాజన్న ఆలయానికి 'నూతన' శోభ

■ కొత్త సంవత్సరం సందర్భంగా పెరిగిన రద్దీ ■ దర్శించుకున్న పది వేల మంది భక్తులు ■ రూ.8 లక్షల ఆదాయం

వేములవాడ కల్చరల్ : నూతన సంవత్సరం సందర్భంగా వేములవాడ రాజన్న ఆలయం సోమవారం భక్తులతో కిటకిటలాడింది. స్వామివారి దర్శనానికి తరలివచ్చిన భక్తులతో ఆలయానికి 'నూతన' శోభ వచ్చింది. వేకువజామున నుంచే భక్తులు రాజన్న దర్శనానికి బారులు తీరారు. స్వామివారికి ప్రీతి మొక్కైన కోడె మొక్కు చెల్లించుకున్నారు. ఆలయం ముందు భాగంలోని కల్యాణకట్టలో భక్తులు తలనీలాలు సమర్పించుకున్నారు. భక్తుల రద్దీ దృష్ట్యా భక్తులు గర్భగుడిలో నిర్వహించుకునే ఆర్జిత సేవలను అధికారులు రద్దుచేశారు. రాజన్న దర్శానానికి దాదాపు 2 గంటల పాటు క్యూలైన్లలో నిరీక్షించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈవో దూస రాజేశ్వర్, ఏఈవో రాగంపేట దేవేందర్, పర్యవేక్షకులు వరి నర్సయ్య, సిరిగిరి శ్రీరాములు, ఆలయ ఇన్స్పెక్టర్ గుండి మూర్తిలు ఎప్పటికప్పుడు అన్ని ఏర్పాట్లు చేశారు. దాదాపు 10 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించుకోగా, సుమారు రూ.8 లక్షల ఆదాయం సమకూరినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. ఆలయ అనుబంధ దేవాలయాలు భీమేశ్వరస్వామి, బద్దిపోచమ్మ, నగరేశ్వరాలయాల వద్ద కూడా భక్తుల రద్దీ కనిపించింది.


పుష్పాభిషేకం చేస్తున్న భక్తులు

ఇస్కాన్ మందిరంలో రాధాకృష్ణులకు పుష్పాభిషేకం

మారుతీనగర్ : మెట్పల్లి మండలం పెద్దాపూర్ క్యాంపు రోడ్డులోని ఇస్కాన్ మందిరంలో నరహరిదాస్ ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి భగవద్గీత పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా మందిరంలో రాధాకృష్ణులకు పుష్పాభిషేకం నిర్వహించారు. హరినామ సంకీర్తనలు ఆలపిస్తూ తన్మయత్వంతో నృత్యాలు చేశారు. అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. జగిత్యాల జిల్లాతోపాటు నిజామాబాద్ జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు.

గుట్టుగా గుట్కా దందా

■ మండలంలో యథేచ్ఛగా వ్యాపారం
■ నిషేధిత పేర అధిక ధరలకు విక్రయాలు
■ పోలీసులు దాడులు చేస్తున్నా ఆగని దందా

వీర్నపల్లి: మండలంలో గుట్కా దందా జోరుగా సాగుతున్నది. కిరాణషాపుల్లో యథేచ్ఛగా విక్రయాలు కొనసాగుతున్నాయి. పోలీసులు దాడులు చేస్తున్నా గుట్కా వ్యాపారానికి కళ్లెం వేయలేకపోతున్నారు. ప్రజా ఆరోగ్య సమస్యల్ని దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర ప్రభుత్వం గుట్కా విక్రయాలను నిషేధించింది. అయినా మండల కేంద్రంతోపాటు అన్ని గ్రామాల్లో విచ్చలవిడిగా అమ్మకాలు సాగుతున్నాయి. పోలీసులు దాడులు చేసి, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని కేసులు నమోదు చేస్తున్నా.. వ్యాపారుల్లో మార్పు రావడం లేదు..



మండలంలో విక్రయిస్తున్న నిషేధిత అంబార్ ప్యాకెట్లు

■ అధిక ధరలకు విక్రయాలు

కిరాణ షాపుల్లో ప్రస్తుతం లభిస్తున్న షికార్, అంబర్ ప్యాకెట్ల డిమాండ్ మేరకు అధిక ధరలకు విక్రయిస్తున్నట్లు సమాచారం. సాధారణంగా ₹2 ఉండే షికార్ ప్యాకెట్ ₹5కి, అలాగే ₹5 ఉండే అంబర్ ప్యాకెట్ను ₹15 నుంచి ₹25 వరకు విక్రయిస్తున్నారు. గుట్కాలు అధిక ధరలకు విక్రయించడంతో ప్రజలు ఓ వైపు ఆర్థికంగా, మరో వైపు ఆరోగ్యంగా నష్టపోతున్నారు.

■ వ్యాపారులపై నామమాత్రపు కేసులు

మండల కేంద్రంలో ఆయా షాపుల్లో పోలీసులు దాడులు చేసి, గుట్కా ప్యాకెట్లు స్వాధీనం చేసుకొని, కఠిన చర్యలు తీసుకున్నా దాఖలాలు లేవు. నామమాత్రపు కేసులు నమోదు చేస్తూ, చిన్నపాటి జరిమానా విధిస్తూ వదిలేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పోలీసులు నిఘా తీవ్రతరం చేస్తే, గుట్కా దందాను నివారించవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

■ మార్కెట్లో నకిలీ గుట్కాలు..?

కొన్ని కంపెనీల గుట్కాల తయారీ నిలిపివేయడంతో అదే కంపెనీ పేర కొన్నిచోట్ల నకిలీ గుట్కా ప్యాకెట్ల విక్రయాలు సాగుతున్నాయి. గుట్కాల విక్రయాలపై నిషేధం ఉండడంతో ప్రజలు నకిలీవి కొనుగోలు చేస్తున్నారు. అలాగే సదురు వ్యాపారి చెప్పిన ధరకే ప్రజలు గుట్కాలు కొనుగోలు చేస్తున్నట్లు తెలిసింది.

■ తనిఖీలు నిర్వహిస్తున్నాం



గుట్కా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు కిరాణ షాపుల్లో తనిఖీలు నిర్వహిస్తున్నాం. గతం లో పలుమార్లు తని ఖీలు నిర్వహించి, కేసులు నమోదు చేశాం. నిషేధిత గుట్కాలు విక్రయిస్తే చర్య లు తప్పవు.

- నరేశ్కుమార్, ఎస్ఐ

క్యాలెండర్ ఆవిష్కరణ



క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

మెట్‌పల్లి రూరల్: మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో అంబేద్కర్ యువజన మాల సంఘం 2018 క్యాలెండర్‌ను సోమవారం ఆవిష్కరించారు. అంబేద్కర్ యువజన సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు నేరెళ్ల శ్రీధర్, సర్పంచ్ గంగుల బలరాంమూర్తి క్యాలెండర్‌ను ఆవిష్కరించి గ్రామస్థులకు అందజేశారు. ఇక్కడ మాల సంఘం అధ్యక్షుడు నేరెళ్ల లక్ష్మణ్, యువజన సంఘం అధ్యక్షుడు పుర్రె వినోద్, నాయకులు అంబటి చంద్రమోహన్, పుర్రె గణేశ్, నేరెళ్ల శ్రీనివాస్, మైస రాజేశ్, పుర్రె బొర్రయ్య తదితరులు పాల్గొన్నారు.



చొప్పదండిలోని ఎరువుల దుకాణం


పీఓఎస్ మిషన్లతో వచ్చిన బిల్లును రైతుకు అందిస్తున్న డీలరు

ఎరువుకు 'ఆధార్' ఘరూ

- మొదటిరోజు జిల్లాలో 1,742 బస్తాల విక్రయాలు
- సెలవు రోజైనా పర్యవేక్షించిన అధికారులు
- అక్కడక్కడా సాంకేతిక సమస్యలు
- అయినా సమర్థవంతంగా నిర్వహణ
- రెండు నెలల శ్రమకు ఫలితం

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

ఆధార్ కార్డు ఆధారంగా ఎరువుల విక్రయం తొలి రోజు సోమవారం విజయవంతంగా ప్రారంభమైంది. జిల్లాలో ఇప్పటి వరకు గుర్తించిన 293 ఎరువుల దుకాణాల్లో మొదటి రోజు పూర్తిస్థాయిలో పీఓఎస్ మిషన్ల ద్వారా ఎరువులు విక్రయించారు. అక్కడక్కడా సాంకేతిక సమస్యల కారణంగా చిన్న చిన్న ఇబ్బందులు మినహా జిల్లా అంతట విజయవంత ఎరువుల విక్రయాలు జరిగాయి. సెలవు రోజైనా జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్ ఎరువుల అమ్మకాలను కార్యాలయం నుంచి పర్యవేక్షించారు. తొలి రోజు 1,742 ఎరువుల బస్తాలను పీఓఎస్ మిషన్ల ద్వారా విక్రయించినట్లు ఆయన తెలిపారు..

మొదటి రోజే సక్సెస్

ఎరువుల అక్రమ దందాను అరికట్టేందుకు కేంద్ర ప్రభుత్వం డీబీటీ పద్ధతిలో ఆధార్‌కార్డు ఆధారంగా ఎరువుల విక్రయానికి శ్రీకారం చుట్టింది. సోమవారం నుంచే జిల్లాలో ఈ పద్ధతి అమలులోకి వచ్చింది. ఈ ఒక్కరోజే జిల్లా వ్యాప్తంగా 1,742 ఎరువుల బస్తాలను పీఓఎస్ మిషన్ల ద్వారా విక్రయించారు. ఎరువులు అవసమైన రైతులు ఆధార్ కార్డు చూపి పీఓఎస్ మిషన్లపై వేలి ముద్రలు వేస్తేనే ఈ రోజు ఎరువులు ఇచ్చారు. అయితే కొందరు రైతులు ఆధార్ కార్డు తేకపోవడంతో తమ సహచర రైతుల పేరుతో తీసుకునేందుకు డీలర్లు అనుమతించారు. కొన్ని చోట్ల బిల్ జనరేట్‌కు రెండు మూడు నిమిషాలు పట్టడంతో అమ్మకాలు సాగించేందుకు ఒకరిద్దరు డీలర్లు ఇబ్బందులు పడ్డారు. రైతులకు ఎరువులు విక్రయించిన వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాల్సి ఉంటుంది. ఈ నేపథ్యంలో సర్వర్ డౌన్ అయినపుడు కొంత ఇబ్బంది పడాల్సి వచ్చింది. కొందరు రైతుల వేలి ముద్రలు సరిపోలక కూడా ఇబ్బందులు వచ్చాయి. 90 శాతం సరిపోలిన రైతులకు ఎరువులు ఇచ్చారు. ఇలాంటి చిన్న చిన్న సమస్యలు మినహా ఆధార్ ఆధారంగా ఎరువుల విక్రయాలు పూర్తిస్థాయిలో డీబీటీ పద్ధతిన జరిగాయని డీఏఓ వాసిరెడ్డి శ్రీధర్ వెల్లడించారు.

జిల్లా వ్యాప్తంగా విక్రయాలు

పీఓఎస్ మిషన్ల ద్వారా జిల్లా వ్యాప్తంగా ఆధార్ ఆధారంగా ఎరువుల విక్రయాలు సాగాయి. జిల్లాలో మొత్తం 300 ఎరువుల దుకాణాల డీలర్లు ఉండగా 293 దుకాణాలకు పీఓఎస్ మిషన్లు పంపిణీ చేశారు. వీటి ద్వారా తొలిరోజు ఒక్కో డీలర్ గరిష్టంగా 48 బస్తాల ఎరువులు విక్రయించారు. స్థానిక శ్రీ వేంకటేశ్వర ఫర్టిలైజర్స్‌లో 48 బస్తాలు, చొప్పదండిలోని శ్రీసాయి ట్రేడర్స్‌లో 47, మానకొండూర్ మండలం ఊటూర్ ప్యాక్స్ కేంద్రంలో 37, కరీంనగర్ రూరల్ మండలం దుర్శేడు ప్యాక్స్‌లో 47 బస్తాలు విక్రయించారు. వీటితో పాటు కరీంనగర్, హుజూరాబాద్, జమ్మికుంట, చొప్పదండి, గంగాధర, మానకొండూర్ తదితర ప్రాంతాల్లో పెద్ద డీలర్లు పెద్ద సంఖ్యలో ఎరువుల బస్తాలు విక్రయించగలిగారు. చిన్న డీలర్లు కూడా ఆశించిన స్థాయిలో పీఓఎస్ మిషన్ల ద్వారా ఎరువుల అమ్మకాలు చేసినట్లు తెలిసింది.

రెండు నెలల శ్రమకు ఫలితం

పీఓఎస్ మిషన్ల ద్వారా ఆధార్ ఆధారంగా ఎరువుల విక్రయం మొదటి రోజే విజయవంతం కావడంతో ఇటు డీలర్లు, అటు వ్యవసాయ అధికారులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. అయితే దీని వెనుక వ్యవసాయ శాఖ రెండు నెలల కృషి ఉన్నది. నిజానికి ఈ విధానం సెప్టెంబర్ నుంచే అమలు కావల్సి ఉండగా కొన్ని అనివార్య కారణాలతో సాధ్యం కాలేదు. వానాకాలం సీజన్‌లో అమలు సాధ్యం కాకపోవడంతో యాసంగి సీజన్‌లోనైనా జిల్లాలో అమలు చేయాలని అధికారులు సంకల్పించుకున్నారు. వ్యవసాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ పార్థసారధి తరుచూ జిల్లా అధికారులతో వీడియో కాన్ఫరెన్సులు, టెలికాన్ఫరెన్స్‌లు నిర్వహించి ఎప్పటికపుడు సలహాలు, సూచనలు చేస్తూ వచ్చారు. కలెక్టర్ సర్ఫరాజ్ అహ్మద్ కూడా ఈ విధానాన్ని అమలు చేయాలనే పట్టుదలతో వ్యవసాయ శాఖ అధికారులతో తరుచూ సమావేశాలు నిర్వహించి ప్రగతిని సమీక్షించేవారు. ఇటు జిల్లా వ్యవసాయ అధికారి వాసిరెడ్డి శ్రీధర్ కూడా డీలర్లు, ఎరువుల కంపెనీల ప్రతినిధులతో తరుచూ సమావేశాలు నిర్వహించి ఈ విధానంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికపుడు పరిష్కరించుకుంటూ వచ్చారు. వివిధ కంపెనీల ప్రతినిధులు కూడా తమ డీలర్లకు పీఓఎస్ మిషన్లు సకాలంలో పంపిణీ చేయడం, వాటి నిర్వహణపై తర్ఫీదు ఇవ్వడంతో జిల్లాలో మొదటి రోజు నుంచే ఎరువుల విక్రయాలు విజయవంతంగా జరుగుతున్నట్లు తెలుస్తోంది.

డీబీటీ విధానం బాగుంది..



ఎరువులు కొనుగోలు చేసిన రైతులు డీబీటీ విధానం ద్వారా బిల్లులు చెల్లిస్తున్నారు. రైతులు ఆధార్‌కార్డుతో వచ్చి పీఓఎస్ మిషన్‌పై వేలి ముద్రలు వేసిన తర్వాతనే ఎరువులపై బిల్లులు వస్తాయి. దీని ప్రకారం డబ్బులు చెల్లించాల్సి ఉంటుంది. ప్రస్తుతం సర్వర్ డౌన్‌తో ఆటంకం కలిగినా ఈ విధానం ఎంతో బాగుంది. డీబీటీ మిషన్‌తో రైతులకు, మాకు సమయం ఆదా అవుతుంది. ఈ విధానంపై రైతులకు అవగాహన కల్పిస్తున్నాం.

-పాత శ్రీనివాస్, ఎరువుల దుకాణం నిర్వాహకుడు

ఎరువుల ధరలు తెలుస్తున్నాయి ..



ఆధార్ కార్డుతో ఎరువులు కొంటే ధరలు తెలుస్తున్నాయి. ప్రభుత్వాలు ఇచ్చే సబ్సిడీ ఎంతో అర్థమవుతున్నది. ఎరువుల దుకాణాల్లో రైతులు ఎలాంటి మోసాలకు గురి కావడానికి అవకాశం లేకుండా పోతున్నది. ఆన్‌లైన్‌లో జరిగే అమ్మకాలు ఎప్పటికపుడు అధికారులకు తెలిసిపోతున్నాయి. రైతుల సంక్షేమం కోరుతూ ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం ఎంతో మంచిది. ఎరువుల కోసం వచ్చే రైతులు ఆధార్ కార్డు తెచ్చుకుంటే సరిపోతది.

- తోట శేషాద్రి, రైతు కొలిమికుంట


ఈ పద్ధతి మంచిగున్నది ..



ఆన్‌లైన్ల ఎరువులు అమ్మే పద్ధతి మంచిగున్నది. ఎరువుల ధరలు తగ్గినా ఎక్కువ ధరలకు ఇచ్చెటోళ్లు. ఇపుడట్లా ఉండదంటున్నరు. ఆధార్ కారటు తెచ్చుకుంటే సరిపోతది. మిషన్ల మీద ఏలి ముద్రలు ఏసీనంకనే బిల్లులిస్తున్నరు. గతంల వట్టి బిల్లుసుతం ఇవ్వకపోయేది. ఏ ఎరువుకు ఎంత ధరో తెల్వకపోయేది. ఇపుడు ఏ ఎరువుకు ఎంత ధరనో బిల్లుమీదనే వస్తున్నది. మోసం జరిగెతానికి వీలు లేదు. మంచిగనిపిస్తున్నది.

- వడ్లూరి మల్లయ్య, చొప్పదండి రైతు..

ఆధార్ కార్డు తీసుకెళ్లాలి..



రైతులు ఎరువుల కోసం ఆధార్ కార్డు వెంట తీసుకెళ్లితే సరిపోతుంది. డీలర్లు ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా వేలి ముద్రలు తీసుకుని ఎరువులు ఇస్తారు. ఆన్‌లైన్ బిల్లులు అందజేస్తారు. దీని ద్వారా ఎక్కువ ధరకు విక్రయించే పరిస్థితి ఉండదు. ఎరువులు ఏ రైతు ఎన్ని తీసుకున్నాడనే లెక్క కూడా ఉంటుంది. మొదటి రోజు విజయవంతంగా అమలు చేశాం. అక్కడక్కడా చిన్న చిన్న సమస్యలు వచ్చినా పరిష్కరించుకున్నాం.

- వాసిరెడ్డి శ్రీధర్, జిల్లా వ్యవసాయ అధికారి..

'సంఘం నుంచి తొలగించండి'


వినతిపత్రమిస్తున్న కాంట్రాక్టర్లు

కార్పొరేషన్, నమస్తే తెలంగాణ : కరీంనగర్ నగరపాలక సంస్థ కాంట్రాక్టర్ల సంక్షేమ సంఘం నుంచి తమ పేర్లు తొలగించాలంటూ పలువురు కాంట్రాక్టర్లు సంఘం కన్వీనర్ కల్యాడపు ఆగయ్యకు సోమవారం వినతిపత్రం అందించారు. ఇటీవల జరిగిన టెండర్ల విషయంలో తమ ప్రమేయం లేనప్పటికీ సంఘం తమపై వివక్ష చూపుతున్నదనీ, అందుకే సభ్యత్వాన్ని విరమించుకుంటున్నామని లేఖలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా పలువురు కాంట్రాక్టర్లు మాట్లాడుతూ ఇటీవల చేపట్టిన ఎల్ఆర్ఎస్ టెండర్లలో సిండికేటు విఫలం కావడంతోనే సంఘంలో గొడవలు ప్రారంభమయ్యాయని చెప్పారు. అందుకోసమే సంఘం నుంచి సభ్యత్వాన్ని విరమించుకుంటున్నామనీ, సంఘం లావాదేవీలు వెంటనే చెల్లించాలని కోరారు.

ఆలయంలో చోరీ

సారంగాపూర్ : బీర్‌పూర్ మండలంలోని కొల్వాయి గ్రామంలో సీతారామచంద్ర స్వామి ఆలయంలో సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వ్యక్తులు ఆ లయంలో చొరబడి అమ్మవారి పుస్తె, హుండీ పగలగొట్టారు. స్థానికులు తెలిపిన ప్రకారం వివరాలిలా ఉన్నా యి. డిసెంబర్ 31న రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అమ్మవారి పుస్తె ఎత్తుకెళ్లడంతో పాటు హుండీని పగలగొట్టి అందులోని డబ్బులను ఎత్తుకెళ్లినట్లు పేర్కొన్నారు. గ్రామ సర్పంచ్ రంగు సులోచన, గ్రామస్తులు ఆల యం వద్దకు చేరుకొని వివరాలు తెలుసుకొని ఎస్ఐ ఆరోగ్యంకు సమాచారం అందించారు. సంఘటన స్థలానికి చేరుకున్న ఎస్ఐ పరిసరాలను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

వేర్వేరు కారణాలతో ముగ్గురి ఆత్మహత్య

మల్లాపూర్: మల్లాపూర్ మండల కేంద్రానికి చెందిన సంకోజి మంగ (27) మనస్తాపానికి గురై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ సతీశ్ సోమవారం తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన మంగకు ఆర్థిక ఇబ్బందులతో పాటు, వివాహం కావడం లేదని తీవ్ర మనస్తాపానికి గురై ఇంట్లో ఎవరు లేని సమయంలో ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు తెలిపారు.

పెగడపల్లి: పెగడపల్లి మండలం మద్దులపల్లి గ్రామంలో అంకమల్ల నర్స య్య (80) అనే వృద్ధుడు సోమవారం గ్రామ సమీపంలోని చెట్టుకు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్ఐ బలిజపల్లి జీవన్ తెలిపారు. వృద్ధాప్యానికి తోడు, అనారోగ్యం కారణాల వల్ల ఇంట్లోనుం చి వెళ్లిపోయిన నర్సయ్య ఆత్మహత్య చేసుకున్నట్లు వివరించారు. కొడుకు శంకర్ ఫిర్యాదు మే రకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ చెప్పారు.

మల్యాల : మానాల గ్రామంలో మతిస్థిమితం లేక వ్యక్తి ఆత్మహత్య చే సుకున్న ఘటన సోమవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన ప్రకారం.. మానాల గ్రామానికి చెందిన పోచంపెల్లి గంగయ్య (65) తాగుడుకు బానిసై మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో ఇంటి సమీపంలోని చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అతడి భార్య మల్లవ్వ ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నీలం రవి తెలిపారు.

ప్రమాదంలో ఒకరికి గాయాలు

సారంగాపూర్ : బీర్‌పూర్ మండలంలోని మంగెళ గ్రామానికి చెందిన పెంద్రం మహేందర్ అనే యువకు డు ప్రమాదవశాత్తూ ద్విచక్ర వాహనంపై నుంచి కింద పడి తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికుల కథనం ప్రకారం పెంద్రం మహేందర్ ఆదివారం రాత్రి ద్విచక్ర వాహ నంపై మంగెళకు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కొల్వాయి సమీపంలో కిందపడిపోవడంతో తలకు తీవ్రంగా గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం జగిత్యాలకు తరలించగా వైద్యుల సూచన మేరకు కరీంనగర్ తరలించినట్లు తెలిసింది.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్‌లో ప్రతిభ



పతకాలతో రవీందర్


రవీందర్‌ను అభినందిస్తున్న సీపీ

- జాతీయ పోటీలకు ఎంపికైన అథ్లెట్ కామారపు రవీందర్

కరీంనగర్ స్పోర్ట్స్ : మంచిర్యాల జిల్లా బెల్లంపల్లిలో ఇటీవల జరిగిన రాష్ట్రస్థాయి మాస్టర్ అథ్లెటిక్స్ చాంపియన్‌షిప్‌లో తీగలగుట్టపల్లికి చెందిన మాస్టర్ అథ్లెట్ కామారపు రవీందర్ ప్రతిభ చాటారు. పలు విభాగాల్లో బంగారు, వెండి పతకాలను సాధించారు. డిసెంబర్ 29 నుంచి 30 వరకు జరిగిన ఈ పోటీల్లో 50 ఆపైన వయస్సు విభాగంలో నిర్వహించిన 10కే అథ్లెటిక్స్ పోటీల్లో బంగారు పతకం, 800 మీటర్ల పరుగులో బంగా రు, 5వేలమీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం, 1600 మీటర్ల రిలే పరుగు పందెంలో వెండి పతకం, 400 మీటర్ల రిలేలో వెండి పతకంతో మొత్తంగా ఐదు పతకాలు సాధించారు. ఫిబ్రవరి 22 నుంచి 25 వరకు బెంగళూర్‌లో జరిగే జాతీయ పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా రవీందర్‌ను పోలీస్ కమిషనర్ వీబీ కమలాసన్ రెడ్డి అభినందించారు. ఆయనతోపాటు సుభాష్ చంద్రబోస్ స్పోర్ట్స్ అకాడమీ వ్యవస్థాకుడు, వరంగల్ డీఎస్పీ పీ రవికుమార్, మాస్టర్ అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, రిటైర్డ్ డీఎస్పీ మొగిలయ్యగౌడ్, కరీంనగర్ జిల్లా కార్యదర్శి అరెపెల్లి శ్రీనివాస్ తదితరులు రవీందర్‌కు అభినందనలు తెలిపారు. జాతీయ స్థాయిలోనూ సత్తా చాటాలని ఆకాంక్షించారు.

వ్యవసాయానికి 24 గంటల కరెంట్‌పై హర్షం

■ సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : రైతుల కోసం తప్పించే వ్యక్తి సీఎం కేసీఆర్ అని టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి, రాష్ట్ర నాయకుడు ఉల్లెంగుల ఏకానందం పేర్కొన్నారు. తెలంగాణ వ్యాప్తంగా రైతుల సంక్షేమం కోసం వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ సోమవారం మండలంలోని అల్గునూర్ చౌరస్తాలో రైతు సమన్వయ కమిటీ సభ్యులు, రైతులు, టీఆర్ఎస్ నాయకులు సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో సర్పంచులు చిందం కిష్టయ్య, పుప్పాల కనకయ్య, ఎంపీటీసీ సింగిరెడ్డి స్వామిరెడ్డి, నాయకులు కంది రాంచంద్రారెడ్డి, జాప శ్రీనివాస్‌రెడ్డి, మాతంగి లక్ష్మణ్, చల్ల మహేందర్, పర్శరాములు, ఎడ్ల బుచ్చిరెడ్డి, ల్యాగల బాపురెడ్డి, ముప్పిడి హర్షవర్ధన్‌రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, ర్యావ రాజు, వేల్పుల మల్లయ్య యాదవ్, బీనపల్లి రాజయ్య, అశోక్, తమ్మనబోయిన శ్రీనివాస్, తిరుపతి నాయక్, తాళ్ల మల్లయ్య, యాస్వాడ శ్రీకాంత్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు, రైతులు, నాయకులు పాల్గొన్నారు.

శంకరపట్నం: వ్యవసాయానికి 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లింగంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ పొద్దుటూరి సంజీవరెడ్డి, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ వీరెల్లి కొమురారెడ్డి మాట్లాడుతూ, ఉచిత విద్యుత్ సరఫరా చేసేందుకు కృషి చేసిన విద్యుత్ శాఖ మంత్రి జగదీశ్‌రెడ్డి, ఎంపీ వినోద్‌కుమార్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో హుజూరాబాద్ మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు పోచయ్య, వైస్ ఎంపీపీ పర్శరాములు, సర్పంచులు తిరుపతి, రాజయ్య, ఎంపీటీసీలు రామస్వామి, ఓదెలు, కోఆప్షన్ సభ్యుడు రహీం, కొత్తగట్టు మత్స్యగిరీంద్రస్వామి ఆలయ చైర్మన్ కిషన్‌రావు, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు శ్రీకాంత్, మాజీ సర్పంచ్ మోత్కూరి సమ్మయ్య, నాయకులు నాగయ్య, శ్యాంరావు, రఘుపతి, మొగిలి, శ్రీనివాస్, నందిరెడ్డి, రాజకొమురయ్య, రాజేశ్వర్‌రావు, హనుమంతు, సంపత్, తిరుపతి పాల్గొన్నారు.

మానకొండూర్ రూరల్: మండల కేంద్రంలో సోమవారం మండల రైతు సమన్వయ సమితి కన్వీనర్ రామంచ గోపాల్‌రెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్, ఎంపీ వినోద్‌కుమార్, మంత్రి ఈటల రాజేందర్, ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ ఎడ్ల సుగుణాకర్, ఏఎంసీ చైర్మన్ మల్లగల్ల నగేశ్, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్‌గౌడ్, సీనియర్ నాయకులు శాతరాజు యాదగిరి, ముద్దసాని శ్రీనివాస్‌రెడ్డి, నామాల శ్రీనివాస్, కాసం బ్రహ్మరెడ్డి, గోపు ఈశ్వర్‌రెడ్డి, బొల్ల మురళి, అనంతరెడ్డి, కమలాకర్‌రెడ్డి, మల్లేశం, రంగరవేణి రాజయ్య, రవీందర్‌రెడ్డి, కొత్త వెంకటరెడ్డి, మియ్యాపురం లక్ష్మణచారి, బొంగొని మల్లికార్జున్, నెల్లి శంకర్, బోయిని వెంకటేశ్, కాసం రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరం: మండల కేంద్రంలో రైతు సమితి మండల కన్వీనర్ బోడ మాధవరెడ్డి ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జువ్వాడి మన్‌మోహన్‌రావు, మార్కెట్ కమిటీ ఉపాధ్యక్షుడు న్యాత సుధాకర్, రైతు గ్రామశాఖ అధ్యక్షుడు కాంతాల కిషన్‌రెడ్డి, డైరెక్టర్ గొల్లపల్లి రవి, టీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జాలి లింగారెడ్డి, బుర్ర తిరుపతి గౌడ్, పీచు చంద్రారెడ్డి, అన్నాడి భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జరిగెల ప్రభాకర్, మల్లారెడ్డి, ఆకుల సంతోశ్, సోమిరెడ్డి రాజిరెడ్డి, రంగారెడ్డి, గుమ్మడి రమేశ్, దానబోయిన లక్ష్మయ్య, మల్లేశం,వెంకటేశ్వర్లు, భాస్కర్, బోయిని బాలయ్య, తిరుపతిరెడ్డి, బూర రామకృష్ణ, రైతులు పాల్గొన్నారు.



గన్నేరువరం: సీఎం కేసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న నాయకులు

సీసీ కెమెరాల ఏర్పాటుకు విరాళం

చిగురుమామిడి: సీసీ కెమెరాల ఏర్పాటుకు మండలంలోని రేకొండ గ్రామానికి చెందిన ట్రాక్టర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఎస్ఐ సత్యనారాయణకు రూ.25వేలు నగదు అందజేశారు. కార్యక్రమంలో ట్రాక్టర్ యజమానులు, ఉపసర్పంచ్ తమ్మిశెట్టి ప్రవీణ్, రాజయ్య, హనుమాండ్లు, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బహిరంగ వేలం

శంకరపట్నం: కొత్తగట్టు శ్రీమత్స్యగిరీంద్రస్వామి జాతర పురస్కరించుకొని వస్తువుల విక్రయానికి ఈ నెల 3న టెండర్ కమ్ బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ మొకిరాల కిషన్‌రావు, ఈఓ హరిప్రకాశ్‌రావు తెలిపారు. జాతర రోజులలో కొబ్బరి ముక్కలు పోగు చేసుకొనుటకు, లడ్డు, పులిహోర వస్తువుల విక్రయింకునే వారు బుధవారం ఉదయం 11 గంటలకు నిర్వహించే వేలానికి హాజరు కావాలని పేర్కొన్నారు.

నియామకం

గన్నేరువరం: మండల కేంద్రంలో సోమవారం ఆదర్శ యూత్ క్లబ్ సభ్యుల సమావేశం జరిగింది. అధ్యక్షుడిగా గ్రామానికి చెందిన న్యాత ప్రవీణ్‌కుమార్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మీసాల దేవేందర్, ప్రధానకార్యదర్శిగా న్యాత పవన్‌కళ్యాణ్, సెక్రటరీగా న్యాత ఆంజనేయులు , కోటి, కోశాధికారిగా మీసాల జీవన్‌ను ఎన్నుకున్నారు. తన నియామకానికి సహకరించిన సంఘ సభ్యులకు అధ్యక్షుడు న్యాత పవన్‌కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ప్రజలకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలి

■ ముగిసిన షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు



శంకరపట్నం: విజేతలకు ట్రోపీ అందజేస్తున్న సర్పంచ్ రమాదేవి

శంకరపట్నం: కొత్త సంవత్సరం ప్రజలకు ఆయురారోగ్యాలను ప్రసాదించాలని సర్పంచ్ మోత్కూరి రమాదేవి, ఎంపీటీసీ గుర్రం రామస్వామి ఆకాంక్షించారు. కేశవపట్నంలో 'న్యూ హోప్స్ యూత్ క్లబ్' ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న షటిల్ బ్యాడ్మింటన్ పోటీలు ఆదివారం రాత్రి ముగిశాయి. ఈ కార్యక్రమానికి వారు హాజరై మాట్లాడారు. యువత కొత్త తరహాలో నూతన సంవత్సర వేడుకలు జరుపుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. టోర్నీలో విజేతలుగా నిలిచిన మోత్కూరి రాకేశ్, పావురాల క్రాంతికుమార్‌కు, రన్నర్‌గా నిలిచిన షాహిద్, ఈశ్వర్‌కు ట్రోఫీలను అందజేశారు. నాయబ్ తహసీల్దార్ పుల్లెం నాగార్జున తన తండ్రి యాదగిరి జ్ఞాపకార్థం బహుమతులు అందజేశారు. అనంతరం రాత్రి 12 గంటలకు కేక్ కట్ చేసి యువకులు, పిల్లల కేరింతల మధ్య నూతన సంవత్సరానికి ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మోత్కూరి సమ్మయ్య, టీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షుడు గుర్రం శ్రీకాంత్ గౌడ్, వెంకటేశ్వర్‌రావు, పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు



చిగురుమామిడి: హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు

చిగురుమామిడి: నూతన సంవత్సరం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌కు టీఆర్ఎస్ జిల్లా నాయకులు పన్యాల శ్యాంసుందర్‌రెడ్డి, మండలాధ్యక్షుడు రామోజు కృష్ణమాచారి, ముప్పిడి దేవేందర్‌రెడ్డి, చెప్యాల నారాయణ పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. నూతన సంవత్సరంలో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టి నియోజకవర్గ ప్రజల ఆదరాభిమానాలు మరింత చూరగొనాలని ఆకాంక్షించారు.

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

మానకొండూర్ రూరల్: మండల కేంద్రంలో సోమవారం టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు జీవీ రామకృష్ణారావు ఇంటి ఆవరణలో నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్‌ను కట్ చేసి, స్వీట్లు పంచిపెట్టారు. ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, నీలం సతీశ్, శ్రావణ్‌కుమార్, గుర్రం కిరణ్‌గౌడ్, సందీప్, ప్రవీణ్, రాము పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: నూతన సంవత్సరం సందర్భంగా మండల టీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు సోమవారం మండల కేంద్రంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. జడ్పీ సభ్యురాలు ఉల్లెంగుల పద్మ, టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎడ్ల జోగిరెడ్డి, నాయకులు ఉల్లెంగుల ఏకానందం, పొన్నాల సంపత్, ముప్పిడి హర్షవర్ధన్‌రెడ్డి, పుప్పాల కనకయ్య, అలువాల కోటి, తిరుపతినాయక్, మంతెన బాలయ్య, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ : ఎల్ఎండీ కాలనీలో సీఎస్ఐ అలెసెంట్స్ చర్చిలో పాస్టర్ చైర్మన్ రెవ ఆర్ జీవరత్నం ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించారు. క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. కేడీసీసీబీ డైరెక్టర్ కేతిరెడ్డి దేవేందర్‌రెడ్డి అందించిన కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలుపుకున్నారు. వేడుకల్లో భాగంగా చర్చిలో చిన్నారుల ఆటాపాటలు అలరించాయి.

చిగురుమామిడి: మండలంలో సోమవారం నూతన సంవత్సర వేడుకలు ఘనంగా నిర్వహించారు. సుందరగిరి, రేకొండ, రామంచ, ములుకనూర్ , ఇందుర్తి , నవాబ్‌పేట్ దేవాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

గన్నేరువరం: నూతన సంవత్సరం సందర్భంగా గన్నేరువరం శ్రీలక్ష్మీనర్సింహస్వామి, పారువెల్ల శ్రీలక్ష్మి గణపతి దేవాలయం, మైలారం శ్రీ మల్లికార్జున స్వామి, గుండ్లపల్లి సీతారామాంజనేయ దేవాలయం, ఖాసింపేట మానసాదేవి దేవాలయంలో సోమవారం వివిధ పార్టీ నాయకులు, భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. మైలారంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గన్నేరువరంలో ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు గంప వెంకన్న, పురంశెట్టి బాలయ్య, తదితరులు పాల్గొన్నారు.

గన్నేరువరంరూరల్: పారువెల్ల గ్రామంలో అంబేద్కర్ సంఘం భవన కూడలిలో టీఆర్ఎస్ జిల్లా నాయకుడు అలువాల కోటి ఆధ్వర్యంలో సోమవారం కేక్ కట్ చేసి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి, ఎంపీటీసీ అలువాల జ్యోతి, సంఘం సభ్యులు లింగంపెల్లి శ్రీనివాస్, పోచయ్య, మల్లయ్య, లక్ష్మణ్, భూమయ్య, యువజన సంఘం నాయకులు నీలగిరి, సంతోశ్, అనిల్ , మధు, గణశ్, పవన్, వెంకటరమణ పాల్గొన్నారు.

తిమ్మాపూర్ రూరల్: మండలంలోని పలు గ్రామాల్లో నూతన సంవత్సర వేడుకలు ఆదివారం రాత్రి నుంచి సోమవారం ఉదయం వరకు ఘనంగా జరుపుకున్నారు. యువకులు వీధుల్లో నృత్యాలు చేస్తూ కేరింతలు కొడుతూ ఉత్సాహంగా గడిపారు. అర్ధరాత్రి 12 గంటలకు కేకు కట్ చేసి ఒకరికొకరు, ఆత్మీయులకు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. నుస్తులాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో వేడుకలు జరుపుకున్నారు. అలాగే ఆయన జన్మదినం సందర్భంగా పలువురు యువకులు కేకు కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపారు.



తిమ్మాపూర్: ఎమ్మెల్యే రసమయి బాలకిషన్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న నాయకులు



గన్నేరువరంరూరల్: పారువెల్లలో కేక్ కట్ చేస్తున్న అలువాల కోటి, నాయకులు



మానకొండూర్‌రూరల్: టీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు రామకృష్ణారావు ఇంటిలో..

ఇంక్రిమెంట్ ప్రకటనపై హర్షం

- సీఎం కేసీఆర్‌కు విద్యుత్ ఉద్యోగుల కృతజ్ఞతలు
- నేడు సర్కిల్ కార్యాలయ ఆవరణలో పాలాభిషేకం చేయనున్నట్లు ప్రకటన

(కరీంనగర్ ప్రతినిధి, నమస్తే తెలంగాణ)

వ్యవసాయానికి నిరంతర విద్యుత్ సరఫరాను విజయవంతంగా అమలు చేస్తున్న ఉద్యోగులకు నూతన సంవత్సర కానుకగా ఒక ఇంక్రిమెంట్‌ను అందిస్తున్నట్లు ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు ప్రకటించడంపై ఆ సంస్థ ఉద్యోగులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ ఉద్యోగుల సంక్షేమం కోసం ఇప్పటికే అనేక కీలక నిర్ణయాలు తీసుకున్న సీఎం తాజాగా వాచ్‌మెన్ నుంచి సీఈ వరకు ప్రతి ఒక్క ఉద్యోగికి ఈ నెలలోనే ఇంక్రిమెంటు ఇస్తామని మరో వరాన్ని ప్రకటించినందుకు సీఎం కేసీఆర్‌కు ప్రత్యేక ఉద్యమాభినందనలు తెలుపుతున్నామని తెలంగాణ రాష్ట్ర విద్యుత్ కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోడూరి ప్రకాశ్ పేర్కొన్నారు. విద్యుత్ ఉద్యోగులకు ఇంక్రిమెంట్ ఇవ్వడం పట్ల ఇదే సంఘం నాయకులు ఎస్. మునిందర్, ఎస్. మోహన్‌రెడ్డి, బీ శ్రీనివాస్, ఎస్. రాజలింగం, ఎస్కే మీర్జాన్, ఎస్. లక్ష్మీనారాయణ, జీ సంజీవ్‌కుమార్, కే తిరుపతి, బీ మారుతి, జీ సురేందర్ తదితరులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం ఉదయం స్థానిక సర్కిల్ కార్యాలయం ఆవరణలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి విద్యుత్తు ఉద్యోగులు పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఈ సందర్భంగా వారు కోరారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 280 మంది పట్టివేత

కరీంనగర్ క్రైం: ఆదివారం రాత్రి నుంచి సోమవారం తెల్లవారుజాము వరకు కరీంనగర్ కమిషనరేట్ పరిధిలో నిర్వహించిన ప్రత్యేక డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 280 మంది మందు బాబులు పట్టుబడ్డారు. వీరిని మంగళవారం కోర్టులో హాజరుపరచనున్నారు. 244 ద్విచక్ర వాహనాలు, 7 కార్లను స్వాధీనం చేసుకున్నారు. సైలెన్సర్లు తొలగించి వాహనాలు నడపడం, అతి వేగంతో ప్రయాణించడం, రోడ్డు నియమ నిబంధనలు ఉల్లంఘించిన కేసుల్లో 67 మోటారు సైకిళ్లను స్వాధీనం చేసుకున్నారు. లైసెన్సులు లేకుండా వాహనాలు నడిపిన 27 మంది మైనర్లకు కౌన్సెలింగ్ నిర్వహించారు.

12 మందిని పట్టుకున్న లేక్ పోలీసులు

మానేరు డ్యాం పరిసర ప్రాంతాల్లో బహిరంగ ప్రదేశంలో మద్యం తాగుతున్న 12 మంది మందు బాబులను పట్టుకున్నామని లేక్ పోలీస్ ఎస్‌ఐ రవి తెలిపారు. మంచిర్యాలకు చెందిన ఆసిఫ్, అలీం షేక్, సిద్దిపేట జిల్లా బెజ్జంకికి చెందిన బీ శ్రీను, సాయికుమార్ కల్యాణ్, కోనరావుపేటకు చెందిన కే శ్రీకాంత్, సప్తగిరికాలనీకి చెందిన కిరణ్, రాంనగర్‌కు చెందిన ఎం. వంశీ, టంగుటూరుకు చెందిన కే రాంబాబు, హౌసింగ్‌బోర్డుకాలనీకి చెందిన నాగార్జున, ప్రసాద్ పట్టుబడ్డారు. వీరిపై వన్, టూటౌన్‌లలో కేసులు నమోదు చేశారు.



పుణెలోని విజయ స్తూపం వద్ద సమత సైనికులు

మహారాష్ట్రకు సమతా సైనికులు

తిమ్మాపూర్, నమస్తే తెలంగాణ: సమతా సైనిక్‌దళ్ తెలంగాణ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుంచి మహారాష్ట్రలోని పుణేకు సమతా సైనికులు సోమవారం బయలుదేరి వెళ్లారు. ఈ సందర్భంగా బీమా కోరేగావ్ విజయ స్తూపం వద్దకు కవాతుగా వెళ్లి, సెల్యూట్ చేశారు. ఈ కార్యక్రమంలో సమతా సైనిక్ దళ్ తెలంగాణ ఇన్‌చార్జి చిలుక రాందాస్, ట్రైనింగ్ ఆఫీసర్ జెల్ల గోవర్ధన్, మార్షల్స్ ఎలుక ఆంజనేయులు, మామిడి విద్యాసాగర్, కర్ర కిషోర్, తదితరులు పాల్గొన్నారు.

జాతీయస్థాయి పోటీలకు ఎంపిక

కరీంనగర్ స్పోర్ట్స్: ఢిల్లీలోని ఛత్రశాల ఇండోర్ స్టేడియంలో ఈ నెల 3 నుంచి 7వ తేదీ వరకు జరగనున్న 63వ పాఠశాలల క్రీడా సమాఖ్య ఇండియా (ఎస్జీఎఫ్ఐ) జాతీయస్థాయి జిత్‌కొన్‌డో మార్షల్ ఆర్ట్స్ పోటీలకు సీఎస్కేఐ అకాడమీకి చెందిన ఆరుగురు విద్యార్థులు ఎంపికైనట్లు కోచ్ ఈ శ్రీనివాస్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శ్రీకరణ్, ఎస్. మనోజ్, ఎన్. కల్యాణ్, వీ వర్షిత్, బీ తరుణ్‌తేజను ఆయన అభినందించారు.

కానిస్టేబుళ్లకు ఉద్యోగోన్నతి

కరీంనగర్ క్రైం : జిల్లా పోలీస్‌శాఖలో 47 మంది హెడ్ కానిస్టేబుళ్లకు ఏఎస్‌ఐలుగా పదోన్నతి కల్పిస్తూ సోమవారం ఉత్తర్వులు వెలువడ్డాయి. సీనియార్టీ ప్రాతిపదికన ఈ 47 మందికి ఉద్యోగోన్నతి కల్పించిన అధికారులు వివిధ ప్రాంతాల్లో పోస్టింగ్‌లు కూడా కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

నవోదయ వ్యవస్థాపక దినోత్సవం



కేక్ కట్‌చేస్తున్న నవోదయ ప్రిన్సిపాల్ మంగతాయారు

చొప్పదండి, నమస్తేతెలంగాణ: జవహర్ నవోదయ విద్యాలయ వ్యవస్థాపక దినోత్సవ, నూతన సంవత్సర వేడుకలను నవోదయ విద్యాలయ ఆవరణలో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ప్రిన్సిపాల్ మంగతాయారు కేక్‌లను కట్‌చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, నవోదయ విద్యాలయాలు ఎందరో విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందిస్తూ వారిని విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నాయన్నారు. విద్యాలయంలో కల్పిస్తున్న సౌకర్యాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం విద్యార్థులు చేసిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో విద్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



సీపీ కమలాసన్‌రెడ్డికి చెక్కులు అందజేస్తున్న దాతలు

సీసీ కెమెరాల కోసం విరాళం

కరీంనగర్ క్రైం: 'నేను సైతం' కార్యక్రమంలో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటు కోసం సోమవారం శివ థియేటర్ యజమానులు తొవిటి శంకరయ్య, చైతన్య రూ.75 వేలు, కేఎంఆర్ బేకరీ యజమాని కృష్ణమోహన్‌రావు రూ. 30వేల చెక్కును సీపీ కమలాసన్‌రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు శ్రీనివాస్, సంజీవ్‌కుమార్, ఏసీపీ వెంకటరమణ, టూటౌన్స్ ఇన్స్‌పెక్టర్ మహేశ్‌గౌడ్ తదితరులున్నారు.

గ్రహ గమనాలు

గొల్లపెల్లి సంతోష్ కుమార్ శర్మ

మేషం : స్నేహితులు, బంధువులను కలుసుకుంటారు. కొత్త స్నేహాలు పరిచయాలు ఏర్పడతాయి. ఖర్చులు ఎక్కువగా ఉంటాయి. ఆధ్యాత్మిక క్షేత్ర సందర్శన కానీ, ప్రయాణం కానీ చేస్తారు. విదేశీ ప్రయాణంకు సంబంధించిన ఒక ముఖ్య సమాచారం తెలుస్తుంది. పనులు పూర్తిచేయగలుగుతారు. చర్చలు సఫలం అవుతాయి.

వృషభం : వాయిదా పడుతున్న పనులు పూర్తి చేయటానికి అనుకూల సమయం. పై అధికారులను కలవటానికి అలాగే ముఖ్యమైన ఒప్పందాలకు కూడా అనుకూలించే దినం. అనుకోని బహుమతులు కానీ, ప్రశంసలు కాని పొందుతారు. మిత్రులు, బంధువుల సహాయం అందుకుంటారు. అనుకోని వ్యక్తులను కలుసుకుంటారు.

మిథునం : రోజువారీ పనులనుంచి విశ్రాంతి కోరుకుంటారు. ఆధ్యాత్మిక విషయాలపై ఆసక్తి ఎక్కువగా చూపుతారు. గురువులను లేదా ఆధ్యాత్మిక వేత్తలను కలుస్తారు. ప్రయాణంలో అడ్డంకుల కారణంగా విసుగుకు లోనవుతారు. ఇంట్లోకి కొత్తవస్తువులు కొనటం కానీ, సర్దటం కానీ చేస్తారు. ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పరిక్షలు రాస్తున్నవారు విజయం సాధిస్తారు.

కర్కాటకం : మానసికంగా కొంత ఆందోళనతో ఉంటారు. ఒక సంఘటన కారణంగా మీ మనసు చెదురుతుంది. ఆర్థిక నష్టం, కోపం, అనారోగ్యం, కలహాలు, ఆందోళన మొదలెన భయం ఈ రోజు సూచించబడ్డాయి. మీ ఆవేశాన్ని, కోపాన్ని అదుపులో ఉంచుకోవటం మంచిది. శివున్ని పూజించండి.

సింహం : ఇతరులతో సంబంధ, బాంధవ్యాలు పెంచుకోవటానికి, ఒప్పందాలను, అంగీకారాలను కుదుర్చుకోవటానికి అనుకూల దినం. మీ జీవిత భాగస్వామితో కలిసి ప్రయాణం చేస్తారు. మీ ప్రేమను, ఆప్యాయతను వ్యక్తం చేయటానికి అనువైన దినం. పిల్లల ఆరోగ్యం, విద్యా విషయంగా కొంత ఆందోళన చెందుతారు.

కన్య : వివాదాలు ముఖ్యంగా భూమి సం బంధ వివాదాలు పరిష్కరించుకోవటానికి అనుకూల దినం. మీ మాట నెగ్గుతుంది. అనుకూల ఫలితం పొందుతారు. ఆర్థిక లాభాలుంటాయి. జీవిత భాగస్వామి అనారోగ్యం కొంత ఆందోళనకు కారణమవుతుంది. గృహ, వాహన సంబంధ కొనుగోళ్లు చేస్తారు. వాయిదా పనులు పూర్తవుతాయి.

తుల : మీ పిల్లలతో ఆనందంగా గడుపుతారు. వారికి సంబంధించిన పనులు పూర్తి చేయగలుగుతారు. అలాగే మీ ప్రేమను మీరు ప్రేమించిన వ్యక్తికి చెప్పటానికి అనుకూల దినం. మానసికంగా ఉత్సాహంగా ఉన్నప్పటికీ, తెలియని చిన్న ఆందోళన మనసులో ఉంటుంది. ప్రయాణాల్లో జాగ్రత్త అవసరం.

వృశ్చికం : ఈ రోజు ఇంట్లో ప్రశాంతంగా ఉండటానికి ఇష్టపడతారు. సెలవైనప్పటికీబయటకెళ్లటంకంటే ఇంట్లో కుటుంబ సభ్యులతో గడపాలని కోరుకుంటారు. గృహసంబంధ వ్యవహారాలకు అనుకూల దినం. ఆర్థికంగా అనుకూలంగా ఉంటుంది. బంధువులను కలుసుకుంటారు. రావలసిన డబ్బు చేతికందుతుంది.

ధనుస్సు : చేపట్టిన పనులు విజయవంతంగా పూర్తి చేస్తారు. షాపింగ్ చేయటం కాని, మిత్రులను కలవటం కానీ చేస్తారు అలాగే వాహన కొనుగోలు కానీ, రిపేర్ చేయించటం కానీ చేస్తారు. భావోద్వేగాలను అదుపులో ఉంచుకోవటం మంచిది. అత్యుత్సాహం కారణంగా అనుకోని గొడవల్లో ఇరుక్కునే అవకాశముంటుంది.

మకరం : ఆర్థికంగా సామాన్యంగా ఉంటుంది. పాతబాకీలువసూలయినప్పటికీ, అందుకు తగిన ఖర్చుపైన పడటంతో వచ్చిన డబ్బు వచ్చినట్టే పోతుంది. పెట్టుబడులకు, వ్యాపార లావాదేవీలకు అనువైన రోజు కాదు. ఇంటికి ఏదైనా వస్తువు కొనుగోలు చేస్తారు. బంధువుల కారణంగా డబ్బు ఖర్చయ్యే అవకాశముంటుంది.

కుంభం : రుచికరమైన ఆహారం లభిస్తుంది. మిత్రులు, బంధువులతో కలిసి ఏదైనా శుభకార్యంలో పాల్గొంటారు. అనుకున్న పనులు ఎటువంటి ఆటంకం లేకుండా పూర్తి చేయగలుగుతారు. ఆర్థికంగా అనుకూలిస్తుంది. అనుకోని ధనలాభం కలుగుతుంది. కుటుంబ సభ్యుల సహాయసహకారాలు అందుకుంటారు.

మీనం : కొంత బద్ధకంగా గడుపుతారు. ఏ పని చేయటానికి ముందుకురారు. కుటుంబ సభ్యుల కోపానికి గురవుతారు. ప్రయాణంలో జాగ్రత్త అవసరం. మిత్రులతో కానీ, దగ్గరి బంధువులతో కాని వివాదం జరగటం లేదా వారు మిమ్మల్ని అపార్థం చేసుకోవటం జరగవచ్చు. భూ సంబంధ వ్యవహారాలకు అనుకూల దినం కాదు.

సలహాలు సూచనల కోసం.. onlinejyotish.comని చూడండి



హ్యాపీ న్యూ ఇయర్ సార్..

ముఖ్యమంత్రికి జిల్లా నేతల శుభాకాంక్షలు..





ముఖ్యమంత్రి కేసీఆర్‌తో జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ-రాజేందర్ దంపతులు, బీసీ కమిషన్ చైర్మన్ బీఎస్ రాములు, కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణమోహన్, టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు, రాష్ట్ర కార్యదర్శి గట్ల విజయ్‌రెడ్డి

నూతన సంవత్సరం సందర్భంగా పలువురు జిల్లా నేతలు, ప్రముఖులు ముఖ్యమంత్రి కేసీఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. సోమవారం హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌కు వెళ్లి, ముఖ్యమంత్రిని కలిశారు. జడ్పీ అధ్యక్షురాలు తుల ఉమ-రాజేందర్ దంపతులు, బీసీ కమిషన్ సభ్యుడు వకుళాభరణం కృష్ణ మోహన్, టీఆర్ఎస్వీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సూరంపల్లి పర్శరాములు, రాష్ట్ర కార్యదర్శి గట్ల విజయ్‌రెడ్డి సీఎం కేసీఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

- కరీంనగర్ కల్చరల్

కొత్త సందడి



జింకల పార్కులో సందడి చేస్తున్న చిన్నారులు

జిల్లా కేంద్రంలో నూతన సంవత్సర వేడుకలు అంబరాన్నంటాయి. ఉజ్వల, జింకల పార్కులో సంబురాలు చేసుకునేందుకు అధిక సంఖ్యలో సందర్శకులు తరలిరాగా, పార్కులు, డ్యాం పరిసరాలు కిటకిటలాడాయి.

- కరీంనగర్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ



సందర్శకులతో కిటకిటలాడుతున్న జింకల పార్కు



పార్కులో నూతన సంవత్సర వేడుకలు జరుపుకుంటున్న నగరవాసులు



పార్కులో యువతీయువకుల సందడి



మానేరు ఆనకట్టపై సందర్శకుల సందడి

నగరంలో ఫిలిం ఫెస్టివల్

- మార్చిలో నిర్వహణకు కఫిసా నిర్ణయం
- జాతీయ షార్ట్, డాక్యుమెంటరీ చిత్రాల ప్రదర్శన

కరీంనగర్ కల్చరల్ : నగరంలో జాతీయ ఫిలిం ఫెస్టివల్ నిర్వహణకు కరీంనగర్ ఫిలిం సొసైటీ (కఫిసా) కార్యవర్గం నిర్ణయం తీసుకున్నది. మార్చి మూడో వారంలో జాతీయ షార్ట్ ఫిలిం, డాక్యుమెంటరీ చిత్రాలను ప్రదర్శించనున్నట్లు తెలిపింది. కరీంనగర్ ఫిల్మ్ సొసైటీ గౌరవ సలహాదారుడు, ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు అధ్యక్షతన ఆదివారం నూతన కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రాంతంలో ఔత్సిహికులు రూపొందిస్తున్న లఘు చిత్రాలు, డాక్యుమెంటరీల ప్రదర్శన కోసం కఫిసో ఆధ్వర్యంలో 'చిన్నితెర'ను ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి రెండో, నాలుగో శనివారాల్లో ఫిలింభవన్‌లో 'చిన్నతెర' ద్వారా చిత్రాలను ప్రదర్శిస్తామనీ, ఔత్సాహికులు ఎంట్రీలను కఫిసోకు పంపాలని సూచించారు. అనంతరం కఫిసో ఆధ్వర్యంలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించగా, ఎమ్మెల్సీ నారదాసు కేక్ కట్ చేశారు. సంస్థ సలహాదారులు ఎన్ శ్రీనివాస్, వారాల ఆనంద్, అధ్యక్ష, కార్యదర్శులు మహేశ్, పొన్నం రవిచంద్ర, కోశాధికారి కే వెంకటేశం, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



నూతన సంవత్సరం సందర్భంగా కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్‌రావు



నూతనోదయం..

నూతన సంవత్సరానికి స్వాగతం పలుకుతూ మానేరు తీరం వద్ద ఉదయిస్తున్న భానుడు.. ప్రకృతికి సరికొత్త అందాలను తీసుకొచ్చాడు. సోమవారం ఉదయం అరుణ వర్ణంలో మెరిసిపోతున్న సూర్యుడు 'నమస్తే' కెమెరాకు చిక్కాడు.

- కరీంనగర్ ఫొటోగ్రాఫర్, నమస్తే తెలంగాణ

కాంట్రాక్టు లెక్చరర్ల క్యాలెండర్ ఆవిష్కరణ

కరీంనగర్ రూరల్ : ప్రభుత్వ జూనియర్ కళాశాలల కాంట్రాక్టు లెక్చరర్ల సంఘం క్యాలెండర్‌ను సీఎం కేసీఆర్ హైదరాబాద్‌లోని ప్రగతి భవన్‌లో సోమవారం ఆవిష్కరించారు. నూతన సంవత్సరం సందర్భంగా సీఎం కేసీఆర్‌కు సంఘం సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బంగారు తెలంగాణ కోసం సీఎం కేసీఆర్ అలుపెరుగని కృషి చేస్తున్నారనీ, తమ సమస్యల పరిష్కారం కోసం సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు కనకం చంద్రం, శేఖర్, సిద్ధార్థరెడ్డి, పర్శరాం, నాగేందర్, కడారి శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న సీఎం కేసీఆర్